ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

అవినాష్ రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు 2లో
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల్లో ఫలించిన వైఎస్సార్సీ వ్యూహం 10లో

గుంటూరు : fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
18-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 46, పేజీలు : 12 వెల : 6.50

## పారదర్శక పాలనే జగన్ లక్ష్యం



### రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన

### బడ్జెట్‌పై అసెంబ్లీలో చర్చ ప్రారంభం

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** విశిష్ట మైన విధానాలు,పారదర్శక పాలనా పద్ధతులతో అడుగులు ముందువేయడమే సీఎం జగన్ లక్ష్యమని ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. జీవనోపాధి,సామర్థ్య అభివృద్ధి, సాధికారత, సామాజిక భద్రత,మౌలిక సదుపాయాల, పారిశ్రామి కాభివృద్ధిఅనే అంశాల ద్వారా అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుసంధానం చేస్తున్నా మన్నారు. ఏపీ శాసనసభ సమావేశాల్లో శుక్రవారం 2023-24 ఆర్థిక బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైంది.ఈ సందర్భంగా పలువురు మంత్రులు,ప్రజాప్రతినిధులు బడ్జెట్‌పై మాట్లాడుతున్న సందర్భంలో టీడీపీ సభ్యులు ఆందోళన దిగారు, వారిని స్పీకరు సస్పెండ్ చేసారు. ఈ సందర్భంలో బుగ్గన పిట్టకథలతో రక్తికట్టించారు. టీడీపీపై పలు వ్యంగ్యోక్తులు విసిరారు.తాను ఇంకా భోజనం చేయలేదన్నారు.తెలుగుదేశం నాయకులు శుభ్రంగా భోంజేసి పడుకుని ఉంటారు. ఆర్థిక ప్రణాళికపై చర్చ జరుగుతుంటే ఎవరైనా అల్లరి చేసి వెళ్ళిపోతారా! అంటూ విమర్శించారు. 35 యేళ్ళ వయస్సులో ఎవరైనా బయోగ్రఫీ రాసుకుంటారా? మనసులో మాట అని చంద్రబాబు రాసుకున్నాడు. అప్పటినుంచి అల్లాడి పోతున్నాడు. మనం పుస్తకం తీయటం చదవటం,ఆ పుస్తకంలో సేవల కాలం పోయిందన్నారు.ఇప్పుడు ప్రజల నుంచి డబ్బు సేకరించాలని చంద్రబాబు పుస్తకంలో రాసాడన్నారు. రూ.2కిలో బియ్యంఇచ్చినా ఎన్టీఆర్ ఓడిపోయారని రాసాడు. ప్రాజెక్టు కడితే లాభం ≫2

# పోలవరానికి సహకరించండి

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:**పోలవరం ప్రాజెక్టు అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యాన్ని అన్ని విధాలుగా సహకరించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేసారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి మరింత వేగవంతంగా ముందుకు తీసుకునివెళ్ళడానికి రూ.10వేల కోట్లు మంజూరు చేయాలని కోరారు.ఏపీకి ప్రత్యేక హోదాను కల్పించాలని కోరారు.ఢిల్లీ పర్యటనల్లో భాగంగా గురువారం రాత్రి సీఎం జగన్ ఢిల్లీ చేరుకున్నారు.శుక్రవారం ఉదయం సీఎం జగన్ వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులతో సమావేశమయ్యారు,వారికి పలు అంశాలపై మార్గదర్శనం చేసారు.అనుసరణగా సీఎం జగన్ పార్లమెంటు భవనంలో ప్రధాని నరేంద్రమోడీ కార్యాలయంలో ఆయనను కలుసుకున్నారు. రాష్ట్ర సమస్యలపై ఆయన వినతి పత్రం అందజేసారు.ఈ క్రమంలో లాంఛన ప్రాయ మర్యాదల అనంతరం ప్రధాని నరేంద్ర మోడీతో సీఎం జగన్ బేటీ అయ్యారు.ఈ సందర్భంగా విజ్ఞాపన పత్రంలోని పలు అంశాలతో సహా పలు విషయాలను ప్రధాని దృష్టికి తీసుకుని వచ్చారు సీఎం జగన్,పోలవరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సంకల్పంతో ముందుకు సాగుతొందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేదిశగా ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతుందన్నారు.ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రప్రభుత్వం తగిన సహకారం అందిస్తే కొద్దికాలంలోనే ఇది వాస్తవరూపంలోకి వస్తుందన్నారు. ఫలితాలు ప్రజలకు అందుతాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానా నుంచి రూ.2600.74 కోట్ల ఖర్చు చేసిందన్నారు.గడిచిన రెండు సంవత్సరాలుగా ఇవి పెండింగ్‌లలో ఉన్నాయన్నారు.ఈ బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ.55,548 కోట్లుగా నిర్ధారించిందన్నారు. వెంటనే దీనికి ఆమోదం తెలపాల్సిందిగా కోరుతున్నానన్నారు.మంచినీటి సరఫరా అంశాన్ని కూడా పోల ≫2

### రూ.10వేల కోట్ల అడ్‌హాక్ నిధులివ్వండి

### రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించండి

### ప్రధాని మోడీతో సిఎం జగన్ భేటీ

### ఎపి అభివృద్ధికి సహకరిస్తామన్న ప్రధాని



శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం జగన్

# మళ్లీ టిడిపి సభ్యుల సస్పెన్షన్

### వారి ప్రవర్తనపట్ల ఆగ్రహించిన స్పీకర్ తమ్మినేని



**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో వరుసగా నాలుగవ రోజు టీడీపీ శాసనసభ్యులు సస్పెన్షన్ గురయ్యారు.సభలో టీడీపీ సభ్యుల ప్రవర్తన పట్ల స్పీకరు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.ఏపీ శాసనసభలో శుక్రవారం బడ్జెట్‌పై చర్చా కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా స్పీకరు తమ్మినేని సీతారామ్ చర్చలో మాట్లాడేందుకు సంఖ్యా బలాన్ని అనుసరించి టీడీపీ సభ్యులకు 10శాతం కేటాయిస్తామని తెలిపారు.దీంతో టీడీపీ సభ్యులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తమకు పరిమితం లేకుండా అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు,కనీసం 60 నుంచి 70 నిమిషాలు ఇవ్వాలని కోరారు.దీంతో స్పీకరు సంఖ్యాబలాన్ని అనుసరించే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అధికారపార్టీ శాసనసభ్యులు కూడా తమకు కేటాయించిన సమాయాన్ని మించి మాట్లాడటానికి అనుమతిని ఇవ్వమని స్పష్టం చేసారు. దీంతో టీడీపీ సభ్యులు బిగ్గరగా నినాదాలు చేస్తూ సభలో ప్రసంగిస్తున్న మంత్రులకు, ఎంఎల్ఎలకు అడ్డుతగిలారు. బడ్జెట్ కాగితాలు చించి గాల్లో విసిరారు. స్పీకరు పోడియం దగ్గరకు వెళ్లి గందరగోళం సృష్టించారు. ఈ ≫2

## ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలుపు

### వేపాడ చిరంజీవిరావు విజయం


**విశాఖపట్నం, మార్చి 17, ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు గెలుపొందడంతో పట్టభద్రుల్లో ఆనందాలు వెల్లివిరిసాయి. అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపునకు ఎంతో కృషి చేసినా ఫలితం లేకపోయింది. ఈ ఎన్నికల పోరులో వైసిపి, టిడిపి,జనసేన వామపక్షాలు ఇతర అభ్యర్థులకోసం ఎవరి స్టయిల్‌లో వారు ఓటర్లను ≫2

## బొలెరో వాహనం, ఆటో ఢీ

### అక్కడికక్కడే నలుగురు, ఆర్డీటిలో ఒకరు మృతి

### మరో ఇద్దరి పరిస్థితి విషమం

**బత్తలపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలకేంద్రం సమీపంలో బత్తలపల్లి ధర్మవరం రహదారిలో బొలెరో వాహనం, ఆటో ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో నలుగురు ప్రమాద స్థలంలోనే మృతిచెందగా ఆర్డీటి ఆసుపత్రిలో మరొకరు మృతి చెందారు. మరో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు బత్తలపల్లి నుండి ప్రయాణీకులతో ఆటో ధర్మవరం వెళుతోంది. ఆటో తహశీల్దార్ కార్యాలయం దాటగానే ధర్మవరం వైపు నుండి వస్తున్న బొలెరె వాహానాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలోని నలుగురు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ముగ్గురిని ఆర్డీటి ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. అయితే ఆసుపత్రిలో మరొకరు మృతిచెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అతివేగమే ప్రమాదానికి కారణమయివుంటుందని ప్రమాదస్థలంలో ఉన్న వారు భావిస్తున్నారు. అయితే మృతి చెందిన వారిలో ఒకరు ముదిగుబ్బ మండలం నల్లాయకుంటపల్లికి చెందిన గాలి నారాయణస్వామి కాగా, మరొకరు పోట్లమర్రి గ్రామానికి చెందిన మల్లేషుగా తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీని సత్కరిస్తున్న సిఎం జగన్

# పోలవరానికి సహకరించండి

≫ వరం ప్రాజెక్టులో భాగంగా మాడలన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో కాంపోనెంట్ వారిగా నిబంధనలు సడలించాలని విజ్ఞప్తి చేసారు. పోలవరం బాధితులకు వీలైనంత త్వరగా పరిహారం ఇవ్వాలన్నారు. ఆలస్యం అవుతున్న కొద్ది ప్రాజెక్టు వ్యయం పెరిగిపోతుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నానన్నారు. రాష్ట్ర విభజన జరిగి తొమ్మిది ఏళ్ళు కావొస్తోందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రానికి నేరవేర్చాల్సిన అనేక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ఏపీ తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన చాలా ద్వైపాక్షిక అంశాలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. వీటిపై వెంటనే దృష్టి సారించవలసి కోరుతున్నామన్నారు. గతంలో ప్రస్తావించిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాలపై కేంద్ర ఆర్థిక కార్యదర్శి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసారు. ఈ కమిటీ ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిపి కొంత పురోగతి సాధించిందన్నారు. కీలక అంశాలన్ని ఇంకా పెండింగులోనే ఉన్నాయన్న విషయాన్ని ప్రధాని దృష్టికి సీఎం జగన్ తీసుకుని వచ్చారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రిసోర్సు గ్యాప్ ఫండింగ్ కింద రూ.36.625 కోట్లు రూపాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రీసోర్సు గ్యాప్‌ఫండింగ్ చేస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ఈ నిధులను వెంటనే విడుదల చేయాల్సిందిగా, సంబంధితశాఖలకు తగిన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరుతున్నారన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం పరిమితికి మించి రుణాలు వాడిందన్న కారణంతో ఇప్పుడు రాష్ట్ర రుణాల పరిమితులపై ఆంక్షలు విధించారు. ఈ ప్రభుత్వం తప్పులేక పోయినప్పటికీ నిబంధనల ప్రకారం ఇచ్చిన రుణ పరిమితిని కూడా తగ్గించారు. 2021-22లో రూ.42,471కోట్ల రుణ పరిమితి కల్పించింది. తదుపరి కాలంలో రూ.17,923కోట్లు తగ్గించారు. కొవిడ్ మహమ్మారి సృష్టించిన ఆర్థిక విపత్తు సమయంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ విషయంలో జోక్యం చేసుకుని సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నానన్నారు, తెలంగాణా డిస్కంల నుంచి ఏపీ జెన్కోకు రావాల్సిన బకాయిలు అలానే ఉన్నాయన్నారు. 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకు సరఫరా చేసిన విద్యుత్తుకు సంబంధించి రూ.7,058 కోట్లు రావాల్సి ఉందన్నారు. వీటిని వెంటనే ఇప్పించాల్సిందిగా కోరుతున్నానన్నారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారుల ఎంపికలో హేతుబద్ధత పాటించకపోవడం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. దీని వల్ల పీఎంజీకేఏవై కార్యక్రమం కిందకు రాని, 56లక్షల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా రేషన్ ఇస్తోందన్నారు. దాదాపు రూ.5,527 కోట్ల భారాన్ని మోయాల్సి వస్తోందన్నారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ చేసిన విజ్ఞప్తి సరైనదేన్నారు. నీతి ఆయోగ్ కుడా నిర్ణయించిన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

కేంద్ర ప్రభుత్వం వినియోగించని కోటాను రాష్ట్రాన్ని కేటాయించాల్సిందిగా సీఎంజగన్ ప్రధాని నరేంద్రమోడీని కోరారు. రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్రం హామీ ఇచ్చిందన్నారు. ఈ హామీని అమలు చేయడం వలన రాష్ట్రంలో అనేక సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రాష్ట్రానికి గ్రాంట్లు, పన్ను రాయితీలు లభిస్తాయన్నారు. ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరుగుతుందన్నారు. పెద్దఎత్తున పరిశ్రమలు రావడమే కాకుండా, సేవారంగం విస్తరిస్తుందన్నారు. స్వయం శక్తి దిశగా రాష్ట్రం అడుగులు వేసేందుకు తోడ్పాటునందుతుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో 13జిల్లాలను 26 జిల్లాలుగా చేసామన్నారు. ప్రతి జిల్లాకు సుమారు 18లక్షల మంది జనాభా ఉన్నారు. కొత్తగా కేంద్రం అనుమతి మంజూరు చేసిన మూడు మెడికల్ కాలేజీలతో కలిపి మొత్తంగా 14 వైద్య కళాశాలలు మాత్రమే ఉన్నాయని సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీకి వివరించారు. జిల్లాకు ఒక్కటి తగ్గకుండా మిగిలిన 12 కాలేజీలకు వీలైనంత త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కాలేజీలకు సంబంధించి కేంద్రం తగిన విధంగా సహాయపడాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ఏపీ పునర్విభజన చట్టంలో కేంద్రం హామీ ఇచ్చిందన్నారు. ఈ ప్లాంట్ నిలకొల్పేందుకు కావాలంటే ఖనిజ కొరత లేకుండా ఏపీ ఎండీసీకి గనులు కేటాయించాలని సీఎం జగన్ ప్రధానికి విజ్ఞప్తి చేసారు. సీఎం జగన్ పార్లమెంటు పార్లమెంటు భవనానికి వెళ్ళిన సందర్భంలో ఆయనకు కేంద్రమంత్రి పియూష్ గోయల్ స్వాగతం పలికారు. ప్రధానితో భేటీ అనంతరం సీఎం జగన్ కేంద్ర అంతరంగిక శాఖా మంత్రి అమిత్‌షాను కలుసుకున్నారు. సీఎం జగన్ నిన్న పార్లమెంట్‌లో బడ్జెట్ సమావేశం అనంతరం సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

అక్కడ ఆయనకు వైఎస్సార్‌సీపీ పార్లమెంటు సభ్యులు విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు. రాత్రి సీఎం జగన్ జనపథ్‌లోని నివాస గృహంలో బసచేసారు. సీఎం జగన్‌తో భేటీ సందర్భంలో ఈ నెల నాలుగవ వారం విశాఖలో జరగనున్న జీ20 దేశాల సదస్సు గురించి కూడా చర్చించినట్లు సమాచారం. ఆయనను ప్రధాని ఏపీలో రాజకీయ పరిస్థితులపై ఆరా తీసి నట్టు కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఆయాపథకాల అమలు సీఎం జగన్ అనుసరిస్తున్న తీరు, సంక్షేమంపై ప్రజాప్రతినిధులను గడప,గడపకు పంపడంపై ప్రశంసించినట్లు సమాచారం.

కేంద్రంనుంచి తప్పనిసరిగా కొన్ని కీలకం శాల్లో ఏపీ సహకారం ఉంటుందని ప్రధాని నరేంద్రమోడీ సీఎం జగన్ కు వాగ్దానం చేసినట్లు సమాచారం! పీఎం మోడీతో భేటీ సందర్భంగా ఆయనను ముఖ్య మంత్రి జగన్ సత్కరించి, జ్ఞాపికను అందజేసారు.



శుక్రవారం న్యూఢిల్లీలో అమిత్‌షాను కలుసుకున్న సిఎం జగన్

# కేంద్రమంత్రి అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రహోం మంత్రి అమిత్‌షాతో ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కలుసుకున్నారు. ఆయనను ఏపీ ప్రభుత్వం తరపున ఉచితరీతిన సత్కరించారు. అనంతరం ఆయనతో అర్ధగంట పాటు సీఎం జగన్ భేటీ అయ్యారు. రాష్ట్ర భిన్నతకి సహకరించాలని సీఎం జగన్ అమిత్‌షాకు విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర విభజనకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. తెలంగాణ, ఏపీ నడుమ ద్వైపాక్షికంశాల పరిష్కారం చేయాలన్నారు. తమకు గత ప్రభుత్వం తప్పిదం వలన తగ్గించిన రుణపరిమితిని పెంచాలని సీఎం జగన్ అమిత్‌షాను కోరారు. తమ రాష్ట్ర, జీవనాడి పోలవరం విషయంలో సహకరించాలని కోరారు. సీఎం జగన్‌తో అమిత్‌షా అర్థగంటకుపైగా చర్చించిన అమిత్‌షా ముఖ్యమంత్రి జగన్ ప్రస్తావించిన అంశాలను పరిష్కరిస్తామన్నారు. ఏపీలో పరిపాలనం తీరుపై అమిత్‌షా జగన్‌ను అభినందించారు. జాతీయ విద్యా విధానం ముసాయిదా ఏపీలో అమలు కావడం పట్ల అమిత్‌షా సీఎం జగన్ ప్రశంసించారు. కేంద్రం ఏపీ పట్ల పూర్తి సానుకూల దృక్పథంతో ఆలోచిస్తుందని తెలిపారు. విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సీఎం జగన్ అమిత్‌షాకుధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు సీఎం జగన్ పార్టీ ఎంపీలు సాయిరెడ్డితో కలిసి నరేంద్రమోడీని కలిసారు. ప్రధాని మోడీతో సమావేశ సందర్భంలో ఇచ్చిన వినతిపత్రాన్నే సీఎం జగన్ అమిత్‌షాకు అందించారు. అమిత్‌షాతో చర్చలు అనంతరం సీఎంవిజయవాడకు బయలుదేరారు.

# పారదర్శక పాలనే జగన్ లక్ష్యం

≫ లేదని చంద్రబాబు రాసాడు, 60శాతం ఉద్యోగులు అవినీతపరులే అన్నాడు, టీడీపీకి మాటర్ వీక్, పబ్లిసిటీ పీక్ అన్నారు. అసంతృప్తి వాదులకు అసెంబ్లీలో పిట్ట కథ చెప్పానే. పాలనల కావాల్సింది వేగం కాదు స్థిరత్వం అన్నారాయన, పోలవరం పూర్తికి అత్యధిక ప్రాధాన్యం తమ ప్రభుత్వం ఇస్తోందన్నారు. విశాఖపట్టణంలో నిర్వహించిన పెట్టుబడిదారుల సదస్సులో రూ.13.42 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 6లక్ష్యాలకుపైగా ఉద్యోగాల కల్పన లక్ష్యంతో 378 అవగాహన ఒప్పందాలు కుదిరాయన్నారు. జగన్ మోహన్మోరెడ్డి వినూతన్న పాలన అందిస్తున్నారని ఎంఎల్ఏ వరప్రసాద్ అన్నారు. చర్చ అనంతరం ఏపీ అసెంబ్లీ రేపటికి వాయిదా పడింది. మంత్రి బొత్స సత్యనారాయణ ఆర్కెరోజా, తానేటి వనిత, విడదల రజని, జోగి రమేష్‌లు బడ్జెట్‌ను సంక్షేమ బడ్జెట్, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉందని మీడియాతో వ్యాఖ్యానించారు.

# ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి వారధిలా పని చేస్తా: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

**అనంతపురం సిటీ, మార్చి 17 ప్రభాతవార్త :** ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు, ప్రభుత్వానికి వారదిగా పనిచేసి వారి సమస్యలపరిష్కారానికి కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎంపికైన రామచంద్రారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ నుంచి ఎన్నికల డిక్లరేషన్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల సహకారంతో తాను ఎమ్మెల్సీగా ఎన్నికయ్యానన్నారు. గత ఆరు నెలలుగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులతో మమేకమై ప్రభుత్వానికి, ఉపాధ్యాయులకు వారధిగా ఉండి సమస్యలు పరిష్కరిస్తానని వారిలో నమ్మకం కలిగించామన్నారు. వారికి ఇచ్చిన మాట మేరకు దశల వారీగా ఆయా సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గతంలో ఎమ్మెల్సీలుగా ఉన్న వారు ఉద్యమాల పేరిట ఉపాధ్యాయులను రెచ్చగొట్టి ప్రభుత్వాన్ని విమర్శించడానికి పరిమితం అయ్యారని విమర్శించారు. గతంలో ఉన్న ఎమ్మెల్సీలు ఏనాడూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదన్నారు. అంతేకాకుండా రెండు సంఘాలు తమ స్వార్థం కోసం ఉద్యోగులకు, ప్రభుత్వానికి దూరం పెరిగేలా దోహదం చేశారని ఆరోపించారు. ప్రభుత్వంతో చర్చలు జరిపి వారధిగా ఉండి మీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, తాను ఇచ్చిన హామీలను ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు విశ్వసించారన్నారు. అంతేకాకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా, రాష్ట్రంలో విద్యా విధానంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్పులు తీసుకొచ్చారని వేల కోట్ల రూపాయలు వెచ్చించి, పాఠశాలలను అభివృద్ధి చేశారని, ఇలాంటి ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ లేరన్నారు. అయితే ఉపాధ్యాయులకు గత ఎమ్మెల్సీలు రాంగ్ గైడెన్స్ ఇచ్చి తమకు ప్రభుత్వం వ్యతిరేకమన్న భావనను తీసుకొచ్చారన్నారు. ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరించడమే కాకుండా ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి సమన్వయం చేసే బాధ్యత తాను వహిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.



కలెక్టర్ నుంచి డిక్లరేషన్ అందుకుంటున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:17/03/23

DAY - SINGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 123576
2nd Prize Rs.7000/- 47690
3rd Prize Rs.3500/-
04038 08814 21119 28379 30915
53727 66242 68807 82029 89951
4th Prize Rs.200/-
1676 1794 1845 3501 3769 5605 5903
6209 7578 8054
5th Prize Rs.100/-
0476 1464 2394 4122 5259 6776 7112
7996 8750 9784
6th Prize Rs.50/-
0053 1477 3211 4033 5882 7157 8985
0151 1516 3219 4153 5993 7365 8999
0239 1703 3285 4347 6050 7533 9136
0349 1946 3331 4453 6358 7641 9229
0442 1958 3338 4618 6412 7718 9234
0463 1987 3415 4627 6414 8024 9239
0809 2080 3428 4645 6422 8088 9385
0838 2218 3487 4800 6449 8216 9592
0968 2397 3563 4844 6522 8462 9701
1018 2409 3629 4995 6712 8471 9702
1059 2553 3723 5186 6813 8479
1129 2706 3810 5274 6951 8525
1138 2878 3919 5371 6987 8666
1371 2959 3944 5460 7002 8941
1429 2969 3960 5649 7024 8949

DAY - KUIL SERIES Dr No:178
1st Prize Rs.100000/- 756341
2nd Prize Rs.7000/- 32946
3rd Prize Rs.3500/-
03385 15784 17798 24094 36181
36231 42337 47910 80012 89252
4th Prize Rs.200/-
0635 2996 4181 4305 4545 7689 7725
8107 8409 9811
5th Prize Rs.100/-
1104 1389 4116 4612 5785 7710 7797
9258 9560 9650
6th Prize Rs.50/-
0004 1202 2639 4132 6398 7823 9207
0086 1299 2805 4469 6747 7847 9324
0221 1440 2898 4505 6755 8025 9359
0476 1491 3008 4614 6852 8156 9453
0645 1499 3017 4922 7084 8295 9497
0698 1532 3027 5492 7213 8420 9501
0715 1749 3159 5618 7214 8435 9539
0890 1827 3407 5862 7228 8534 9631
0917 1998 3547 5897 7443 8643 9946
0920 2077 3577 5974 7447 8679 9957
0939 2161 3635 5993 7482 8727
1001 2218 3708 6021 7559 8835
1017 2248 3839 6059 7642 8925
1083 2298 4025 6103 7688 9088
1090 2443 4038 6326 7822 9203

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:17/03/23

DAY - ROSA SERIES Dr No:178
1st Prize Rs.100000/- 497635
2nd Prize Rs.7000/- 85520
3rd Prize Rs.3500/-
03800 07038 27170 41954 42214
55385 62482 63362 67797 91868
4th Prize Rs.200/-
0340 1975 2438 3311 5247 5776 7745
7776 9396 9914
5th Prize Rs.100/-
0282 0658 2946 3920 4004 4833 5677
6709 8221 8817
6th Prize Rs.50/-
0168 1695 3395 5015 6620 8081 9581
0195 1857 3834 5066 6627 8256 9590
0728 1968 3954 5280 6834 8265 9664
0790 1978 3988 5379 7028 8418 9693
0951 2432 4023 5546 7081 8574 9695
0990 2594 4259 5585 7258 8607 9763
1045 2653 4271 5651 7345 8687 9803
1218 2669 4331 5783 7389 8719 9835
1257 2694 4366 5853 7524 8847 9841
1261 2747 4497 5918 7563 8887 9921
1286 2845 4579 6188 7628 8925
1291 2910 4821 6237 7781 8996
1314 2915 4828 6367 7794 9348
1439 2930 4874 6480 7905 9478
1690 2959 4878 6493 7922 9503

DAY - DEAR SERIES Dr No:178
1st Prize Rs.100000/- 624569
2nd Prize Rs.7000/- 29582
3rd Prize Rs.3500/-
04677 23930 33392 59610 60035
66566 81679 93985 95530 97312
4th Prize Rs.200/-
0490 0551 0985 1648 3892 3912 6445
6803 7901 8509
5th Prize Rs.100/-
1177 1922 2034 2745 3073 4815 6661
6808 8309 9513
6th Prize Rs.50/-
0049 1795 3276 5073 6782 8029 9445
0051 1871 3377 5567 6826 8103 9466
0284 1886 3692 5572 6827 8168 9470
0481 1910 3785 5574 6935 8297 9522
0727 1925 3881 5622 6951 8346 9579
0748 1932 3883 5633 7140 8402 9592
0912 2195 4195 5751 7221 8702 9759
0922 2258 4197 5892 7229 8748 9928
1005 2407 4214 5919 7301 8887 9935
1294 2886 4240 5957 7309 9041 9991
1495 2912 4277 6207 7402 9092
1534 2942 4296 6479 7457 9207
1623 3025 4942 6546 7640 9228
1637 3088 4976 6595 7701 9294
1692 3147 5026 6689 8012 9303

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:17/03/23

DAY - THANGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 328967
2nd Prize Rs.7000/- 32243
3rd Prize Rs.3500/-
01136 10845 30937 36176 39950
42405 49911 56611 82985 91618
4th Prize Rs.200/-
2006 2201 3306 4461 4890 5940 6804
7043 7781 7973
5th Prize Rs.100/-
0607 2545 3007 6604 6901 7015 7334
7753 7774 9346
6th Prize Rs.50/-
0100 1243 1957 3381 5688 7384 8649
0101 1285 2051 3448 5775 7513 8911
0305 1345 2060 3649 5776 7628 8932
0341 1371 2113 3891 6007 7676 8949
0344 1533 2192 3922 6067 7896 9143
0429 1568 2359 4094 6219 7986 9361
0440 1586 2527 4099 6224 8128 9405
0551 1601 2744 4151 6515 8180 9837
0560 1606 2950 4457 6752 8219 9841
0601 1635 2999 4799 6880 8229 9958
0608 1688 3164 5088 7019 8285
0898 1711 3264 5428 7027 8347
1025 1830 3274 5486 7124 8480
1117 1925 3297 5629 7220 8619
1138 1954 3349 5684 7228 8644

DAY - VAIRAM SERIES Dr No:37
1st Prize Rs.50000/- 521683
2nd Prize Rs.7000/- 22245
3rd Prize Rs.3500/-
12185 14421 19368 58117 67239
68489 69724 72117 72707 78184
4th Prize Rs.200/-
0988 3275 4176 5104 5356 6734 6771
7631 7922 9166
5th Prize Rs.100/-
3242 3352 4395 4585 5600 6399 7579
8863 9787 9865
6th Prize Rs.50/-
0342 1566 2916 4278 5451 7749 8994
0450 1775 2976 4394 5498 7942 9164
0748 1802 3153 4436 5601 8040 9386
1041 1831 3164 4527 5670 8109 9399
1145 1907 3494 4574 6102 8122 9425
1166 2017 3591 4637 6222 8252 9561
1221 2033 3606 4649 6252 8268 9607
1262 2212 3688 4733 6452 8502 9759
1356 2267 3715 4743 6609 8609 9928
1381 2329 3845 4747 6868 8611 9929
1382 2391 3895 4790 7160 8614
1445 2489 3913 4967 7376 8662
1460 2730 4105 5040 7581 8672
1472 2845 4146 5209 7702 8697
1531 2885 4198 5413 7706 8726

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:17/03/23

DAY - NALLANERAM SERIES Dr No:178
1st Prize Rs.50000/- 234817
2nd Prize Rs.7000/- 75191
3rd Prize Rs.3500/-
17064 22428 37733 49018 54749
71988 73650 83283 84923 93828
4th Prize Rs.200/-
0020 0370 0409 2251 2673 2916 3203
4063 9193 9620
5th Prize Rs.100/-
1207 1688 2059 3664 4729 5172 7519
8645 9352 9672
6th Prize Rs.50/-
0124 2212 4056 5372 7032 8205 9477
0149 2226 4141 5465 7058 8220 9499
0295 2413 4343 5624 7209 8229 9542
0666 2524 4403 5628 7344 8275 9570
0767 2601 4406 5717 7552 8312 9647
0794 2634 4448 5718 7564 8313 9684
0940 2639 4452 5744 7596 8384 9703
1020 2640 4486 5787 7612 8537 9774
1357 2937 4544 5935 7620 8930 9866
1649 3253 4625 6649 7854 9048 9997
1717 3503 4668 6659 7859 9117
1843 3660 4891 6799 7941 9172
2048 3687 5085 6817 8007 9238
2063 3941 5234 6864 8044 9306
2153 3961 5329 7016 8084 9347

DAY - MANI SERIES Dr No:37
1st Prize Rs.50000/- 439582
2nd Prize Rs.7000/- 77344
3rd Prize Rs.3500/-
08853 13387 14692 18972 38421
55441 69971 83656 96464 98272
4th Prize Rs.200/-
0446 1065 2121 2487 5352 6137 6597
7845 7954 9673
5th Prize Rs.100/-
0530 1761 3099 3394 3448 3704 4942
5151 8600 9554
6th Prize Rs.50/-
0311 1228 2391 4184 6393 7614 8873
0397 1355 2415 4467 6518 7640 8883
0416 1393 2428 4487 6587 7712 8904
0435 1427 2623 4514 6596 7864 8950
0454 1522 2625 4836 6620 7912 9139
0568 1611 2723 4844 6761 7998 9270
0701 1616 2981 4926 6898 8019 9298
0800 1645 3009 4966 6954 8112 9442
0834 1682 3176 5506 7017 8123 9708
0965 1696 3182 5554 7153 8136 9904
1027 1714 3208 5737 7340 8192
1028 1759 3540 5844 7367 8261
1126 1771 3601 5979 7477 8464
1146 2045 3676 6286 7499 8590
1163 2214 3678 6362 7588 8593

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:17/03/23

DAY - KUMARAN SERIES Dr No:178
1st Prize Rs.50000/- 875974
2nd Prize Rs.7000/- 39196
3rd Prize Rs.3500/-
03289 06626 08368 18215 32455
33735 34715 43676 57923 97907
4th Prize Rs.200/-
0473 0874 2453 4060 5753 6428 6933
7683 8108 8563
5th Prize Rs.100/-
0801 1101 1681 1821 6888 7191 8453
8544 9597 9974
6th Prize Rs.50/-
0008 1159 2531 4366 6312 7427 8929
0095 1264 2574 4458 6357 7484 8971
0198 1329 2615 4533 6450 7532 9101
0467 1397 2746 4660 6492 7562 9352
0536 1541 2806 4674 6694 7625 9379
0717 1744 2812 4742 6714 7866 9396
0718 1830 2912 5102 6760 8011 9479
0744 1977 3238 5453 6910 8044 9556
0827 2063 3408 5769 6962 8113 9600
0850 2185 3718 5850 6976 8666 9928
0855 2351 3755 5898 7122 8667
1094 2376 3843 5931 7133 8703
1099 2394 4098 6147 7136 8774
1108 2408 4121 6250 7237 8834
1142 2460 4356 6296 7261 8865

DAY - VISHNU SERIES Dr No:178
1st Prize Rs.50000/- 147396
2nd Prize Rs.7000/- 84753
3rd Prize Rs.3500/-
02265 06346 20701 21023 32000
33691 33987 56545 59827 91327
4th Prize Rs.200/-
0054 0162 4273 5071 5620 5696 6084
7783 9312 9464
5th Prize Rs.100/-
0062 0127 1316 2642 4631 5230 5533
5545 7689 9695
6th Prize Rs.50/-
0084 2625 3639 4540 6008 7455 9157
0398 2731 3719 4756 6087 7469 9214
0469 2750 3728 4889 6106 7650 9235
1043 2791 3732 4946 6347 7740 9521
1073 2829 3942 4960 6453 7856 9572
1080 2901 4008 4988 6459 7858 9619
1195 2963 4133 5024 6498 7942 9710
1595 2970 4173 5051 6589 7956 9772
1730 3110 4209 5108 6713 7968 9802
1746 3158 4249 5217 6975 8113 9917
2123 3257 4278 5390 6989 8212
2352 3325 4292 5694 7021 8255
2360 3333 4332 5735 7173 8390
2467 3375 4360 5933 7233 8467
2485 3509 4446 5935 7251 8567

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:17/03/23

SWARNALAXMI SERIES Dr No:178
1st Prize Rs.50000/- 546723
2nd Prize Rs.7000/- 13639
3rd Prize Rs.3500/-
24283 24535 35641 47923 53796
61344 74980 84536 85642 95603
4th Prize Rs.200/-
0254 3067 4503 4954 5075 6744 7991
8218 8876 9981
5th Prize Rs.100/-
0275 1317 1680 2297 3319 6521 7696
8666 9022 9767
6th Prize Rs.50/-
0039 1349 2357 3427 5818 7633 8787
0311 1371 2366 3569 6081 7657 8839
0314 1542 2394 3613 6304 7763 9113
0361 1609 2400 3627 6353 7933 9186
0420 1646 2423 3881 6546 7970 9413
0450 1751 2501 3913 6625 8004 9554
0635 1772 2564 4006 6844 8096 9722
0720 1831 2696 4063 6898 8131 9813
0879 1852 2828 4107 6900 8185 9889
0906 1916 2882 4254 6994 8334 9949
1092 1950 3049 4602 7304 8459
1117 2050 3059 4706 7322 8574
1170 2141 3086 5318 7337 8593
1186 2147 3207 5493 7339 8657
1236 2286 3414 5578 7406 8757

DAY - LION SERIES Dr No:37
1st Prize Rs.50000/- 389442
2nd Prize Rs.7000/- 69469
3rd Prize Rs.3500/-
14646 17564 23696 35867 44984
59708 64032 73540 83515 94645
4th Prize Rs.200/-
0988 1053 1460 1640 3113 3426 4014
5528 5739 6461
5th Prize Rs.100/-
1553 2999 3554 4103 4234 5105 5984
6352 7067 7866
6th Prize Rs.50/-
0090 1276 3167 4845 6412 7373 9133
0173 1279 3235 4998 6425 7434 9243
0257 1342 3483 5043 6437 7491 9318
0420 1533 3541 5320 6723 7568 9346
0456 1812 3579 5440 6747 7751 9509
0527 1851 3650 5470 6845 7761 9560
0734 1899 3704 5638 6853 7955 9562
0771 1933 3965 5672 6854 8043 9586
0825 2380 4035 5793 6873 8187 9833
0841 2398 4045 5939 6895 8193 9928
0934 2455 4077 5968 6979 8366
1022 2616 4263 6087 7012 8414
1208 2650 4425 6094 7047 8432
1214 2852 4776 6111 7123 8848
1234 3087 4792 6195 7282 8981

# ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలుపు

≫ ఆకర్షించేందుకు పలు ప్రయత్నాలు చేసారు. అయితే కొంత మంది పట్టభద్రులు వారి జ్ఞానంతోను, దూర దృష్టితో ఆలోచించి చిరంజీవిరావు గెలుపునకు ఓట్లు వేసారని తెల్సింది. విశాఖలో వాడవాడలా అనేక కార్యక్రమాలను చేపట్టినా వైసిపి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఉత్తరాంధ్ర జిల్లాల్లోరెండు లక్షలకు పైగా ఓటర్లు తమ ఓటును ఈ ఎన్నికల్లో వినియోగించుకున్నారు. వేపాడ చిరంజీవిరావు రాజకీయాలకు పెద్దగా పరిచయం లేకపోయినా ఆయన విద్యావంతుడుకావడం, ఉద్యోగానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిలబడడం పట్టభద్రులు ఎంతో ప్రతిష్టగా తీసుకుని చిరంజీవిరావును గెలిపించారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ప్రత్యేక పరిశీలకులు, ఎమ్మెల్యేలు ప్రతి ప్రజాప్రతినిధులు ఎంతోశ్రమించినా వారి ప్రయత్నాలు ఫలించలేదు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల మొదటి ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపు పూర్తి, మొత్తం 8 రౌండ్లలో టిడిపి అభ్యర్థి ఆధిక్యం, పోస్టల్ బ్యాలెట్‌లతో మొత్తం పోలైన ఓట్లు 2,13,035, ఇందులో చెల్లని ఓట్లు 12,318కాగా, లెక్కించిన ఓట్లు 189017 ఎవరైనా అభ్యర్థి విజయం సాధించాల్సిన మొదటి ప్రాధాన్యతా ఓట్ల కోటా 94509 టిడిపి అభ్యర్థికి వచ్చిన ఓట్లు 82958. విజయానికి చేరేందుకు ఇంకా రావాల్సిన ఓట్లు 11551, మొదటి ప్రాధాన్యత ఓట్ల కోటా పూర్తి కాకపోవడంతో ఎలిమినేషన్ ప్రోసెస్‌కు వెళ్ళాలని ఎన్నికల అధికారులు నిర్ణయించారు. తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని ఎలిమినేట్ చేస్తూ అతనికి వచ్చిన ద్వితీయ ప్రాధాన్యతా ఓట్లను సంబంధిత అభ్యర్థికి కలుపుతూ వెళ్లే ప్రక్రియ ప్రారంభం అయ్యింది.

## ఇంకా సందిగ్ధంలో పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఫలితాలు

### రెండు స్థానాల్లో టిడిపి అభ్యర్థులు ముందంజ

### ఒక స్థానంలో టిడిపి, వైఎస్సార్సీ మధ్య నువ్వా, నేనా అన్నట్లు పోటీ

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో శాసనమండలికి ఈ నెల 13న జరిగిన శాసనమండలి ఎన్నికల ఫలితాలు ఇంకా పూర్తి స్థాయిలో వెలువడలేదు. మొత్తం తొమ్మిది స్థానాలకు ఎన్నికలు జరిగాయి. వీటిలో స్థానిక సంస్థలకు జరిగిన శాసనమండలి సభ్యుల ఎన్నికల్లో నాలుగు స్థానాలను అధికార వైఎస్సార్సీ సునాయాసంగా గెలుచుకుంది. ఈ ఎన్నికల్లో టిడిపి, బీజెపి, వామపక్షాలు బలపర్చిన అభ్యర్థులు భంగ పడ్డారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సీ ఎన్నికల్లో రెండు స్థానాలకు జరిగిన ఎన్నికల్లో వైకాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులే గెలచారు. ఉపాధ్యాయ వర్గాల్లో వైకాంగ్రెస్‌కు వ్యతిరేకత ఉందనకుంటున్న తరుణంలో రెండు స్థానాలు వైకాంగ్రెస్‌లో ఖాతాలపడటం ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహన్ని పెంచింది. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యా ఎమ్మెల్సీ స్థానంలో వైకాంగ్రెస్ అభ్యర్ది ఎంవీ రామచంద్రరెడ్డి ఘనం విజయం సాధించారు .అయితే మూడు పట్టభద్రుల స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాలు ఏలా ఉంటాయనే ఇంకా సందిగ్ధంగానే ఉన్నాయి. ఇప్పటికి రెండు నియోజకవర్గాల్లో టీడీపీ బలపర్చిన అభ్యర్థులు మొదటి రౌండ్ లెక్కింపులో దూసుకుని పోతున్నారు. మరో నియోజకవర్గంలో టీడీపీ, వైకాంగ్రెస్‌ల బలపర్చిన అభ్యర్థుల నడుమ నువ్వా నేనా అన్నట్లు సాగుతున్నాయి. దాదాపుగా పట్టభద్రుల నియోజకవర్గాల్లో గెలిచామన్న ఉత్సహంతో విజయో త్సవాలు సాగుతున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలకు సెమిఫైనల్స్‌గా భావించాలని రాజకీయ వర్గాలు చెప్పుకొచ్చినా ఇప్పుడు పెదవి కదపడంలేదు.

# మళ్లీ టిడిపి సభ్యుల సస్పెన్షన్

≫ దశలో మరో 17 నిమిషాలు ఇస్తామని స్పీకరు తమ్మినేని సీతారామ్ మాట్లాడారు, బడ్జెట్ డొల్లతనం గురించి మాట్లాడటానికి తమకు అవకాశం ఇవ్వాలని టీడీపీ సభ్యులు నినాదాలు చేసారు. స్పీకరు తమకు మైక్ ఇవ్వాలంటూ పట్టుబట్టారు. కొందరు స్పీకరు తమ్మినేనితో వాగ్వాదానికి దిగారు. దాంతో ఆయన మండి పడ్డారు. ఎంతసహనం వహించినా పరిది దాటి టీడీపీ సభ్యులు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. సభా సంప్రదాయాలు తెలియకుండా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ దశలో సభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ నిలబడి ప్రతిపక్ష సభ్యులకు సభలో కూర్చునే ఓపిక లేదన్నారు. కావాలనే సభకు వచ్చి బయటకు వెళ్ళిపోవాలనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. వారి దుర్మార్గపు వైఖరిని సహించడం సరికాదన్నారు. సభలో గందరగోళం సృష్టిస్తున్న బెండాళం అశోక్, అచ్చెన్ననాయుడు, గణబాబు, రామకృష్ణబాబు, రామరాజు, బాల వీరాంజనేయస్వామి, గద్దె రామ్మోహనరావు, ఏలూరి సాంబశివరావు, ఆదిరెడ్డి భవాని, చిన్న రాజప్పలను సభ నుంచి సస్పెండ్ చేయాలని బుగ్గన ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనకు ఏకగ్రీవ ఆమోదం లభించడంతో వారందరినీ స్పీకరు ఒక రోజు పాటు సభనుంచి సస్పెండ్ చేసారు.

# అవినాష్ రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

## సిబిఐ కఠిన చర్యలు తీసుకోకుండా నివారించలేమని స్పష్టీకరణ

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో తనపై సిబిఐ ఎలాంటి కఠినచర్యలు తీసుకోకుండా ఆదేశించాలని కడప ఎంపి అవినాష్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు డిస్మిస్ చేసింది. ఈ విషయంలో తాము సిబిఐకి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అనుమానితుడుగా ఉన్న అవినాష్ రెడ్డిని హైదరాబాద్ సిబిఐ అధికారులు మూడు సార్లు విచారించడం తెలిసిందే. ఒక దశలో అవినాష్ రెడ్డితో పాటు ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేస్తుందని వార్తలు రావడంతో దీనిపై అవినాష్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. తనను సిబిఐ వేధిస్తుందని, వివేకా హత్య కేసులో పనికిమాలిన ప్రశ్నలు వేస్తూ ఇబ్బందులకు గురిచేస్తోందని, తనను అరెస్టు చేసే ప్రమాదం వుందని, దీనిని వెంటనే నివారించాలని కోరుతూ ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల తొమ్మిదవ తేదీన ఈ పిటిషన్ దాఖలవగా ఇది శుక్రవారం నాడు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

## వారం - వర్జ్యం

**18-3-2023 శనివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
ఏకాదశి ఉ.08-26; త.ద్వాదశి తె.06-00
శ్రవణం రా.10-25
వర్జ్యం రా.02-08 ల 03-37
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. సామాన్య ధన లాభం.

**వృషభం:** కుటుంబ సౌఖ్యం. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**మిథునం:** దంపతుల మధ్య మనస్పర్థలకు అవకాశం. ఓర్పు అవసరం.

**కర్కాటకం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ముఖ్యమైన పనులు పూర్తి.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులుంటాయి. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**కన్య:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల:** ఖర్చులు అధికంగా ఉంటాయి. అనుకున్న పనులు పూర్తి చేయలేరు.

**వృశ్చికం:** ఆకస్మిక ధన లాభం. స్త్రీలకు ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనుస్సు:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మకరం:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు విషయాలు సానుకూలం.

**కుంభం:** ఖర్చులు అధికం. ఆరోగ్య సలహాలు పాటించండి.

**మీనం:** రుణాలు చేస్తారు. కుటుంబ సభ్యుల మధ్య వ్యతిరేకతలు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తూర్పు రాయలసీమ పట్టభద్రుల స్థానం టిడిపి కైవసం?

## శ్రీకాంత్ చౌదరి ముందంజ

### అధికారిక ప్రకటనే తరువాయి



కంచర్ల శ్రీకాంత్

**కందుకూరు(నెల్లూరు) మార్చి17, ప్రభాతవార్త:** శాసనమండలి ఎన్నికల్లో టిడిపి హవా కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎన్నికల ఓట్లు లెక్కింపు గత రెండురోజులుగా జరుగుతోంది. తూర్పు రాయలసీమ ఉపాధ్యాయస్థానం చంద్రశేఖర్‌రెడ్డి(వైసిపి) అనూన్యంగా దక్కించుకున్నారు. అధికారికంగా ఆయన ఎన్నికైనట్లు చిత్తూరు కలెక్టర్ శుక్రవారం మధ్యాహ్నం ప్రకటించారు. పట్టభద్రుల స్థానంలో టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ఆధిక్యంలో ఉన్నారు. 7రౌండుల్లోనూ ఆయన మెజారిటీ కొనసాగింది. ఆయనకు సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థిపై 27,262ఓట్లుపై మెజారిటీ లభించింది. శుక్రవారం సాయంత్రానికి ఆయన ఆ స్థానంలో టిడిపి అభ్యర్థి హవా కొన సాగింది. అయితే 50 శాతం మేర ఓట్లు రావాల్సి ఉండటంతో రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కింపు ప్రక్రియ శుక్రవారం సాయంత్రం 6గంటలకు మొదలు పెట్టారు. శ్రీకాంత్ విజయం సాధించాలంటే కేవలం 11,662 ఓట్లు మాత్రమే రావాల్సి ఉంది. ఇందులో మొదటి రౌండ్‌లో కూడా శ్రీకాంత్‌కు ఆధిక్యత కనపడింది. తెలుగుదేశం హవా కొనసాగుతోంది. విజయబాటలో టిడిపి ఉన్నా అధికారకంగా శనివారం ఎన్నికల అధికారులు గెలుపు ప్రకటన చేయాల్సిన తరువాయే. టిడిపి అభ్యర్థి శ్రీకాంత్ పూర్తిస్థాయిలో మెజారిటీ సాధించినట్లు టిడిపి వర్గాలు సంబరాలు చేసుకుంటున్నారు. ఒంగోలు, నెల్లూరు, చిత్తూరు జిల్లాలోని 36 అసెంబ్లీ, 6 పార్లమెంట్ స్థానాల్లో ఈ ఎన్నిక జరిగింది. తెలుగుదేశం, వైసిపి పట్టభద్రుల స్థానాల్లో పోటీ పడగా వైసిపి అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిపై టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చౌదరి 27,266ఓట్ల మెజారిటీతో విజయం వైపు పయనించారు. ఈ ఎన్నికల్లో విద్యావంతులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో ఎన్నికల్లో తమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి విమర్శి స్తున్నట్లుగా ఆ వర్గాల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనపడినట్లుగా ఈ పోలింగ్ రిజల్ట్ స్పష్టంగా కనపడుతోంది.

# ఇదీ ప్రభుత్వ వ్యతిరేకతే!

## తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా శ్రీకాంత్ విజయం



**తిరుపతి,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జరిగిన శాసనమండలి ఎన్ని కల్లో తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా టిడిపి బలపరిచిన కంచర్ల శ్రీకాంత్ విజయం ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో అధికార వైసిపి నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు కుట్రలు,అక్రమాలకు పాల్పడినా యువత,పట్టభద్రులు టిడిపి పక్షాన నిలబడి రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకతపై అనూహ్య తీర్పునిచ్చారన్నారు. ఇదే ఊపు 2024 ఎన్నికల్లోనూ రాష్ట్రప్రజలు స్పష్టంగా ఓటు ద్వారా వైసిపికి బుద్ధిచెబు తారని అన్నారు. తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ సుమారుగా మొదట ప్రాధాన్యతలోనే 27వేల ఓట్ల పైచిలుకు మెజార్టీతో ఉన్నారు. ఆయన విజయంపై టిడిపి తిరుపతి నియోజకవర్గ నాయకులు ఎం.సుగుణమ్మ, వి. పుష్పావతియాదవ్, కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ, మబ్బుదేవ నారా యణ రెడ్డి, సూరాసుధాకర్‌రెడ్డి, బుల్లెట్‌రమణ, కుమారమ్మ, ఆర్‌పి శ్రీనివా సులు తదితరులు సంబరాలు చేసుకుని స్వీట్లు పం చిపెట్టు కున్నారు. 2024 ఎన్నికలకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, జగన్ పాలనపై విసిగి ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు ఓటుతో సమాధానం చెప్పనున్నారని టిడిపి నాయకులు తెలిపారు.

# ఒకే ఇంట్లో ముగ్గురు ఆత్మహత్య

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర శివారు గొల్లపూడిలో విషాదఘటన చోటు చేసుకుంది. ఎటువంటి కష్టమొచ్చిందో, ఎవ్వరేమన్నారో పాపం ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు తెల్లవారే జాము సమయంలో విగత జీవులుగా మారారు, గొల్లపూడిఇలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం ప్రాంతంలో కొత్తమాసు రాజేశ్వరి, నాగఫణీంద్ర, వెంకటసాయి మెహన సుధ నివాసముం టున్నారు. ఒకే కుటుంబానికి చెందిన వీరు ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారంతో ఇవ్వడంతో వెలుగులోకి వచ్చింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకునా న్నరు. ఎందుకు ఆత్మహత్య చేసుకుని ఉంటారనే కోణంలో అన్వేషణ చేస్తున్నారు. కారణాలు ఏవైనా ఒకేసారి ఒకే కుటంబంలో ముగ్గురు మృత్తి చెందడం స్థానికులను కలచివేసింది.

# వడ్డీ మాఫీలతో బకాయిలు చెల్లించండి

## మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్



**శ్రీకాళహస్తి,మార్చి 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పేరుకు పోయిన బకాయిలను వడ్డీ మాఫీలతో చెల్లించుకోవచ్చునని ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని దానిని వాడుకోవాలని బకాయిలు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పన్ను చెల్లింపుదారులకు మంచి అవకాశం కల్పించి వడ్డీలను మాఫీచేసిం దన్నారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో ఏళ్ళు తరబడి సుమారు 12కోట్లు రూపా యలు పన్నులు బకాయిలున్నాయన్నారు. ఈ మొత్తంలో సుమారు రూ.4కోట్లు వడ్డీ ఉందన్నారు. వడ్డీలను మినహాయించి పన్నులు చెల్లిస్తే సుమారు రూ.8కోట్లు వసూలు అవుతుందని వివరించారు.

**అభివృద్ధి పనులకు ఊతం:** పాత బకాయిలు వసూలు అయితే అభివృద్ధికి ఊతంగా ఉంటుందని కమిషనర్ బి.బాలాజి నాయక్ వివరించారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో ఇప్పటికే ఎన్నో ప్రాజెక్టులు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సహకారంతో చేపట్టామన్నారు. సచివాలయ వ్యవస్థ పటిష్టికరణకు సచివాలయ సొంతభవనాలను నిర్మిస్తున్నామన్నారు. ఇక ప్రజలకు సేవలందించుటకు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పని చేస్తున్నారని వివరించారు. పలు వార్డుల్లో రోడ్లు, కాలువలు నిర్మించాల్సి ఉందన్నారు. అలాగే పలు లే అవుట్ కాలనీల్లో మౌళిక సదుపాయాల్లేవన్నారు. అంతేకాక పట్టణంలోని నాలుగు మాడావీధుల్లో పురాతన కాలం నాటి కాలువలు నేటి అవసరాలను తీర్చలేకున్నాయి. కాబట్టి పాత బకాయిలు వసూలు అయితే అభివృద్ధికి ఎంతో దోహద పడుతుందని వివరించారు.

**సిబ్బంది పరుగులు:** మార్చి చివరిలో రెగ్యూలర్ పన్నుల బకాయిలు వసూళ్ళకు సిబ్బంది పరుగులు తీస్తున్నారని ప్రస్తుతం ప్రభుత్వం రూపొందించిన వడ్డీ మాఫీల పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శ్రీకాళహస్తిలోని పన్నుల చెల్లింపు దార్లు మున్సిపాలిటితో సహకరించాలని కోరారు. ఇలాంటి సదవకాశం మళ్ళీ రాదని కమిషనర్ బాలాజి నాయక్ వివరించారు. కొత్తగా ప్రభుత్వం తీసుకున్ననిర్ణయంను ప్రజలకు తెలియజేయటానికి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ రెవెన్యూశాఖలు ఇంటింటికి వెళ్ళి ప్రజలకు అవగాహన కల్గిస్తున్నారని వివరించారు. ఈ సారి పాతబకాయిలతోపాటు ఈ ఏడాది పన్నులు కూడా నూరు శాతం వసూలు చేస్తామని కమిషనర్ వివరించారు.

# నాలుగో రోజు కొనసాగిన మండలి

## టిడిపి సభ్యుల వాయిదా తీర్మానాలను తిరస్కరించిన ఛైర్మన్

**సచివాలయం, మార్చి17, ప్రభాతవార్త:** రాష్ట్రశాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు అధ్యక్షతన శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగానే సభ్యులు జాబ్ క్యాలెండర్‌పై కెఎస్ లక్ష్మణరావు, ఇళ్ల వెంకటేశ్వ రరావు షేక్ సాబ్జీ ఇచ్చిన వాయిదా తీర్మానంపై కోరిన చర్చను నిత్యా వసరాల పెరుగుదలపై దీపక్ రెడ్డి అశోక్ బాబు దువ్వారపు రామారావు మంతెన సత్యనారాయణ రాజు తదితరులు ఇచ్చిన వాయిదా తీర్మానంపై కోరిన చర్చను తిరస్కరిస్తున్నట్టు ఛైర్మన్ ప్రకటించారు. అనంతరం ప్రశ్నోత్తరాల కార్యక్రమం చేపట్టారు. దేవాలయాల వివరాలపై కొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇస్తూ వార్షికాదాయం ఒక లక్ష రూపాయలు లోపు ఉన్న ఆలయాలకు వర్తిస్తుందని తెలిపారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు తెగల ఇతర వెనుకబడిన వర్గాల ఆవాసాలలో ఉంటే దేవాలయాల్లో పనిచేస్తున్న పూజారులకు కూడా అర్చనలు తదితర కార్యక్రమాలపై అవసరమైన శిక్షణ అందించడం వారికి కూడా పథకం వర్తింపు చేయడం ద్వారా అంబేద్కర్ మహాశయుని ఆశయమైన అధ్యాత్మిక ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించాడు. రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాలో కొనుగోలు చేసిన ధాన్యం పరిమాణం, చెల్లింపుల వివరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కారుమూరి నాగేశ్వరరావు సమాధానం ఇచ్చారు. అనంతరం రాష్ట్రంలో వైఎస్సార్ ఫించన్ కానుక పథఖంలో ఇప్పటివరకు మంజూరు చేసిన కిత్త పింఛనులు వివరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు జూన్ 2019 జూన్ నుంచి ఇప్పటి వరకు వివిధ కేటగిరీలలో 24,69,765మందికి మంజూరు చేయగా రూ. 66,823.58కోట్లు ఖర్చు చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ఆరోగ్య సంరక్షణ సదుపాయాలను అందుబాటులో తీసుకురావడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు అడిగిన ప్రశ్నలకు మంత్రి విడుదల రజిని విపులంగా సమాధానం ఇచ్చారు. అనంతరం మండలి మాజీ సభ్యుడైన పీవీచలపతిరావు మృతికి సంతాప సూచకంగా సభను రెండు నిమిషాల పాటు మౌనం పాటిస్తున్నామని ఛైర్మన్ ప్రకటించారు. అయితే సభ ప్రారంభం కాగానే టీడీపీ సభ్యులు నిరసన తెలిపి సభ నుంచి వాకౌట్ చేశారు.

# వడ్డీకాసులవాడి కానుకల లెక్కింపు వీక్షణ భాగ్యమేదీ?

## 40రోజులు కావస్తున్నా పరకామణికి భక్తుల అనుమతి 'నో'

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజువారీగా సరాసరి 4కోట్ల రూపాయలుపై మాటే ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి హుండీ కానుకల ద్వారా ఆదాయం చేకూరుతోంది. బెంగుళూరుకు చెందిన దాత మురళీకృష్ణ సహకారంతో ఈ కానుకలు లెక్కింపును ఆలయం వెలుపల సువిశాల అధునాతన పరకామణిభవనంలోకి మార్చారు. ఫిబ్రవరి 5వతేదీ శుభముహూర్తంలో నూతన పరకామణి భవనంలోకి కానుకలు లెక్కింపు ప్రక్రియ మార్చుచేసి నిరంతరాయంగా హుండీ లెక్కిస్తున్నారు. నూతన భవనంలో ఏ రోజు హుండీ అదేరోజు లెక్కించే అవకాశం కలిగింది. ఈ భవనంలో హుండీ కానుకల (పరకామణి)లెక్కింపు చేపట్టే విధానాన్ని భక్తులు కూడా వీక్షించేలా సౌకర్యాలు కల్పించారు. అయితే నలభైరోజులు కావస్తున్నా ఆసక్తి ఉన్న భక్తులు కూడా పరకామణి లెక్కింపు వీక్షించే భాగ్యం కలగలేదు. రోజువారీగా తిరుమలకు లక్షమంది వరకు భక్తులు వస్తుండగా సరాసరి 70వేలమంది వరకు భక్తులకు గోవిందుని దర్శనం చేయిస్తున్నారు. భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా హుండీకి సమర్పిస్తున్న కానుకలు కూడా 4కోట్ల రూపాయలు పైమాటే. ఈ పరకామణి లెక్కింపును గతంలో ఆలయం లోపల ఉన్నపుడు భక్తులు వీక్షిస్తూ బయటకు వచ్చేవారు. నూతన భవనంలోకి మార్పుచేయడంతో సాఫీగా కానుకల లెక్కింపు వీక్షించేలా బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలు కూడా అమర్చారు. అయితే ఇప్పటివరకు భక్తులను అనుమతించడంలో టిటిడి సాహసం చేయలేదు. రోజువారీగా ఆలయం లోపల ఉన్న వడ్డీకాసులవాని హుండీకి ఆదాయం లభిస్తున్న విషయం తెలిసిందే. బుధవారం మార్చి 15వతేదీ హుండీ ఆదాయం 3.96కోట్లు రూపాయలు లభించగా, 14వతేదీ 3.60కోట్లు, 13వతేదీ 5.65కోట్లు, 12న 3.81కోట్లు, 11న 3.82కోట్లు, 10వతేదీ 3.80కోట్లు రూపాయలు ఇలా వరుసగా చేకూరింది. వీటిల్లో విదేశీ కరెన్సీతోబాటు చిల్లరనాణేలు ఉంటాయి. వీటన్నిటినీ వేర్వేరు చేసి పరకామణి సిబ్బంది లెక్కిస్తుంటారు. ఈ లెక్కింపును సామాన్యభక్తులు కూడా వీక్షించేలా టిటిడి అధునాతన సౌకర్యం కల్పించింది. గతంలోఆలయంలోపల పరకామణి లెక్కింపు ఉం డటంతో దర్శనానికి వెళ్ళిన భక్తులు మాత్రం ఆనందనిలయుడిని దర్శిం చుకున్న తరువాత వెలుపలకు వచ్చేసమయంలో వీక్షించే అవకాశం కలుగుతుంది. లేకుంటే భక్తులు పరకామణి వీక్షించలేరు.





**భక్తుల వీక్షణభాగ్యం ఎప్పుడో!:** వడ్డీకాసులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి మొక్కుబడుల రూపంలో భక్తులు హుండీకి కానుకలుగా సమర్పించే నగదును పరకామణిలో లెక్కిస్తారు. ఇక్కడ ఉదయం నుంచి రాత్రి వరకు జరిగే హుండీ కానుకల లెక్కింపును ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు ఆసక్తి ఉన్న వాళ్ళు వీక్షించేందేకు వీలుగా నూతన పరకా మణి భవనానికి బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలు అమర్చారు. ఈ కానుకల్లో బం గారు. వెండి ఆభరణాలతోబాటు కరెన్సీ నోట్లు, చిల్లర నాణేలు, విదే శాలకు చెందిన నోట్లు, నాణే లు వస్తుంటాయి. వీటన్నిం టినీ ఏరోజుకారోజు వేరుచేసి లెక్కించి ఖజానాకు తరలిస్తుం టారు. సరాసరి రోజుకు 9దఫాలుగా హుండీలోని కానుకలు పరకామణికి తరలించి లెక్కిస్తుంటారు. బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలను అమర్చి ధుమ్ము,ధూళి బయటకు రాకుండా వీలుంది. భక్తులను పరకామణి వీక్షించే భాగ్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# భారత భవిష్యత్ విద్యార్థులే

## సమాజ అభివృద్ధి పరిశోధనలు చేయండి

## నూతన ఆవిష్కరణపై దృష్టిసారించాలి

### అకడమిక్ ఎగ్జిబిషన్‌లో డిఆర్‌డిఎల్ డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, విసి రాజశేఖర్



ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న విసి ఆచార్య రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి17, ప్రభాతవార్త:** భవిష్య భారత్ నిర్మాతలు విద్యార్థులేనని హైదరాబాద్‌లోని డిఆర్‌డిఎల్ డైరెక్టర్ డా।।జి.ఎ.శ్రీనివాసమూర్తి అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మూడు రోజులుగా జరుగుతున్న అకడమిక్ ఎగ్జిబిషన్-2023 శుక్రవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలు ఆకాశమేహద్దుగా ఉండాలన్నారు. వాటిని ఆచరణలో పెట్టేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఆలోచనలను పదునుపెట్టేందుకు, నిగూడంగా దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయన్నారు. ప్రతీ రంగంలో నిష్ణాతులుగా ఎదగాలని, నైపుణ్యాలు పెంచుకుని దేశ ఔన్నత్యాన్ని ఇనుమడింపచేయాలని సూచించారు. మీలోఉన్న నైపుణ్యాలతో భవిష్యత్‌లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి హోదాలు కూడా అదిరోహించేలా ఎదగాలన్నారు. వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ యూనివర్సిటీ ఉన్నతంగా ఎదగడానికి విద్యార్థులు సాధిస్తున్న ప్రగతి ముఖ్యకారణమన్నారు. విద్యార్థుల ఉన్నతికి నిరంతరం కృషి చేస్తామన్నారు. మీలో ఉన్న ప్రతిభకు పదునుపెట్టాలని అందుకు వర్సిటీ తనవంతు సహకారం అందచేస్తుందన్నారు. మూడు రోజుల ఈ అకడమిక్ ఎగ్జిబిషన్‌లో ఎన్నో నూతన ఆవిష్కరణలు వచ్చాయని వాటిని కార్యరూపంలోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం సిడిసి డీన్,ఎగ్జిబిషన్ కన్వీనర్ ఆచార్యకె.మదుబాబు, రెక్టార్ ఆచార్య వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణలు విజేతలకు బహుమతులు అందజేశారు.

# వరదరాజస్వామి మూల విరాట్ తొలగింపు

## నూతన రాతి కట్టడంతో ఆధ్యాత్మిక శోభ: చైర్మెన్

**శ్రీకాళహస్తి,మార్చి 17 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన వైష్ణవాలయం ప్రసన్న వరదరాజస్వామి ఆలయం పునర్నిర్మాణం కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం జనం సమక్షంలో సిసి కెమెరాలు, డ్రోన్ నిఘాతో మూలవిరాట్లును తొలగించారు. ఆలయ ధర్మకర్తల మండలి అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యుల సమక్షంలో ఆలయాధికారులు మూల విరాట్టును తొలగించారు. శ్రీకాళహస్తిలోని పట్టణ నడిబొడ్డులో వెలసిన ప్రసన్న వరదరాజస్వామి ఆలయం అతి పురాతనమైనది. పాతికేళ్ళ క్రితం వరకు ఈ ఆలయాన్ని టిటిడి వారు నిర్వహించే వారు. అయితే పరిపాలనా సౌలభ్యం కోసం అప్పటి పాలకులు ఈ ఆలయ నిర్వహణను శ్రీకాళహస్తీశ్వరాలయానికి అప్పగించి ఇక్కడ పాలకమండలిని నియమించే వారు. అయితే కాలక్రమేణ ఈ సంప్రదాయం కనుమరుగైంది. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలే ఇక్కడ కూడా పర్యవేక్షిస్తున్నారు. ఈ నేపధ్యంలో ప్రస్తుత శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి గత ఏడాది మార్చి 1న ప్రమాణ స్వీకారం చేసారు. ధార్మికత భావాలు, అవగాహన కల్గిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పురాతన ఆలయాలను జీర్ణోద్ధారణ గావించుటకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపధ్యంలో ప్రసన్న వరదరాజస్వామి జీర్ణోద్ధారణకు పూనుకోగా రాష్ట్ర దేవాదాయశాఖ స్థపతి పరిశీలించి ఆలయానికి ఉపయోగించిన రాళ్ళు కూడా భిన్నమైనవని ఇక్కడ కొత్త కట్టడమే శరణ్యమని నిర్ణయించారు. దాంతో ఈ సమస్యను ధర్మకర్తల మండలిలో చర్చించారు. అంతేకాక స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో సమీక్షించారు. ఇక్కడ కొత్తకట్టడం చేపట్టడానికి రూ.4కోట్లతో అంచనాలు తయారు చేసారు. ధర్మకర్తల మండలి,పాలకుల అభిప్రాయాల మేరకు ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు సహకరించారు. టెండర్ల స్థాయి దాటిన తరువాత కొంత కాలం పనులు ప్రారంభించలేదు. దాంతో మరో సారి ఇంజనీరింగ్ అధికారుల మీద కస్సుబుస్సులాడి చివరకు కంట్రాక్టర్‌ను పనులకు శ్రీకారం చుట్టారు. ఆలయాన్ని మొత్తం తీసేసిన తరువాత స్వామి మూలవిరాట్టును తొలగింపుకు నిర్ణయించారు. శుక్రవారం సుమూహూర్తంగా నిర్ణయించారు.

**విగ్రహం తొలగింపు:** పురాతన కాలంలో ఇక్కడ పరిపాలించిన రాజులు నిర్మించిన ఆలయంలో ప్రసన్న వరదరాజస్వామి విగ్రహాన్ని ప్రతి ష్టించారు. అయితే దీనిని తొలగింపుకు భారీ యంత్రాలు ఉపయోగించినా ఇబ్బంది ఏర్పడింది. సుమారు మూడుగంటల పాటు శ్రమించి విగ్రహాన్ని తొలగించి భద్రపరచారు. ఈ సందర్భంగా పట్టణ వాసులు, భక్తులు, రెవెన్యూ అధికారులు,పోలీసుల సమక్షంలో అధికారులు చొరవ తీసుకున్నారు. భక్తులు గోవిందనామస్మరణ చేస్తుండగా భక్తి శ్రద్ధలతో తొలగించి ధాన్యాగారంలో భద్రపరచారు. కాగా విగ్రహం తొలగించిన తరువాత మరో పది అడుగుల వరకు తవ్వారు. గుప్త నిధుల వివాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు.

**కొత్త కట్టడంతో ఆధ్మాత్మిక శోభ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉందని ఇక్కడ ప్రతి రోజూ భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారని అలాగే ఇక్కడ ప్రతి నిత్యం ధార్మిక సభలు జరుగుతాయని కాబట్టి కొత్త కట్టడంతో ఆధ్మాత్మిక శోభ విల్లి విరుస్తుందని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. ఇక్కడ ఆలయ నిర్మాణానికి ఈ నెల 23న సుమూహూర్తంగా నిర్ణయించినట్లు చైర్మెన్ వివరించారు. రానున్న వైకుంఠ ఏకాదశికి కొత్త ఆలయంలో పూజలు నిర్వహించే టట్లు ప్రణాళిక రూపొందించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమాల్లో సింగరాజు ప్రకాశం పంతులు,శర్మమణి కంఠ శర్మ, దేవస్థానం పాలకమండలి సభ్యులు కొండూరు సునీత, పసల సుమతి,రమాప్రభ ఇఇ మురళీధర్‌రెడ్డి,ఆలయ సూపరింటెండెంట్ లోకేష్ రెడ్డి, దేవాదాయధర్మాదాయశాఖ తనికీ దారు ఫణిరాజశైన, ఎఇఓ సతీష్ మాలిక్ ఆలయ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్ స్థపతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మూలవిరాట్టును తొలగిస్తున్న దృశ్యం



జ్యోతిర్లింగాలు, అష్టాదశశక్తి పీఠాల్లో కెల్లా

# తిరుమల వెంకన్న గొప్పదేవుడు

## చెన్నైలో విశాఖశారదాపీఠాధిపతి స్వరూపానందస్వామి

**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని జ్యోతిర్లింగాలు, అష్టాదశశక్తి పీఠాల్లోకెల్లా కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి గొప్పదేవుడని విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందస్వామి కొనియాడారు. ప్రపంచంలో వేదాలు ఇంకాబతికి ఉన్నాయంటే అది శ్రీవేంకటేశ్వరస్వామి దయేనని, స్వామి వేదపరిరక్షకుడని తెలిపారు. మురుగన; శ్రీవేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్ల ఆశీస్సులతో తమిళనాడు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వరూపానంద ఆశీర్వదించారు. తమిళనాడు చెన్నైనగరంలోని జిఎన్ చెట్టివీధిలో టిటిడి నూతనంగా నిర్మించిన పద్మావతి అమ్మవారి ఆలయ మహాకుంబాభిషేకం శుక్రవారం శాస్త్రోక్తంగా, అత్యంత వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందస్వామి పాల్గొని అనుగ్రహ భాషణం చేశారు. తిరుచానూరు పద్మావతిఅమ్మ చెన్నై నగరవాసులను ఆశీర్వదించడానికి ఇక్కడ కొలువుదీరారని స్వరూపానందస్వామి సంతోషం వ్యక్తం చేశారు. అమ్మ ఆశీస్సులు పొందుతున్న చెన్నై వాసులు అదృష్టవంతులని చెప్పారు. పద్మావతిఅమ్మవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించిన సినీనటి కాంచన వారి కుటుంబసభ్యులు, ఆలయ నిర్మాణానికి టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డిసహకరించి, అద్భుతంగా నిర్మించారని అభినందించారు. శ్రీవేంకటేశ్వరస్వామివారు ఆంధ్రప్రదేశ్ ఏడుకొండలపై ఉన్నా తమిళులు తమ సొంతదైవమ్‌గా భావిస్తారని స్వరూపానంద తెలిపారు. అత్యంత శాస్త్రోక్తంగా పద్మావతి అమ్మవారి ఆలయ మహాకుంభా భిషేకం జరిగింది. ఈ కార్యక్రమాల్లో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక ఆలయ సలహామండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి. టిటిడిజెఇఓ వీరబ్రహ్మం, ఆగమసలహాదారు శ్రీనివాసాచార్యులు, ఎస్వీబిసి సిఇఒషణ్ముఖకుమార్, సిఇనాగేశ్వరరావు, ఎస్ఇలు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఆలయడిప్యూటీ ఇఒ విజకుమార్, విజిఒ మనోహర్‌పాల్గొన్నారు. మహాకుంబాభిషేకం అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు.



# మెట్లమార్గంలో నడిచి వెంకన్నను దర్శించుకోవడం పుణ్యఫలం

## వేడుకగా మెట్లోత్సవం

**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** ఎందరో మహనీయులు భక్తిప్రపత్తులతో మెట్లమార్గంలో నడచివెళ్ళి ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని పుణ్యఫలం అందుకున్నారని అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ ఆకెళ్ళ విభీషణశర్మ తెలిపారు. పురందరదాసులు, వ్యాసరాజయతీశ్వరులు, అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు వంటి మహనీయులు భక్తిప్రపత్తులతో తిరుమల కొండలను అధిరోహించి, స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తిచేశారని వివరించారు. తాళ్ళపాక అన్నమయ్య 520వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో తిరుపతి అలిపిరి పాదాలమండపం వద్ద మెట్లోత్సవం నిర్వహించారు. అన్నమయ్య తన సంకీర్తనలతో భక్తి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి,సామాజిక చైతన్యాన్ని తీసుకువచ్చారని చెప్పారు. అన్నమయ్య తన భక్తిసంకీర్తనలతో సామాజిక, మానసిక శాస్త్రవేత్తగా సమాజాన్ని నడిపించార న్నారు. వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన అన్నమాచార్యప్రాజెక్టు,దాస సాహిత్యప్రాజెక్టు కళాకారులు భజనలు చేసుకుంటూ సప్తగిరులను అధిరోహించి స్వామివారిని దర్శించుకున్నారు. అలిపిరి మెట్ల మార్గంలో కళాకారులతో కలసి భక్తులు పరవశించి గోష్టిగానంలో అడుగేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కృష్ణమూర్తి, టిటిడి అదనపు ఎప్ఎసిఎఒ రవిప్రసాదు,సిఎఒ శేషశైలేంద్ర, ఎస్వీమ్యూజియం ప్రత్యేక అధికారి కృష్ణారెడ్డి, అన్నమాచార్యవం శీయులు, భజనమండలి సభ్యులు పాల్గొన్నారు.

# రెండురోజులు విఐపి బ్రేక్‌కు సిఫార్సులు తేవద్దు

## 21,22 తేదీల్లో విఐపి బ్రేక్ రద్దు

## 22న వెంకన్న ఆలయంలో ఉగాది ఆస్థానం

**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 22వతేదీ బుధవారం తెలుగు నూతన "శోభకృత్‌నామసంవత్సర"ఉగాది పర్వదిన ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. ఈ సం దర్భంగా 21,22తేదీల్లో విఐపి బ్రేక్ దర్శ నాలు టిటిడి రద్దు చేసింది. అలాగే 20,21 వతేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలకు సంబం ధించి సిఫార్సులేఖలు స్వీకరిం చబడవు.

**బంగారు వాకిలిలో ఆస్థానం:** శ్రీవేంకటేశ్వ రస్వామి కొలువైన ఆనందనిలయానికి ముందు బంగారువాకిలిలో 22వతేదీ బుధవారం తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతం అనంతరం ఆలయ శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి,విశ్వక్సేనుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూలవిరాట్టుకు,ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు. ఆ తరువాత పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం టిటిడి రద్దు చేసింది.

# తిరుమలలో ఉరుములు, మెరుపులతో జోరు వర్షం

**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** ఉపరితలద్రోణి ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడా కురుస్తున్న వర్షం శుక్రవారం సాయంత్రం తిరుమల కొండపై ఉరుములు,మెరుపులతో జోరుగా కురిసింది. సాయంత్రం 5.30గంటల ప్రాంతంలో కొద్దిసేపు జోరు వర్షం కురవడంతో తిరుమలకొండ కొంత చల్లబడింది. గత రెండునెలలుగా తిరుమలో కూడా 35డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. మండే ఎండలు భక్తులపై ప్రభావం చూపింది. దీనికితగ్గట్లు కొద్దిసేపు శుక్రవారం సాయంత్రం కురిసిన ఉరుములు మెరుపుల వర్షంతో భక్తులు ఆలయంలో పలకు, దర్శనానంతరం వెలుపలకు వర్షంతో ఆనందిస్తూ తడిసి ముద్దయ్యారు.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION**

'E' Procurement Notice No.62/VMC/CDB/2022-23, Dt: 17-03-2023

Roads, Housing, GGMP, De-silting, Drains, Steps, Pavers, G.I, Hand Bores, Water Supply, Paintings, Repairs, Retaining Wall, Culverts, Toilets, GLSR, Annual Maintenance (105 Works)- Est. Amount 2308.57 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen: @www.tender.apeprocurement.gov.in

Sd/- For COMMISSIONER


వార్త

ఎంతగా ప్రచారం చేసినా
అధర్మం ధర్మం కాదు.
-బెంజమిన్ డిజ్రాయలి
-మహాత్మాగాంధీ

# పటిష్టమైన చట్టమే పరిష్కారం!

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా, మరెన్ని ఎదురు దెబ్బలు తగిలినా, విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెణకడు, బెదరడు. ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే వ్యక్తికి విశ్వాసనం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకుతానుగా సమిధై పోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలో ఎంతోముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే భారత దేశంలో అన్నం పెట్టే రైతన్నలే నష్టాలను భరించలేక, ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు ఎవరూ లేరనే నిరాశానిస్పృహలతో తమలోతాము కృంగికృశించి మరో గత్యంతరంలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎవరెన్ని మాటలు చెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడం లేదు. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని, రైతుల ఆదాయాన్ని రెట్టింపుచేస్తామని చెప్పిన పెద్దలు ఐదేళ్లలో పెట్టుబడిని రెట్టింపు చేశారుతప్ప ఆదాయం విషయంలో ఏమాత్రం చొరవచూపలేకపోయారు. కనీస మద్దతుధర ప్రకటిస్తున్నా పెరిగిన ఎరువులు, క్రిమిసంహారక మందులతోపాటు సాగు ఖర్చులకు పొంతన ఉండడం లేదు. ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా, మరెన్ని కోట్లాది రూపాయలు సబ్సిడీ రూపంలో అందిస్తున్నా రైతులను ఆ నష్టాల సుడిగుండం నుంచి కాపాడలేకపోతున్నారు. అన్నింటికంటే మించి తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్ లాంటి పథకాలు ఎంతో చేయూతనిస్తున్నాయి. ఇన్ని రకాలుగా రైతులకు చేయూతనిస్తున్నా రైతుల ఆర్థికపరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా రోజురోజుకు దిగజారిపోతున్నది. వ్యవసాయరంగమే ఒక పెద్ద సంక్షోభంలోకి కూరుకుపోతున్నది. అందుకు కారణాలు ఏమిటో? కారకులు ఎవరో? తెలియందేమీ కాదు. ప్రకృతి సృష్టించే విపత్తులను ఏదోరకంగా భరిస్తున్నారు. కానీ తోటిమానవుడు చేస్తున్న మోసాల నుండి బయటపడలేక కుప్పకూలుతున్నారు. వ్యవసాయానికి మూలం విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు అనేది జగమెరిగిన సత్యం. విత్తేదగ్గర నుండి విక్రయించే వరకు అన్నిస్థాయిల్లో తోటిమనుషుల దగాకు రైతు బలైపోతున్నాడు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. ఏపార్టీ అధికారంలో ఉన్నా రైతులకు మాటలు, దళారులకు మూటలు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారక మందులు సరఫరా కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు అవసరమైతే చట్టాన్ని మరింత పకడ్బందీగా రూపొందిస్తామని గత రెండు దశాబ్దాలుగా పాలకులు పదేపదే చెబుతున్నారు. అవన్నీ మాటలకే పరిమితమవుతున్నాయి. నాసిరకం తగ్గకపోగా యేడాదియేడాదికి పెరిగిపోతున్నాయి. సీజన్ ప్రారంభదశలో ఆయా రాష్ట్రప్రభుత్వాలు పోలీసులు, టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసి తనిఖీలు చేయిస్తున్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలను, ఎరువులు, క్రిమిసంహారక మందులను పట్టుకుంటున్నారు. కోట్లాదిరూపాయల విలువైన నకిలీ, నాసిరకం పట్టుబడుతున్నాయి. గతయేడాది ఒక ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో కోట్లాది రూపాయల విలువైన నాసిరకం విత్తనాలు పట్టుబడ్డాయి. కొన్ని పేరుమోసినకంపెనీల పేరుతో ప్యాక్ చేసి కవర్‌పై అన్ని వివరాలు ముద్రించి అమ్మినవి కూడా మొలకెత్తకపోవడంతో రైతుల బాధలు వర్ణనాతీతంగా మారాయి. ఇప్పుడు తాజాగా ఆంధ్రప్రదేశ్, నెల్లూరు, పరిసర జిల్లాల్లో వరివిత్తనాలు నాసిరకం కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. పెట్టుబడి అంతా పెట్టి, చేయాల్సిన కష్టమంతాచేసి, పంటచేతికి అందుతుందనుకుంటున్న దశలో రకరకాల విత్తనాలు కల్తీకావడంతో వారికి దిక్కుతోచడంలేదు. ఒకే రకంవిత్తనాలు అని చెప్పి తమకు అంటగట్టినా వాటిలో కొన్నికోసుకునేందుకు సిద్ధంకాగా మరికొన్ని పొట్టదశలో ఉన్నాయని, ఇంకొన్ని అర్రువంచే దశలో ఉన్నాయని రైతులు వాపోతున్నారు. రకరకాల వరి విత్తనాలే కల్తీ చేసి ఇవ్వడంతో ఈ పరిస్థితి దాపురించిందని, ఎలా కోసుకొని ధాన్యం చేయాలనో అర్థంకావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఈ విత్తనాలుఅమ్మిన వారు పట్టించుకోవడం లేదని, ఫిర్యాదు చేసుకోమని చెప్తున్నారని రైతులంటున్నారు. అధికారవర్గాలు కూడా ఈ విషయం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. అక్కడేకాదు దేశంలో అనేకరాష్ట్రాల్లో ఈ నకిలీ విత్తనాల బెడద అంతకంతకు పెరిగిపోతున్నది. భారత్‌లో విత్తనాలపై నిర్దిష్ట నియంత్రణ వ్యవస్థలులేవనే చెప్పొచ్చు. నాణ్య మైన విత్తనాలపేరుతో నాసిరకం అంటగడితే ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న విషయంలో నిర్దిష్ట దిశానిర్దేశాలు లేవనే చెప్పొచ్చు. ఐరోపా దేశాల్లో విత్తనకంపెనీలు తాము తయారు చేసిన విత్తనాలకు ప్రభుత్వ ఏజెన్సీ నుంచి ధ్రువీకరణ పత్రం (సర్టిఫికేషన్) తప్పనిసరిగా పొందితీరాలి. భారతదేశంలో అందుకు భిన్నంగా ఉంది. తాము తయారు చేసిన విత్తనాలు నాణ్యమైనవేనని కంపెనీలు సొంతంగా ధృవీకరించుకొని 'ట్రూత్‌ఫుల్ లేబుళ్లు' అతికించి విక్రయించుకునే అవకాశం కంపెనీలకు చట్టమే కల్పించింది. భారత్‌లో తయారవుతున్న విత్తనాలు అంతర్జాతీయ మార్కెట్లో అమ్ముకపోవడానికి నాణ్యతే ప్రధాన సమస్యగా మారింది. చైనాతోసహా ఎన్నో దేశాలు నకిలీ, నాసిరకం విత్తనాలను సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నాయి. అందుకే ఆ దేశాల్లో నకిలీ, నాసిరకం బెడదలేదనే చెప్పొచ్చు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. అటకెక్కించిన విత్తన చట్టాన్ని బయటకుతీసి రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా రూపొందించాలి. రైతుల్లో ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏ కోణంలో చూసినాదేశానికి క్షేమంకాదు. వారికున్న ఒకే ఒక ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

మంచి దేశాన్ని నిర్మించాలంటే
ముందుగా మనం మంచి
పౌరుల్ని తయారు చేయాలి.


మోక్షగుండం విశ్వేశ్వరయ్య

ఎవరైనా పొరపాటు చేయవచ్చు.
అయితే ఒక్క అవివేకి తప్ప
మరెవ్వరూ దానిని
కొనసాగించలేరు.


సిసిరో

## ప్రజావాక్కు



### ప్రతి వ్యక్తిపై పన్నుల భారం?

ప్రతి కుటుంబానికి మేలు చేశామంటూ శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి ఓ రంగుల ప్రపంచాన్ని చూపించే ప్రయత్నం చేశారు. నిజానికి ప్రజలకు ఒనగూరిన లబ్ధి కంటే పన్నుల భారం అధికంగా ఉంది. గతంలో కూడా సంక్షేమ పథకాలు ఉండేవి. అయితే గత ప్రభుత్వాలు సామాన్యులపై పన్నుల భారం మోపాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచించేవారు. ఇప్పుడు నిత్యం ఏ విధంగా జనాన్ని పిండుకు తినాలా అన్న కోణంలోనే పాలన సాగుతోంది. అభివృద్ధి లేకపోగా దుబారా ఖర్చుభారీగా పెరిగాయి. నవరత్నాలంటూ ప్రచారం చేసుకుంటున్నా నాసిరకం సేవలతో సామాన్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు, రోడ్ల పరిస్థితి దయనీయం. పాదయాత్రలో చెప్పిన ఒక్క హామీ కూడా సమగ్రంగా అమలు కాలేదు. వాస్తవాలు దాయలేరు. కప్పిపుచ్చలేరు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మాటల్లోనే మహిళా బిల్లు

మహిళా దినోత్సవానికి ముందు వంట గ్యాస్ ధరను పెంచి, మహిళా దినోత్సవంరోజే ఒక మహిళా ఎమ్మెల్సీకి ఇడి నోటీసు పంపిన బిజెపి పార్లమెంటులో మహిళా బిల్లును ఎందుకు పాస్ చేస్తుంది. చేసే ఉద్దేశ్యమే ఉంటే ఈ తొమ్మిదేళ్లలోనే చేసి ఉండేది. ఎవరూ అడగకుండానే ఆ పని చేసి ఉండేది. ఒక రోజు దీక్షచేసినా అంతే, ప్రధానికి లేఖలు రాసినా అంతే. ప్రభుత్వం దిగివచ్చి మహిళా బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడుతుందనుకోవడం కంటే బుద్ధి తక్కువ పని మరొకటి ఉండదు.

-మిథునం, హైదరాబాద్

### ఆరేళ్ల నిబంధన

చిన్నారుల విద్యా పునాదిని పటిష్టం చేయడానికి 1వ తరగతిలో ప్రవేశానికి కనీస వయస్సును ఆరేళ్లుగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. ఈ నిబంధన అమలు చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. జాతీయ విద్యావిధానం అమలులోభాగంగా పునాదిదశలో విద్యార్థులకు ఐదేళ్ల పాటు అభ్యాస అవకాశాలు కల్పించాల్సి ఉంది. పునాది స్థాయిబోధనలో అర్హులైన ఉపాధ్యాయులను ఉపయోగించడానికి వీలుగా రెండేళ్ల డిప్లమా కోర్సులు ప్రారంభించాలని రాష్ట్రాలకు సూచించింది. ఆటపాటలతో కూడిన ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్‌లో చిన్నారులు మరోయేడాది అదనంగా ఉండడంద్వారాచదువుపై ఆసక్తి పెరుగుతుంది. ప్రైవేట్ స్కూళ్లల్లోనైతే మూడుఏళ్లకు నర్సరీల్లో చేరిన చిన్నారులు ఆరేళ్ల వరకు కూడా ఒకటో తరగతిలోనే ఉంటున్నారు.

-సి.చంద్రశేఖర్, కలువాయి, నెల్లూరుజిల్లా

### నిమిషం నిబంధన అమలు

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ఈ నెల 15వ తేదీ నుండి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్షహాలుకు అనుమతించేది లేదని సంబంధిత అధికాఆరులు నిబంధనలు రూపొందించడంతో గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు కొన్ని సందర్భాలలో బస్సులు, తదితర రవాణా సౌకర్యాల ఆలస్యంతో పరీక్షలు రాయలేకపోతున్నారు. కనుక గ్రామీణ ప్రాంత ఇంటర్మీడియేట్ పేద విద్యార్థులకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేకమైన రూట్లలో బస్సు సౌకర్యం కల్పించాలని పేద ఇంటర్మీడియేట్ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్

### తలసరి ఆదాయం బూటకం

రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ.2.19 లక్షలుగా ప్రభుత్వం చెప్పడంబూటకం. పనుల్లేక ఊళ్లకు ఊళ్లే ఖాళీ చేసి పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చామని చెప్పుకుంటున్న నాలుగు లక్షల మంది ఉద్యోగుల తలసరి ఆదాయం కూడా రెండు లక్షల దరిదాపుల్లో లేదు. మరోవైపు రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. గిట్టుబాటు ధరలు లేక, రుణాల ఊబిలో చిక్కుకొని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇంకా ఈ తలసరి ఆదాయం లెక్కలు ఎవరిని మభ్యపెట్టడానికో పాలకులు సమీక్షించుకోవాలి. తప్పుడు లెక్కలతో ప్రజలను మభ్యపెట్టలేరు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సమగ్ర భూసర్వే ఎప్పుడు?

హైదరాబాద్ సంస్థానంలో నిజాం కాలంలో జరిగిన భూ సర్వే 80 సంవత్సరాలు దాటినప్పటికీ ఇంతవరకు నవీకరణకు నోచుకోకపోవడంతో అనేక భూ సమస్యలు తలెత్తుతున్నాయి. భూమిరికార్డులకు, క్షేత్రస్థాయిలో ఉన్న భూ పరిస్థితికి తేడాలు ఉండడంతో పంచాయతీలు, అన్నదమ్ముల మధ్య, కుటుంబ సభ్యులమధ్యవివాదాలు తలెత్తి మొత్తంగా సామాజిక అశాంతి ప్రబలుతుంది. పోలీసు స్టేషన్‌లు, కలెక్టర్ గ్రీవెన్స్‌కు వచ్చే ఎన్నో ఆర్జీలు భూమి సమస్యలకు సంబంధించినవే కావడం గమనార్హం. ఇదే అదనుగా అనేక రౌడి మూకలు సంఘ విద్రోహకశక్తులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని చట్టవ్యతిరేక సెటిల్‌మెంట్‌లకు, భూదందాలకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ భూ సమస్యల పరిష్కారానికి సమగ్రసర్వేజరుపుతామని ఎన్నోసార్లు ప్రకటించారు. కానీ ఇంతవరకు భూ సర్వే జరగనే లేదు.

-ఎస్. శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగాం జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇంటిపోరుతోనే కాంగ్రెస్‌కు బీటలు!

*ఒకనాడు దేశవ్యాప్తంగా తిరుగులేని అధికారంతో ఒకవెలుగు వెలిగిన 130యేళ్ల సుదీర్ఘచరిత్ర కలిగిన ఆ మహా రాజకీయసంస్థ నేడు తన ఉనికిని కాపాడుకోవడం ఎలానో తెలియక కొట్టుమిట్టాడుతున్నది. మొన్న జరిగిన త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ, ఈశాన్య రాష్ట్రాలలో పట్టు సాధించలేకపోయింది. ఈ ఏడాది చివరిలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగనున్న ఎన్నికల్లో విజయఢంకా మోగించాలనీ బిజెపి పెద్దలు రకరకాల వ్యూహాలతో శక్తికి మించిన శ్రమచేస్తున్నారు. మరోకపక్క అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకొని, హాట్రిక్ కొట్టాలని బిఆర్ఎస్ అన్ని శక్తులను కూడగట్టుకొని ఎన్నికల రణరంగానికి సిద్ధమౌతున్నది. ఈపరిస్థితులలో తెలంగాణా కాంగ్రెసుపార్టీ పెద్దలు అంతర్గతపోరులో మునిగితేలుతున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి అధిష్టానవర్గం చొరవచూపాలి. క్రమశిక్షణారాహిత్యాన్ని సహించమని మాటల్లో చెప్పడంకాదు. చేతల్లోచూపాలి. తెలంగాణ కాంగ్రెస్ నేతలుకూడా ఆత్మపరిశీలన చేసుకొని తమ వైఖరిలో మార్పుతెచ్చుకోవాలి. ప్రధానంగా తాము ఎదగకపోతే మరొకరిని పైకి రానివ్వకూడదనే ధోరణికి ఇకనైనా స్వస్తి చెప్పాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా పొరుగునున్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణలో కూడా కాంగ్రెస్ కనుమరుగుకాక తప్పదు.*

దామెర్ల సాయిబాబ

'తివిరి ఇసుంబున తైలంబు తీయవచ్చునేమోకానీ కాంగ్రెస్ వాదులను ఐక్యంగా, క్రమశిక్షణతో ఉంచడం సాధ్యం కాదేమోననిపిస్తున్నది. త్రికరణశుద్ధిగా కాంగ్రెస్ వాదులందరూ ఒక్కతాటిపై ఐక్యంగా ఉంటారని, ఉండాలని కోరుకోవడం హాస్యాస్పదమే అవుతుంది కావచ్చు. కనీసం కలిసికట్టుగా కన్పిస్తే చాలునని చాలా మంది కాంగ్రెస్ అభిమానుల కోరిక తీరే అవకాశాలు కనుచూపుమేరలో కన్పించడం లేదు. అన్నింటికంటే మించి అపార అనుభవం కలిగి, యువతరానికి ఆదర్శనీయంగా, అనుకరణీయంగా వ్యవహరించాల్సిన కొందరు సీనియర్ నేతలు ప్రవర్తిస్తున్న తీరు, చేస్తున్న విన్యాసాలు వీటన్నింటిని మించి లోపాయికారీగా పన్నుతున్న వ్యూహాలు కాంగ్రెస్ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసమో, కాంట్రాక్టుల కోసమో, వ్యాపారాలకోసమో వాదులాడుకున్నారంటే కొంత అర్థం చేసుకోవచ్చు. కానీ ప్రస్తుతం అటు కేంద్రంలో కానీ, ఇటు రెండు తెలుగురాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో లేదు. దేశవ్యాప్తంగా కూడా యేడాదికియేడాది ప్రజాభిమానానికి దూరమైపోతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ఇప్పట్లో అధికారపీఠం అధిష్టించే అవకాశం కనుచూపుమేరలో కన్పించడంలేదు. కొమ్ములు తిరిగిన నాయకులనుకునేవారిని సైతం మూలన కూర్చోబెట్టారు. మరో యేడాదిలో మళ్లీ ఎన్నికలు వస్తున్నా కాంగ్రెస్ పరిస్థితి ఏమాత్రం మెరుగుపడడం లేదు. ఒకనాడు తిరుగులేని అధికారం చెలాయించిన కాంగ్రెస్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో దీనావస్థలో ఉందని చెప్పొచ్చు. ప్రజాభిమానం అనేది చెంచలమైంది. ఒకసారి నాయకులు తమకోసం పనిచేయడం లేదని దగాచేస్తున్నారనే భావన ప్రజల్లో ఏర్పడితే ఆ విశ్వాసాన్ని కాపాడుకోవడం అంత సులభంకాదు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ ప్రజల నమ్మకం, విశ్వాసాలను కోల్పోయిన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నది. అంతేకాదు గతంలో విష్ణాలయాలుగా ఉన్న కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాలు నేడు శివాలయాలుగా మారిపోయాయి. అక్కడికి వెళ్లితే ఏం చుట్టుకుంటుందోననే భావనతో చివరకు ఇంతకాలం కాంగ్రెస్ పార్టీ ద్వారా పదవులను అనుభవించి కోట్లకు పడగెత్తినవారు సైతం అటువైపు ముఖం చూపించడానికి ఇష్టపడడం లేదు. అందుకే సమావేశాలన్నా, సమీక్షలన్నా, ధర్నాలాంటి కార్యక్రమాల నిర్వహణకు ఖర్చు ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఇక తెలంగాణలో మరో విచిత్రమైన పరిస్థితి ఎదుర్కొంటున్నది. కొందరు నేతలు వ్యవహరిస్తున్న తీరు, ప్రవర్తన, పార్టీ ప్రతిష్టను మంటగలుపుతున్నది. సమావేశాలు రసాభాసగా మారుతున్నాయి. ఆరోపణలు, ప్రత్యారోపణలతోపాటు కొన్నిచోట్ల ఘర్షణలకు కూడా వెనుకాడడం లేదు. అభిప్రాయబేధాలు, ఆవేదనలు ఉండవచ్చు. ఒకరిపైకొకరికి ఉక్రోశాలు ఉండవచ్చు. ఈర్ష్యాద్వేషాలు ఉండొచ్చు. కానీ అవి అంతర్గతంగానే వ్యక్తం చేస్తే ఇబ్బంది ఉండదు. కాంగ్రెస్‌పార్టీ చాలాపెద్దది కనుక 130యేళ్ల సుదీర్ఘ చరిత్ర ఉంది కనుక పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, అందువల్లనే ఇలా జరగడం సహజమని కొందరు పెద్దలు సర్దిచెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా? బాహాటంగా విమర్శలు చేసుకుంటున్నా పార్టీకి తీరని నష్టం జరుగుతున్నా పెద్దలు సమర్థించుకోవడం ఎంతవరకు సమంజసమో మనసుపెట్టి ఆలోచించాలి. వరుస అవమానకర పరాజయాలతో రోజురోజుకు దూరమవుతున్న కాంగ్రెస్ పార్టీ ఈ యేడాది చివరిలో జరగబోవు సాధారణ ఎన్నికలకు సంసిద్ధం కావాల్సిన తరుణంలో కూడా కలిసికట్టుగా పోరాటం చేస్తారనే నమ్మకం కార్యకర్తల్లో కలగడం లేదు. కొందరు నేతలు లోపాయికారీగా ప్రత్యర్థి పార్టీలతో చేతులు కలుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీని పట్టిపీడిస్తున్న క్రమశిక్షణారాహిత్యం, ఐక్యతాలోపం, మరికొందరు నేతలు వ్యక్తిగత ప్రయోజనాలకోసం పార్టీని పణంగా పెడుతున్నారనేవాదనలు కూడా తోసిపుచ్చలేం. దీనికితోడు హస్తినపెద్దలు కూడా తమవంతు పాత్రపోషిస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు కూడా స్పందించక పార్టీ ఉనికినే ప్రశ్నార్థకంగా మారుస్తున్నారు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విషయమే తీసుకుందాం. మొన్న జరిగిన మునుగోడు ఉపఎన్నికల్లో ప్రచారానికి వెళ్లనని బహిరంగం గానే ప్రకటించారు, వెళ్లలేదు కూడా. ఆయన కాంగ్రెస్ పార్టీకి స్టార్

## ఒక్క మాట

కేంపెయిన్ లాంటి ముఖ్యమైన హోదాలో ఉన్నారు. ఇటీవల మరొక నాయకుడిపై తీవ్రమైన విమర్శలు చేశారు. ఆ నేత పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత ఏదో భావోద్రేకంతో అలా మాట్లాడానని సర్దిచెప్పుకున్నారు. ఇలాంటి సంఘటనలు పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని పెంచుతుందనేది కాదనలేని వాస్తవం. అధిష్టానం కూడా ఆయనను పిలిపించి అలా వ్యవహరించడానికి కారణాలు ఏమిటో తెలుసుకొని సమస్యఏదైనా ఉంటే పరిష్కరించకపోవడంపట్ల కూడా కాంగ్రెస్‌వాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. ఇక టక్కుటమార గోకర్ణ, లాంటి విద్యల్లో ఆరితేరిన ప్రస్తుత టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అలిగి అటకెక్కిన వారిని బతిమిలాడి, భంగపడి దారికి తెచ్చుకోవడంలో చిక్కిశల్యమైపోతున్నారు. ప్రత్యర్థులతో పోరుకంటే ఇంటిపోరుతోనే పుణ్యకాలం గడిచిపోతున్నది. రేవంత్‌రెడ్డి తన ఉపన్యాసాలతో ప్రధానంగా యువతను ఆకట్టుకోగలుగుతున్నారే కానీ పార్టీలోని అందరి నాయకులను కలుపుకొని ముందుకు నడిపించలేకపోతున్నారు. నాయకత్వం అంటే తాను నడవడం కాదు, పార్టీలోని నేతలందరని నడిపించకలగాలి. ఇంత జరుగుతున్నా అధిష్టానవర్గం పెద్దలు మాత్రం స్పందించరు. ఎవరిది తప్పు అని చెప్పరు. అలాని ఎవరిని మందలించరు. రాష్ట్రంలో ఉన్నవారిని మనశ్శాంతిగా బతకనివ్వరు. అందరిని టెన్షన్‌లో పెట్టి ఎవరి ఊహలకు వారిని వదిలిపెట్టి చిద్విలాసంతో వినోదం చూడడం అధిష్టానవర్గానికి అలవాటుగా మారిపోయింది. దీనికితోడు ప్రజాబలం లేకపోయినా, ఢిల్లీ పెద్దల అండతో పెరుగుతున్న నాయకుల సంఖ్యకు కొదవ లేదు. ఇష్టం వచ్చినప్పుడు పార్టీలోకి రావొచ్చు, కష్టం కలిగినప్పుడు బయటకుపోవచ్చుననే ధోరణి పెరిగిపోతున్నది. దీనికితోడు ఓట్లేసి గెలిపించినా ఈ కాంగ్రెస్ నేతలు పార్టీకి గుడ్‌బై చెప్పి కప్పదాట్లకు పాల్పడతారనే నమ్మకం ప్రజల్లో రానురాను బలపడుతున్నది. అందుకే వేసే ఓటు ప్రత్యర్థులకే వేస్తే సరిపోతుందనే అభిప్రాయం సాధారణ ప్రజల్లో పెరిగిపోతున్నది. లోపాయికారీ ఏర్పాట్లు ప్రత్యక్షంగా కళ్లముందు కన్పించకపోయినా జరుగుతున్న సంఘటనలు ఈ అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి. ఒక్క విషయం కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే ఆనాడు స్వాతంత్ర్య సమరంలో పెద్దలు చేసిన త్యాగం. ఆ తర్వాత ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతి కోసం చేపట్టిన సంస్కరణలు నేటికీ కాంగ్రెస్‌కు కొన్నివర్గాల మనస్సుల్లో స్థానం సంపాదించిపెట్టాయి. ఆ వర్గాలు కూడా ప్రస్తుత కొందరు కాంగ్రెస్ నేతల ప్రవర్తనలతో పునరాలోచనలోకి పడ్డాయి. పడుతున్నాయి. ఇప్పుడు అవి క్రమేపీ దూరమైపోతున్నాయి. కార్యకర్తలుకూడా ఆలోచనలోపడి పార్టీని వీడుతున్నారు. పునాదులు లేని ఇండ్లు ఎంతోకాలం నిలువవు. కార్యకర్తలు లేని పార్టీకి మనుగడ ఉండదనేది వాస్తవం. అపార అనుభవం ఉన్న నేతలకు ఈ విషయం తెలియందికాదు. కాంగ్రెసు పార్టీకి ఒకనాడు బలమైనశక్తి దాని నాయకత్వమే. గ్రామస్థాయి నుండి జాతీయస్థాయివరకు అన్ని దశల్లో, అన్నిస్థాయిల్లో పటిష్టమైన నాయకత్వం ఉండేది. ప్రజలను ప్రభావితం చేయగల్గిన, కార్యకర్తలను ఉత్తేజపరచగల్గిన నాయకులెందరో ఉండేవారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా అనాడు తట్టుకొని నిలబడగల్గింది. దురదృష్టవశాత్తు నేడు అన్నిస్థాయిల్లోనూ నాయకత్వలోపం కన్పిస్తున్నది. వ్యక్తికైనా సంస్థకైనా ఉత్థాన పతనాలు తప్పవు. కిందపడి పైకి లేవడం, పైకి లేచి కింద పడడం ప్రకృతి ధర్మం. ఒకనాడు దేశవ్యాప్తంగా తిరుగులేని అధికారంతో ఒక వెలుగు వెలిగిన 130 యేళ్ల సుదీర్ఘచరిత్ర కలిగిన ఆ మహా రాజకీయసంస్థ నేడు తన ఉనికిని కాపాడుకోవడం ఎలానో తెలియక కొట్టుమిట్టాడుతున్నది. మొన్న జరిగిన త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ, ఈశాన్య రాష్ట్రాలలో పట్టుసాధించలేక పోయింది. ఈ ఏడాది చివరిలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగనున్న ఎన్నికల్లో విజయఢంకా మోగించాలనీ బిజెపి పెద్దలు రకరకాల వ్యూహాలతో శక్తికిమించిన శ్రమచేస్తున్నారు. మరొక పక్క అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకొని, హాట్రిక్ కొట్టాలని బిఆర్ఎస్ అన్ని శక్తులను కూడగట్టుకొని ఎన్ని కల రణరంగానికి సిద్ధమౌతున్నది. ఈ పరిస్థితులలో తెలంగాణా కాంగ్రెసుపార్టీ పెద్దలు అంతర్గతపోరులో మునిగితేలుతున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి అధిష్టానవర్గం చొరవ చూపాలి. క్రమశిక్షణారాహిత్యాన్ని సహించమని మాటల్లో చెప్పడం కాదు. చేతల్లో చూపాలి. తెలంగాణ కాంగ్రెస్ నేతలు కూడా ఆత్మ పరిశీలన చేసుకొని తమ వైఖరిలో మార్పు తెచ్చుకోవాలి. ప్రధానంగా తాము ఎదగకపోతే మరొకరిని పైకి రానివ్వ కూడదనే ధోరణికి ఇకనైనా స్వస్తి చెప్పాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా పొరుగునున్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణలో కూడా కాంగ్రెస్ కనుమరుగుకాక తప్పదు. ●

# భయాలు సృష్టిస్తున్న ఉత్తర కొరియా

కనుమ ఎల్లారెడ్డి

మేకపోతు గాంభీర్యం అంటే ఇదే. ఉత్తరకొరియా ఎన్ని అణు పరీక్షలు జరిపినా అది ఏమీచేయలేదు. ప్రపంచాన్ని భయకంపితులను చేస్తుందే తప్పా మరొకటి కాదు. ఇటీవల ఉత్తర కొరియా రెండు శక్తివంతమైన బాలిస్టిక్ మిస్సైళ్లను ప్రయోగించింది. ఇవి కేవలం దక్షిణ కొరియాను భయపెట్టడానికే తప్పా మరేమీ కాదు. అమెరికా, దక్షిణ కొరియా సంయుక్తంగా చేస్తున్న సైనిక విన్యాసాలను చూసి కాబోలు ఉత్తర కొరియా తన బలాన్ని చూపిస్తోంది. అవి ఉట్టి బెదిరింపులు తప్పా ఏమీ చేయలేదు. పొరపాటున అమెరికాపై కాలు దువ్వితే మాత్రం తీవ్రంగా నష్టపోయేది ఉత్తర కొరియానే. అమెరికాను మాటల తీరుతోనే అది భయపెట్టాలి కాని ఆయుధాలతో, ఉత్తరకొరియా ఏమీ చేసుకోలేదు. అపార సైనిక పాటవం అమెరికా సొంతం. విశ్వంలో ఏదేశంలో లేని రహస్య అన్వేషణలు అమెరికా వద్ద ఉన్నాయి. ఏ దేశం ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తుందో అమెరికా పసిగట్ట కలదు. అదే దాని అసలు, సిసలు నెట్‌వర్క్. ఉత్తర కొరియా ఉపే ఉడుత ఊపులు ఏవీ అగ్రదేశం అమెరికా లెక్క చేయదు. ఎన్ని అణుపరీక్షలు ఉత్తర కొరియా చేసుకున్నా అమెరికా మిన్నకుంటుంది. ఒకవేళ అమెరికాపై దాడి చేస్తే మాత్రం ఉత్తరకొరియా మటాష్. అందుకే అది మిన్నకుండిపోయింది. అణు ప్రయోగాలు చేసుకుంటూ విశ్వాన్ని భయాందోళనలకు గురిచేస్తోంది. ఇది సరైన పద్ధతి కాదు. ఉత్తరకొరియా




అమెరికాతో తలపడాలని అంతా మోజుగా ఉంటే ఎప్పుడైనా సరే అమెరికా సిద్ధం. అదే తీరుతో అగ్రదేశం కూడా ఉంది. ఉత్తరకొరియా ఎంతసేపు దక్షిణ కొరియాను భయపెట్టవల్సిందే కాని అగ్రదేశాన్ని కాదు. ఏతావాత ఉత్తర కొరియా ఏమైనా దాడిచేస్తే దక్షిణ కొరియాపైనే చేయాలి. కానీ అంత సాహసం అది చేయదు. అది గ్రహించే ఉత్తర కొరియా ఉరుముతోంది. అందు నిమిత్తమే జాంగ్ యెన్ కోస్తా నుంచి క్షిపణులు పరీక్షలు జరిపింది. ఈ పట్టణం దక్షిణ కొరియాకు దగ్గర. ఇది గ్రహించే దక్షిణ కొరియా, జపాన్, అమెరికా, ఉత్తర కొరియా చేసే అణు పరీక్షలకు బెదరం అని తేల్చి చెప్పాయి. మా రక్షణ వ్యవస్థ ఉక్కుతో సమానం అని అమెరికా చెప్పింది. ఉత్తర కొరియా ఎందుకు ఇలా విశ్వాన్ని భయకంపితులను చేస్తోందో అర్థంకాని విషయం. యుద్ధం అంటే దాని పరిణామాలు ఎలా ఉంటాయో ఉత్తర కొరియాకు తెలుసు. అందుకే అది క్షిపణి ప్రయోగాలు మొదలు పెట్టింది. దీనితో ఏ రాజ్యానికి ప్రమాదం లేదు, రాదు. ఇక ఉత్తర కొరియా దాని అతి ప్రయోగాలు ఆపి దేశాల మధ్య మైత్రి, సఖ్యత, పెంచుకుంటే అదే ఆ దేశానికి ఉత్తమం. అలా కాకుండా అమెరికాతో కానీ, దక్షిణ కొరియాతో కానీ యుద్ధానికి దిగితే మరో రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలా తయార వుతుంది. చివరకు ఉత్తర కొరియానే దెబ్బతినాల్సి ఉంటుంది. ఉత్తర కొరియా ఎన్ని క్షిపణిలను ప్రయోగించినా ఏ దేశం బెదరదు. యుద్ధాల వల్ల ఒరిగేదేమీ ఉండదు. ప్రాణనష్టం, ఆస్తి నష్టాలు తప్ప. దేశంలోని పౌరులకు స్వేచ్ఛనివ్వకుండా కట్టుదిట్టంగా పాలన చేస్తుంది ఉత్తరకొరియా. ●

# శబ్దకాలుష్య నివారణ చర్యలు చేపట్టాలి


పూసాల
సత్యనారాయణ

బాణాసంచా మోతలు హోరెత్తించే పబ్బు క్లబ్బులు, పెళ్లిళ్లలో చేసే డిజె సౌండ్లు కర్ణభేరీలు పగులకొట్టే యుద్ధ భేరీలు. రక్తపోటును పెంచే ప్రేరకాలు, గుండెను ఆగేలా చేసే సందడి ఇది గమనించదగిన కీలకమైన విషయం. సుబ్బి పెళ్లి ఎంకి చావుకొచ్చినట్లు శబ్దకాలుష్యం మానవాళిని మట్టుపెడుతుంది. ఎటువైపుపోతుంది మనిషి జీవన నౌక. వేడుకల వెలుగులో మరణం అంచునకు తీసుకుపోతుంది. పంచభూతాలు పంచప్రాణాలు తీస్తున్న తరుణంలో మనిషి శబ్ద ఉరుములతో పిడుగులు వేసి తనకే శ్వాస ఆడకుండా చేసుకొంటున్నాడు. శబ్దాన్ని కొలిచేది డెసిబల్ మీటర్. మానవుడు 75 డిబికి మించి శబ్దాలను వినకూడదు. ఆ పరిమితి మించి శబ్ద తీవ్రత పెరిగితే జీవితం గాడి తప్పినట్లే మరి. శబ్దకాలుష్యం ముఖ్యంగా ప్రయాణ సాధనాలు నుండి విడుదల అవుతుంది. వీటిలో అన్ని రకాల మోటార్ వాహనాలు కాలుష్యాన్ని విషంలా చిమ్ముతున్నాయి. ఇంటికో చెట్టు పెట్టడానికి మనసు ఉండదు. ప్లాస్టిక్ బ్యాగులు వాడకూడదని ధ్యాస ఉండదు. కానీ అప్పుచేసి మాత్రం బైక్‌లు స్మార్ట్‌ఫోన్లు కొని ఆక్సిజన్ గొంతు నులమి వేయడానికి మాత్రం ఉత్సాహం చూపుతారు. నేషనల్ పార్క్ సర్వీస్ సహజ ధ్వని నివేదిక ప్రకారం ప్రతి 30 సంవత్సరాలకు శబ్దకాలుష్యం మూడు రెట్లు పెరుగుతుంది తగ్గేది లేదు అంటుంది. లాక్‌డౌన్ సమయంలో ఇది గణనీయంగా తగ్గి రికార్డులు బద్దలు కొట్టింది. ప్రకృతి పరవశించిపోయింది. ఇది పాలకులు గ్రహించి కళ్లు తెరచి ఏడాదికి రెండు సార్లు అయినా లాక్‌డౌన్ విధించాలి. కాలుష్య కోరలు ఊడబెరకాలి. లేనియెడల బ్రెయిన్ స్ట్రోక్ వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురికాక తప్పదు. శబ్ద తీవ్రత పెరిగినందుకు వినికిడి యంత్రాలు అవసరం కూడా పెరుగుతుంది. ఇది చిన్న పిల్లల్లో ఎక్కువ చోటు చేసుకుంటుంది. ప్రపంచంలో దాదాపు 1.5 బిలియన్‌ల మందికి వినికిడి లోపం ఉందని శబ్దకాలుష్యం వలన మరింత పెరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ గగ్గోలు పెడుతున్నా పాలకులకు మాత్రం చీమకుట్టినట్లు కూడా లేదు. దీన్ని ఎదుర్కొనలేకపోతే అనతి కాలంలోనే ప్రజల ప్రాణాలకు ముప్పే మరి. ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు శబ్దకాలుష్యం మనల్ని వేధిస్తూనే ఉంది. వాహనాలతో చెవులకు చిల్లులుపడుతున్నాయి. దీనితో రాత్రి సరిగా నిద్ర కూడా పట్టని



పరిస్థితి ఉంది. పట్టణాల్లోనే కాదు పల్లెల్లోనూ శబ్దకాలుష్యం సై అంటే సై అంటుంది. పర్యావరణపరంగా ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న అతిపెద్ద ముప్పుల్లో శబ్దకాలుష్యం ముందు వరుసలో ఉంది అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. మోటారు వాహనాల శబ్దాలు పరిశ్రమ యంత్రాలు, ఆఫీసు ఉపకరణాలు, ఎసి, టెలివిజన్లు, మిక్సీ వాక్యూమ్ క్లీనర్లు, గృహ ఉపకరణాలు, విచ్చలవిడిగా రోడ్లపై అరిచే కుక్కలు, ఆడియో వినోద కార్యక్రమాలు డిజె సౌండ్లు శబ్దకాలుష్యానికి కారణమవుతున్నాయి. దీని వలన అధిక రక్తపోటు, కోపం, అధిక ఒత్తిళ్లకు లోనుకావడం వలన మనిషి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. శబ్దకాలుష్య నివారణకు కేంద్రపర్యావరణ మంత్రిత్వశాఖ 2002లో కాలుష్యచట్టంతెచ్చింది. ఈ చట్టంలోని సెక్షన్ 5(1) ప్రకారం లౌడ్ స్పీకర్లు ఉపయోగించే వారు తప్పనిసరిగా స్థానిక పోలీసు స్టేషన్‌లో లిఖితపూర్వకంగా అనుమతి తీసుకోవాలి. 5(2) సెక్షన్ ప్రకారం రాత్రి పది నుండి ఉదయం ఆరు గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించరాదు. సెక్షన్ 3(5) సెక్షన్ 6 ప్రకారం విద్యాసంస్థలు, ఆస్పత్రులు దేవాలయాలు, కోర్టులు, పార్కులను సైలెన్స్ జోన్‌గా గుర్తించడం జరిగింది. సైలెంట్ జోన్ అని బోర్డు కూడా ఏర్పాటు చేయాలి. డప్పులు కొట్టడం, బాణాసంచ కాల్చడం, హారన్ కొట్టడం పూర్తిగా నిషేధించబడింది. చట్టాలు, చుట్టలుగా చుట్టి భద్రత కొరకు లాకర్లో పెటినట్లుగానే ఉంది ప్రభుత్వం తీరు. అమలుకు నోచుకుంటే ఒట్టు. సైలెంట్ జోన్‌లో శబ్దాలు తిష్ట వేసుకున్నా, కోర్టు ముందు పోతరాజులు డప్పులతో చిందులు వేసినా అడిగే నాథుడే లేడు. ప్రభుత్వమే శబ్దకాలుష్యానికి కారణం అని కూడా చెప్పవచ్చు. కనురెప్పలు కాటేస్తే కాపెవ్వరు కంటికి అన్న చందంగా ఉంది. ఒక దిక్కు ఆర్థిక మాంద్యంతో ధరలు పెరిగి సగటు మనిషి బతకలేని పరిస్థితి ఉంటే మరో దిక్కు పాలకులు ప్రజాసంక్షేమం అంటూనే అధికారం చేజిక్కించుకొనుటకు ఒకరిపైఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నారు. వాహనాల అమ్మకాలకు కళ్లెంఎందుకు వేయలేకపోతున్నారు. శబ్దతరంగాలను నియంత్రించే చెట్లను నరకడం తప్ప వాటిని పెంచిపోషించే అక్షర జ్ఞానం ఉన్న మనుషులు మనలో ఎంత మంది? ఇంతకు శబ్దకాలుష్యాన్ని మట్టుపెట్టుటకు పరిశోధనలు జరుగుతున్నాయా! సనాతన సంప్రదాయాలకు యజ్ఞయాగాదులకు దేవాలయాలకు రాజకీయ సభలకు కోట్లు కుమ్మరించి ప్రజాధనం వృధా చేసే ప్రభుత్వం పంచభూతాలు మలినం కాకుండా శబ్ద తీవ్రత పెరగకుండా తీసుకున్న చర్యలు ఎక్కడ? ప్రజాస్వామ్యాన్ని పాలకులు ఖూనీ చేస్తున్నారు. ప్రజలుఓటును వజ్రాయుధంగా మలచి సద్వినియోగం చేసుకొంటున్నారు. నీతినిజాయితీ గల సమర్థవంతమైన నాయకుడికిమాత్రమే అధికారం కట్టబెట్టాలి. ప్రజల్లో చైతన్యం పొంగిపొర్లాలి. ఉద్యమాలు చేపట్టి కాలుష్యాన్ని తరిమికొట్టినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు స్వేచ్ఛాగాలులు పీల్చుకున్నట్లు. అప్పుడే సన్నాయి మేళాలతో వేడుకలు జరుపుకోవాలి. లేని ఎడల మనిషి బతికి బట్టకట్టే పరిస్థితిలేదు. శబ్ద తీవ్రత తగ్గించేలా ప్రజల జీవన శైలి మారాలి. చట్టాలు చేయలేని పనులు పౌరులు చేసి చూపెట్టాలి. ●

# గుంటూరు వార్త

## ప్రజా ఆరోగ్యానికి పర్యావరణానికి ప్లాస్టిక్ పెనుముప్పు

**గుంటూరు నగరపాలక సంస్థ, మార్చి 17, ప్రభాతవార్త :** ప్రజారోగ్యానికి, పర్యావరణానికి పెనువిఘాతం కలిగించే ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి అన్నారు. కమీషనర్ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థడిప్యూటీ కమీషనర్ వెంకటకృష్ణయ్య, ఎంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాష్, ప్రజారోగ్య అధికారులు శుక్రవారం జిన్నాటవర్ వద్దనున్న కుసుమ హరనాధ కళ్యాణమండపంలో హోల్‌సేల్ ప్లాస్టిక్ విక్రయ సంస్థల, మార్కెట్ వ్యాపారుల సంఘాల ప్రతినిధులతో గుంటూరు నగరంలో ప్లాస్టిక్



వినియోగం నిషేధంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్, ఎంహెచ్ఓ మాట్లాడుతూ 120మైక్రాన్లలోపు మందం కలిగిన ప్లాస్టిక్ కవర్ల వినియోగం, విక్రయాల నిషేధానికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ప్లాస్టిక్ ప్రమాదాన్ని గుర్తించే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ నిషేదంపై మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. స్వచ్ఛ ర్యాంకింగ్‌లో మంచి ర్యాంక్ సాధించాలంటే తప్పనిసరిగా సదరు సిటిలో ప్లాస్టిక్ బ్యాన్ అనేది పూర్తిస్థాయిలో అమలు జరగాలని తెలిపారు. ప్లాస్టిక్ ప్రమాదాన్ని గుర్తించి అనేక ప్రధాన దేవాలయాల్లో, షాపింగ్ మాల్స్‌లో ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా క్లాత్, జూట్ మరియు పేపర్ సంచులను అందుబాటులోనికి వచ్చాయన్నారు. రానున్న కాలంలో నగరంలో ప్లాస్టిక్ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా క్లీన్ గుంటూరు సాధనలో వ్యాపారస్తులు ప్రజలు పూర్తి సహకారం అందించాలని తెలియజేశారు. ప్రజల్లో అవగాహన కొరకు ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో శానిటరీ సూపర్‌వైజర్లు రాంబాబు, ఆనంద్‌కుమార్, ఆయుబ్‌ఖాన్, సోమశేఖర్, ఏకో భారత్ నుండి ప్రసన్నలక్ష్మి, ఆయా హోల్‌సేల్ వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖండాంతరాలు దాటిన తెలుగుపాట ఖ్యాతి

**గుంటూరు కల్చరల్, మార్చి 17, ప్రభాతవార్త:** తెలుగుపాట ఖ్యాతి ఖండాంతరాలు దాటిందని కళలకు ఎల్లలు లేవని నిరూపించబడిందని నాటు నాటు పాటకు ఆస్కార్ పురస్కారం రావడంతో మనస్సు ఉప్పొంగిపోతుందని, గుంటూరు గాయనీ గాయకులు, కళాకారులు ఆనందం వ్యక్తంచేస్తూ




మిఠాయిలు పంచుకుంటూ పండుగచేసుకున్నారు. సంస్థ కార్యాలయంలో పలువురు గాయనీ గాయకులు కళాకారులు పాల్గొని ప్రతిష్టాత్మక గౌరవం అందుకున్న ఆర్ఆర్ఆర్ టీమ్‌కి అభినందనలు తెలియజేశారు. వేడుకలను ప్రముఖ నాటక రచయిత, దర్శకుడు కావూరి సత్యనారాయణ ప్రారంభిస్తు ఆర్ఆర్ఆర్ చిత్రంలోని నాటు నాటు పాటకు బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో పురస్కారం లభించడం నిజంగానే చారిత్రాత్మక మన్నారు. సీనియర్ సిటిజన్స్ నాయకులు ఎన్. తిరుపతయ్య, మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్. మూర్తి గాయనీ గాయకులు పింగళి భాగ్యలక్ష్మి, రాజశేఖర్, సాయిబాబు, విజయశ్రీ, రామడుగు వేంకటేశ్వరశర్మ, మొగిలి, రత్నాజీ, తదితరులు నాటు నాటు పాటకు ఆస్కార్ రావడం పై హర్షం వ్యక్తంచేశారు.

## బాలల స్నేహపూర్వక గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

**పెదనందిపాడు, మార్చి 17, ప్రభాతవార్త :** గ్రామస్థాయి బాలల రక్షణ కమిటి గురించి మరియు బాలల హక్కుల గురించి పెదనందిపాడు విశ్రాంత ఉద్యోగుల భవనంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం ఉమెన్ అండ్ చైల్డ్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ మరియు సిఆర్ఏఎఫ్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగింది. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీస్ ఆధ్వర్యంలో గుంటూరు చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ క్రాఫ్ బాలల స్నేహపూర్వక



గ్రామాలుగా తీర్చిదిద్దడం గురించి మండల అధికారులు వీఆర్వో, మహిళా పోలీసులు, గ్రామ సెక్రటరీ, అంగన్‌వాడీ వర్కర్లకు ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ మ్యారేజి జరగడం వలన వచ్చే అనర్థాలు గురించి ఆదరణ మరియు రక్షణ కోల్పోయిన బాలలను గుర్తించడం స్థానిక సంస్థలు, బాలల పంచాయతీలు పెద్దల సహకారం బృందాలు రక్షణ యంత్రాంగాలతో కలసి పనిచేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ సుజాతదేవి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బి. విజయకుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జరీనా, భారతి, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 22నుంచి ఇసుజు ఐ-కేర్ సమ్మర్ క్యాంప్

**గుంటూరు విద్య, మార్చి 17, ప్రభాతవార్త :** ఇసుజు డి-మ్యాక్స్ పిక్-అప్స్, ఎస్‌యువీ ల శ్రేణి వాహనాల కొరకు ఇసుజు ఐ-కేర్ సమ్మర్ క్యాంప్‌ను నిర్వహించబోతోందని సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ వేసవిలో సమస్యారహితమైన డ్రైవింగ్ అనుభవం కొరకు ప్రివెంటివ్ మెయింటెనెన్స్ చెక్‌అప్స్ అందించాలనేది ఈ సర్వీస్ క్యాంప్ ఉద్దేశ్యంగా ఉందన్నారు. ఇసుజు కేర్ యొక్క ప్రయత్నంలో భాగంగా మార్చి 22నుంచి 29వరకు అన్ని ఇసుజు అధికృత డీలర్ సర్వీస్ అవుట్‌లెట్లలో సమ్మర్ క్యాంప్ నిర్వహించబడుతుందని తెలిపారు.

## 19న జిల్లా స్థాయి చదరంగం పోటీలు

**గుంటూరు స్పోర్ట్స్, మార్చి 17, ప్రభాతవార్త :**

గుంటూరు జిల్లాస్థాయి అండర్ 17 బాలబాలిక చదరంగం పోటీలు 19వ తేది ఉదయం 9గంటలకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న ద్వారకాకృష్ణ రెయిన్‌ట్రీ పార్కులో ప్రారంభమవుతాయని జిల్లా చదరంగం అసోసియేషన్ అద్యక్షుల రవీంద్రరాజు తెలిపారు. నైట్ కేజిల్ చెస్ అకాడమీ డైరెక్టర్ వైవికె చక్రవర్తి మాట్లాడుతూ 01.01.2006 తర్వాత పుట్టినవారు ఈపోటీల్లో పాల్గొనడానికి అర్హులని, ఈ పోటీల్లో విజయం సాధించిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికచేస్తారని తెలియజేశారు. మరిన్ని వివరాలకు టోర్నమెంట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం 7981664035లో సంప్రదించాలని కోరారు.

# గ్రామ గ్రామాన పర్యటిస్తూ.. సమస్యలు తెలుసుకుంటూ

**గ్రామోదయంకు శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్**

**వెల్దుర్తి, మార్చి 17 ప్రభాతవార్త:** అధికారులను వెంటబెట్టుకొని గ్రామ గ్రామాన తిరుగుతూ.. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ.. పరిష్కరించాలని ఆదేశిస్తూ ముందుకు సాగారు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్. జిల్లాలో వినూత్నంగా చేపట్టిన గ్రామోదయంకు శుక్రవారం ఆయన మండలంలోని గొట్టిపాళ్లలో శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమై సమస్యలపై అర్జీలను స్వీకరించారు. తక్షణమే అర్జీలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో పలువురు ఆరోగ్య సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులను అందించాలన్నారు. కిశోర బాలికలలో రక్తహీనత పరీక్షలు నిర్వహించాలన్నారు. రక్తహీనతపై బాలికల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ కాలనీలో కల్వర్టు సమస్యను పరిష్కరించాలన్నారు. గుండె, కంటి సమస్యలతో బాధపడే వారికి నరసరావుపేటలో ప్రతి సోమవారం ఉచితంగా వైద్య సేవలందిస్తారన్నారు. భూమిలేని వారికి ప్రభుత్వ నిబంధన మేరకు 40 రోజుల్లో పట్టాలు అందిస్తామన్నారు. జెర్రివాగు నీటి పథకం ద్వారా తాగునీరు అందడం లేదని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సమస్యను పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. మండలంలోని మరసపెంటకు చెందిన సుమారు వంద మంది గ్రామస్తులు కలెక్టర్‌ని కలిసి భూమికి సర్వే నిర్వహించి అందించాలని కోరారు. కృష్ణానది పరివాహక ప్రాంతమైన బంగారుపెంటలో పర్యటించి మత్స్యకారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నదిలో బోటులో ప్రయాణించారు. బంగారుపెంట, జెండాపెంట అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను పరిశీలించి తగు సూచనలు చేశారు. శిరిగిరిపాడులోని పీహెచ్‌సీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలేవైనా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అద్దెయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ప్రత్యేకాధికారి ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్

## అడ్మిషన్ల డైరెక్టర్‌గా డా॥అనిత

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి17, ప్రభాతవార్త:** వర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్‌గా జర్నలిజం విభాగాధిపతి డా॥జి. అనిత నియమితులయ్యారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు అనిత ఆ పదవిలో కొనసాగనున్నారు. ఇప్పటి వరకు డైరెక్టర్‌గా పనిచేసిన ఆచార్య బి. హరిబాబు ఒంగోలు యూనివర్సిటీకి ప్రారంభ రిజిస్ట్రార్‌గా నియమితులు కావడంతో ఆయనస్థానంలో అనితను నియమించారు. అనిత గతంలో పీజీ అండ్ ప్రొఫెషనల్ పరీక్షల కోఆర్డినేటర్‌గా విధులు



నిర్వహించారు. ఈమేరకు వీసి ఆచార్య పి. రాజశేఖర్ నియామకపత్రాన్ని అనితకు అందజేశారు. ఈ సందర్భంలో రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ కరుణ, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, సిడిఇ డైరెక్టర్ డా॥నాగరాజు, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మానవజీవితానికి దగ్గరగా మాథమాటిక్స్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి17, ప్రభాతవార్త:** మానవ జీవితానికి నిత్యం దగ్గరగా ఉండేది మాథమాటిక్స్ సబ్జెక్ట్ అని గుంటూరు జిల్లా కలెక్టర్ యం. వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. వర్సిటీలోని మాథమాటిక్స్ విభాగంలో "అడ్వాన్సెస్ ఇన్ మాథమాటికల్ సైన్సెస్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ " అనే అంశంపై రెండు రోజులు జాతీయ సదస్సు శుక్రవారం




జరిగింది. సదస్సుకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ మాథమాటిక్స్‌పై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. ప్రతీ విభాగం దీనికి అనుసందానంగా ఉంటుందని పేర్కొన్నారు. గౌరవ అతిధిగా పాల్గొన్న వీసి ఆచార్య పి. రాజశేఖర్ మాట్లాడుతూ మాథమాటిక్స్ విభాగం ఇతర విభాగాలకు మూలమన్నారు. సదస్సులో చర్చించిన అంశాలు పరిశోధకులకు వారి పరిశోధనలకు దోహపడతాయన్నారు. సదస్సు డైరెక్టర్ ఆచార్య బి. సత్యన్నారాయణ మాట్లాడుతూ రెండు రోజుల సతస్సు నిర్వహిహణకు అవకాశం కల్పించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపి సదస్సు ఉద్దేశాలను వివరించారు. సదస్సులో రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య గంగాధరరావు, మాథమాటిక్స్ విభాగాధిపతి ఆచార్య శ్రీనివాసరావు, ఆచార్య ఎస్. శ్రీనాధ్, అధ్యాపకులు డా॥అమరేంద్రబాబు, డా॥శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌విఆర్‌జేసి ఇంజనీరింగ్ కళాశాలకు బెస్ట్ ఐఈటిఈ అవార్డు

**గుంటూరు విద్య, మార్చి 17, ప్రభాతవార్త :**

ఆర్‌విఆర్‌జేసి ఇంజనీరింగ్ కళాశాలకు 2022 వార్షిక సంవత్సరానికి ది ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ విజయవాడ చాప్టర్ నుండి కళాశాలలో ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగానికి బెస్ట్ ఐఈటిఈ స్టూడెంట్ చాప్టర్ అవార్డు లభించడం ఆనందదాయమని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ కళాశాల ఈసి విభాగ అధ్యాపక బృందాన్ని అభినందించారు. మారుతునన టెక్నాలజీ ని అందిపుచ్చుకొంటూ పరిశోధనల్లో విజయాలు సాధించడం ద్వారానే తమ కళాశాల మంచి ఫలితాలు సాధించుకోగలుగుతుందని కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. గత 25సంవత్సరాల నుండి తమ కళాశాల విద్యార్ధులు ఐఈటిఈ స్టూడెంట్ చాప్టర్ ద్వారా ఈసీఈ విభాగ విద్యార్థులు తమ విజ్ఞానాన్ని సాంకేతిక నైపుణ్యతను పెంపొందించుకొంటూ తమ ప్రతిభను కనబరుస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ ఆర్ అండ్ డి డాక్టర్ కె. రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్. వి. శ్రీనివాసరావు అధ్యాపక బృందాన్ని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ టి. రంగబాబు, ఐఈటిఈ కళాశాల చాప్టర్ కోఆర్డినేటర్ పి. శివప్రసాద్ పాల్గొన్నారు.

## అమ్మ శతజయంతి సందేశ సభ

**గుంటూరు కల్చరల్, మార్చి 17, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై శ్రీ విశ్వజననీ పరిషత్ ట్రస్ట్, జిల్లెళ్ళమూడి, మధురభారతీ ఆచార్య మల్లాప్రగఢ శ్రీమన్నారాయణమూర్తి నిర్వహణలో అమ్మ శతజయంతి సందేశ సభ శనివారం సాయంత్రం 5గంటలకు చార్టర్డ్ అకౌంటెంట్ వడ్లమాని రవి సౌజన్యంతో నాట్యాచార్యులు ఎస్. కె. ఖలీల్ బృందంచే నృత్య కార్యక్రమంతో ప్రారంభమవుతుందని సభా కార్యక్రమాలో అనేకమంది అధికారులు, పండితులు, వ్యాపారవేత్తలు పాల్గొని విజయవంతం చేస్తారని ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మ పరిరక్షణ సమితి దర్శనపు శ్రీనివాస్, జిల్లెళ్ళమూడి కమిటీ సభ్యులు జె. సుబ్రహ్మణ్యం, పి. హైమానంద, యు. విజయేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సమాజ హితం-వర్సిటీ అభిమతం

**- వీసి ఆచార్య రాజశేఖర్ వెల్లడి - వర్సిటీలో ముగిసిన అకడమిక్ ఎగ్జిబిషన్**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి17, ప్రభాతవార్త:** సమాజ హితం కోరే యూనివర్సిటీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ముందువరుసలో ఉంటుందని వీసి ఆచార్య పి. రాజశేఖర్ స్పష్టంచేశారు. వర్సిటీలో మూడురోజులుగా జరుగుతున్న అకడమిక్ ఎగ్జిబిషన్ శుక్రవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీసి ఉత్తమ ప్రదర్శనలు






ఏర్పాటుచేసిన విభాగాలకు ట్రోఫీలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతే దేశ బవిత అని రానున్న రోజుల్లో దేశ ఔన్నత్యాన్ని చాటేలా యువత పరిశోధనలు, నూతన ఆవిష్కరణలవైపు నడవాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలు మెరుగుకు ఇటువంటి ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. లక్ష్యం మంచిదైతే దాని ఫలితాలు కూడా ఉన్నతంగా ఉంటాయని సూచించారు. సమాజం అభివృద్ధిలో యూనివర్సిటీ తనవంతు సహకారం అందజేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న హైద్రాబాద్‌లోని డిఆర్‌డిఎల్ డైరెక్టర్ డా॥. జి.ఎ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. భవిష్యత్‌కు బంగారుబాటలు వేసుకునేందుకు ఇటువంటి ఎగ్జిబిషన్‌లు దోహదపడతాయన్నారు. అనంతరం సిడిసి డీన్, ఎగ్జిబిషన్ కన్వీనర్ ఆచార్య కె. మదుబాబు, రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణలు విజేతలకు బహుమతులు అందజేశారు.

# ప్రపంచ దేశాల చూపు మన వైపే

**పొన్నూరు, మార్చి 16, ప్రభాతవార్త:** ప్రస్తుతం ప్రపంచదేశాల చూపు మొత్తం మన దేశం వైపే ఉందని షిబ్‌పూర్‌లోని ఐఐఈఎస్‌టీ డైరెక్టర్ ప్రొఫెసర్ పార్థసారథి చక్రబర్తి అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ జాతీయస్థాయి

వారంతా విద్యార్థులు....నాలుగు గోడల మధ్య పాఠాలకు పరిమితమయ్యేవారు. కానీ వీరు వాటికే పరిమితం కాలేదు. సమాజంలోని సమస్యలు, బాధలే వారికి ఇతి వృత్తాలయ్యాయి. దేశ రక్షణ నుంచి స్థానిక సుపరిపాలన వరకు ఆయా అంశాలను స్పృశించారు. వాటికి నమూనాల రూపంలో జీవం పోశారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటలో శుక్రవారం నుంచి రెండు రోజులపాటు ఏర్పాటు చేసిన జాతీయస్థాయి సృజనాంకుర-2023 వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు చేసిన సృజనాత్మకతతో కూడిన నమూనాలు ఎంతగానో ఆకుట్టుకున్నాయి. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ వైజ్ఞానిక కార్యక్రమానికి దేశంలోని వివిధ రాష్ట్రాల ఉంచి తరలివచ్చిన విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజ్ఞాన్స్ సృజనాంకుర-2023ను వీక్షించారు.

సృజనాంకుర-2023 కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డైరెక్టర్ పార్థసారథి చక్రబర్తి మాట్లాడుతూ ఒక్క మనదేశంలోనే మానవత్వం ఎక్కువగా ఉందన్నారు. కరోనా సమయంలో మన దేశం మన ప్రజలను కాపాడుకుంటూ...ఇతర దేశాలకు కూడా సహాయం అందించి మానవత్వాన్ని చాటుకుందన్నారు. విద్యార్థులు నాలెడ్జ్‌ను ఒకరికొకరు పంచుకుంటేనే కొత్త కొత్త ఐడియాలు పుట్టుకు వచ్చే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు నిరంతరం పరిశోధనలపై దృష్టి సారించాలన్నారు. సరికొత్త ఇన్నోవేషన్స్‌ను సృష్టించే విద్యార్థులు వాటిపై పేటెంట్స్‌ను పొందడం వల్ల దేశ ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు.

**ఐడియా మీ జీవితాన్ని మార్చేస్తుంది: ఎపి ప్రభుత్వ అడ్వయిజర్**

విద్యార్థులు ఒక్క ఐడియాతో మీ జీవితాన్ని మార్చేసుకోవచ్చని విజ్ఞాన్స్ సృజనాంకుర-2కే23కార్యక్రమాన్ని గౌరవ అతిథిగా హాజరైన ఏపి ప్రభుత్వ ఐ అండ్ పీ అడ్వైజర్ రాజీవ్ వైఎస్సార్ అన్నారు. దేశంలో ఎన్నో సమస్యలున్నాయని..వాటిలో ఒక్క సమస్యకు సృజనాత్మకతతో కూడిన పరిష్కారం కనుగొన్నట్లయితే జీవితంలో స్థిరపడిపోవచ్చన్నారు. విద్యార్థులకు తపన ఉంటే ఏదైనా సాధించొచ్చునని పేర్కొన్నారు.

**ఆలోచనలు ప్రపంచాన్ని శాసిస్తాయి: విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్**

విద్యార్థులు సరికొత్త ఆలోచనలు, క్రియేటివిటీతో ప్రపంచాన్ని శాసించొచ్చని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పేర్కొన్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకొని ఎప్పటికప్పుడు వినూత్నతను చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువత వినూత్న ప్రయోగాలతో ప్రపంచస్థాయి శాస్త్రవేత్తలుగా మారాలని ఆకాంక్షించారు. ఆలోచనలు ఆచరణలో ఉంచి ప్రయోగాలుగా మార్చి విజయాలను సాధించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో ఎవరైతే ప్రాజెక్టులను రూపొందిస్తారో వాళ్ళలో లైఫ్ స్కిల్స్ బాగా ఇంప్రూవ్ అవడంతో పాటు లీడర్స్‌గా ఎదుగుతారని చెప్పారు.

**20వేల మంది విద్యార్థుల హాజరు:**

జాతీయస్థాయి సాంకేతిక నమూనాల ప్రదర్శన సాంకేతిక అంశాలపై పోటీలకు సంబంధించిన సృజనాంకుర-2023కార్య క్రమంలో దేశం వ్యాప్తంగా పలు కళాశాలలు, యూనివర్సిటీల నుంచి 20వేల మందికిపైగా విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్ నిరుల, లారా ఇంజనీరింగ్ కళాశాలలు, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలు భాగస్వామ్యం వహించాయి. జిల్లా వ్యాప్తంగా పలు కళాశాలలకు చెందిన వేలాది మంది విద్యార్థులు సాంకేతిక నమూనాలను తిలకించేందుకు వచ్చారు.



జాతీయస్థాయి సృజనాంకుర-2కే23ని ప్రారంభిస్తున్న అతిథులు

**9 కేటగిరీల్లో పోటీలు ప్రారంభం:**

విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి సృజనాంకురలో మొత్తం 9కేటగిరీల్లో పోటీలను ప్రారంభించారు. ఆటోమేషన్, ఇన్ఫ్రా ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, కెమికల్ టెక్నాలజీ, కంప్యూటర్ అప్లికేషన్స్, ఫార్మా అండ్ లైఫ్ సెన్సెస్, ఎలక్ట్రానిక్స్, మేనేజ్‌మెంట్ స్టడీస్, బేసిక్ సైన్స్ కేటగిరీల్లో పోటీలు నిర్వహించారు. వీటిలో ప్రాజెక్టు ఎక్స్‌పో, టెక్నికల్ పోస్టర్ ప్రజంటేషన్, హ్యాకథాన్, ఐడియాథాన్‌కు సంబంధించిన విభాగాల్లో కూడా పోటీలు ప్రారంభించారు.

కార్యక్రమంలో వీసి డాక్టర్ పి. నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, విజ్ఞాన్స్ లారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఫణీంద్రకుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసబాబు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంధ్రుల మదిలో చిరస్మరణీయులు పొట్టి శ్రీరాములు

**గుంటూరు కల్చరల్, మార్చి 17, ప్రభాతవార్త :** తెలుగువారందరికీ స్వరాష్ట్రం ఏర్పాటుకోసం ప్రాణాలు త్యాగం చేసిన శ్రీరాములు గొప్ప త్యాగపురుషుడని. సత్యాన్వేషి అని, ఆంధ్రుల మదిలో చిరస్మరణీయులని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు. కార్య క్రమంలో విద్యావేత్త ఆర్. వి. సింగరయ్య, మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంకోసం తనను తాను త్యాగం చేసుకున్న అమరజీవిగానే ఆయన తెలుసని నిజానికి పొట్టి శ్రీరాములు ధీరోదాత్త ఆత్మత్యాగం కారణంగా తమిళులు, కన్నడిగులు, మళయాళీలు , గుజరాతీలో, మహారాష్ట్రీయులు, తదితరులు మాతృభాషలకోసం ప్రత్యేక రాష్ట్రాలు ఏర్పరచుకోగలిగారన్నారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మట్లాడుతూ 1937నుంచి తెలుగు ప్రాంతాల్లో హరిజనోద్ధరణ, హరిజనుల దేవాలయ ప్రవేశం , ఖాది ప్రచారం, పాకీపని సమస్యలు తీర్చటం, బిక్షువుల సమస్యలు తీర్చడం ఎన్నో కార్యక్రమాలను శ్రీరాములు నిర్వహించారు. కార్యక్రమంలో పి. ఎస్. మూర్తి, ఎ. హరి, మురళీకృష్ణ తదితరులు ప్రసంగించారు.

# సిపిఆర్ విధానం పట్ల పూర్తి అవగాహన పెంచుకోవాలి



**తెనాలి, మార్చి 17, ప్రభాత వార్త :** కార్డియోపల్మనరీ రిసస్‌టేషన్ పట్ల విద్యార్థులు పూర్తి అవగాహన పెంపొందించుకోవడం ద్వారా అనుకోని పరిస్థితుల్లో గుండెపోటు వచ్చిన వ్యక్తులను సిపిఆర్ విధానం ద్వారా రక్షించే అవకాశాన్ని ఎక్కువ శాతం ఉంటుందని డాక్టర్ పవని ప్రియాంక పేర్కొన్నారు. స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో శుక్రవారం సిపిఆర్ అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సునుద్దేశించి డాక్టర్ పవనిప్రియాంక మాట్లాడుతూ అకస్మాత్తుగా ఎవరైనా గుండెపోటుకు గురైతే సిపిఆర్ విధానం పట్ల అవగాహన ఉన్న వారు ఆగిన గుండెను తిరిగి పని చేసేలా అవకాశం ఉంటుందని అన్నారు. వివిధ రకాల ఆకస్మిక అనారోగ్య సమస్యలకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తల గురించి డాక్టర్ పవని ప్రియాంక డిగ్రీ విద్యార్థులకు వివరించారు. ఈ అవగాహన సదస్సులో మైత్రి సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్ వైద్య నిపుణులు ఆలపాటి కృష్ణ సందీప్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెనాలి శాఖ ప్రధాన కార్యదర్శి యు.భానుమతి, జానీబాషా, పి.ప్రశాంత్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుడు కొండమూరి వర్మకు ఎన్టీఆర్ పురస్కారం



**తెనాలి, మార్చి 17, ప్రభాత వార్త :** శకపురుషుడు శత జయంతి మహోత్సవాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో స్థానిక పెమ్మసాని థియేటర్‌లో ఎన్టీఆర్ నటించిన దనమా దైవమా చిత్రాన్ని శుక్రవారం ప్రదర్శించారు. పూర్తి సందేశాత్మక చిత్రం కావడంతో అభిమానులు చిత్రం చూసేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. శత జయంతి సత్కారాల వరుసలో భాగంగా ప్రముఖ సాంఘీక నాటక కళాకారుడు, రచయిత, కొండమూడి వర్మను ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించారు. పార్టీ లీగల్ సెల్ సభ్యులు అబ్దుల్ ఆరిఫ్, అప్పల కిషోర్, ఆర్‌వియస్ ప్రదీప్‌కుమార్, టి.కొండయ్య, మట్లపూడి సైమన్, పి.రాజగోపాల్, శ్రీనాయక్, ఇస్రాయేల్, పాల్ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఈదర శ్రీనివాసరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు, ముళ్ళపూడి వెంకట్, నల్లూరి శ్రీనివాస్, కొండమూడి రమేష్, తెనాలి రవికుమార్, కారుమంచి ప్రతాప్, అలపర్తి శామ్యూల్, రావూరి భార్గవ్, గంగరాజు జైచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో జనసేన వీరాభిమాని దుర్మరణం



**తెనాలి, మార్చి 17, ప్రభాత వార్త :** తెనాలి గుంటూరు రహదారిలో సంగంజాగర్లమూడి వంతెన వద్ద రెండు బైకులను లైలాండ్ టిప్పర్‌ఢీకొన్న ప్రమాదంలో సంగంజాగర్లమూడి గ్రామానికి చెందిన నిమ్మిశెట్టి లక్ష్మీనారాయణ (20)సంఘటనా స్థలంలో మృత్యువాత పడ్డారు. మరో వ్యక్తికి గాయాలు కావడంతో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. శుక్రవారం ఉదయం చోటు చేసుకున్న ఈ దుర్ఘటనలో మృత్యువడికి చేరిన లక్ష్మీనారాయణ జనసేన పార్టీ వీరాభిమాని, వృత్తిరీత్యా పాలవ్యాన్ క్లీనర్‌గా పని చేస్తున్న లక్ష్మీనారాయణ విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్న సమయంలో అదుపుతప్పిన లారీ వంతెన వద్ద ఢీ కొట్టింది. ఈ దుర్ఘటన పట్ల జనసేన పార్టీ పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తీవ్రదిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. లక్ష్మీనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఇదిలా ఉండగా టిప్పర్ డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్లే ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు చెబుతున్నారు. వాహనాలను ఢీకొన్న టిప్పర్ వంతెనను ఢీ కొని మధ్యలో నిలిచిపోయింది.

# రైతులు తప్పనిసరిగా ఈ క్రాఫ్ బుకింగ్ చేయించుకోవాలి



**కొల్లిపర,మార్చి 17 ప్రభాతవార్త:** ఈ క్రాఫ్ బుకింగ్ చేయించుకోకపోతే రైతులు అనేక రకాలుగా నష్టపోతారని ఏడిఏ వెంకట్రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చివలూరు రైతు భరోసా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ క్రాఫ్ బుకింగ్ చేయించుకున్న రైతులకు పెట్టుబడి రాయితీ,పంటల భీమా సున్నా వడ్డీ,పంట రుణాలు,పంట కొనుగోలు వంటి ఇన్‌పుట్ సబ్సిడీ వర్తిస్తుందన్నారు.అనంతరం వ్యవసాయాధికారులు ఈ క్రాప్ బుకింగ్ చేసిన రైతుల వివరాలు తెలియజేసారు.సమావేశంలో సర్పంచ్ బొంతు వేణుగోపాలరెడ్డి,వ్యవసాయ విస్తరణాధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 19 న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ



**కొల్లిపర,మార్చి 17 ప్రభాతవార్త:** కొల్లిపరలో ఈ నెల 19 న జరగనున్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేత్కర్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీలు పాల్గొనాలని వైఎస్సార్ సిపీ కౌన్సిలర్లు గెడ్డేటి సురేంద్ర,గెడ్డేటి జాన్సిరాణి పిలుపునిచ్చారు.కాంస్య విగ్రహావిష్కరణ నేపథ్యంలో అంబేత్కర్ యువజన సమాఖ్య అద్వర్యంలో రూపొందించిన కదలిరా అంబేత్కర్ వారసుడా పాట సీడీని శుక్రవారం కొల్లిపరలో ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 వ తేదీ సాయంత్రం 4 గంటలకు తెనాలి వివిఎస్ఆర్ కళాశాల నుంచి కొల్లిపర వరకు భారీ ర్యాలీ ఏర్పాటు చేసినట్టు చెప్పారు.కాంస్య విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా తమిళనాడుకు చెందిన విసికె పార్టీ జాతీయ అద్యక్షులు,పార్లమెంట్ సభ్యులు తిరుమావళవన్,బహుజన ప్రముఖులు హాజరవుతారని వివరించారు.రాజకీయాలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని బహుజనుల సత్తాను చాటాలని కోరారు.కార్యక్రమంలో వైఎస్సార్ సిపి రాష్ట్ర ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ మన్నవ ప్రభాకర్,పిల్లి గంగాధర్,ఆరే శేఖర్,మండ్రు రాజు,కంచర్ల అమృతరాజు,కంచర్ల విజయభాస్కర్,బేతాళ భూషణం,నక్కా సంసోన్,ఉన్నవ నాని,కనపర్తి అనిల్,సౌపాటి కిరణ్,అక్కిదాసు కిరణ్‌కుమార్,అంబేత్కర్ యువజన సమాఖ్య సభ్యులు దళిత నాయకులు పాల్గొన్నారు.

# మెడిసిన్ చదువుతున్న విద్యార్థినులకు ఈపీఎఫ్ స్టాఫ్ క్లబ్ ఆర్థిక సాయం

**గుంటూరు, మార్చి 17, ప్రభాతవార్త :** స్థానిక కృష్ణనగర్‌లోని ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, ఈపీఎఫ్ స్టాఫ్ రిక్రియేషన్ క్లబ్ వార్షిక దినోత్సవాని ్న శుక్రవారం ఘనంగా నిర్వహించారు.వార్షికోత్సవ వేడుకలకు వైస్ ప్రెసిడెంట్ సమ్మయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రీజనల్ ఫిఎఫ్ కమీషనర్ రాజేశ్వర్ రాజేష్ హాజరై తల్లిదండ్రులు లేని మెడిసిన్ చదువుచున్న దాసరి శ్రీవిద్య,మెర్సీగ్లోరీ అనే విద్యార్థినులకు ఒకొ ్కరికి రూ.12000ల చొప ్న ఆర్థిక సాయాన్ని అందజేశారు.అనంతరం సిబ్బంది సాంస ృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.ఆర్థిక సాయాన్ని అందుకున్న విద్యార్థినులు ఈపిఎఫ్ అధికారులకు,సిబ ్బందికి దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈపిఎఫ్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.వార్షిక వేడుకలను క్లబ్ జనరల్ సెక్రటరీ అంబడిపూడి శంకరరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.




# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరిక్షలు జరిగే విధంగా పటిష్ట బందోబస్తు



**బాపట్ల.మార్చి17,ప్రభాతవార్త :** ప్రశాంత వాతావరణంలో ఇంటర్‌మీడియట్ పరిక్షలు జరిగే విధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.పట్టణంలోని బాపట్ల జూనియర్ కళాశాల,సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల,చైతన్య జూనియర్ కళాశాలలోని ఇంటర్ పరిక్షా కేంద్రానలు జిల్లా ఎస్పీ శుక్రవారం అకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ పరిక్షా కేంద్రాల పరిసరాల్లో బయట వ్యక్తులు అనుమానస్పద వ్యక్తులు ఉండకూడదన్నారు. అన్ని పరిక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 సిఆర్‌పిసి అమలులో ఉన్నందున ఎవరూ గుంపులుగా ఉండకూడదన్నారు. తగిన ఎస్కార్ట్ తో ప్రశ్నపత్రాల తరలింపు సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యాలని అధికారులను అదేశించారు. పరిక్షా కేంద్రాలలో ప్రవేశించే విద్యార్థులు,ఇన్విజిలేటర్‌లను ఇతర సిబ్బందిని తరువుగా తనీఖీ చేసి మొబైల్ ఫోన్‌లు,స్మార్ట్ వాచ్‌లు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులకు వారికి కేటాయించిన విదులలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో మొత్తం 34 పరీక్షా కేంద్రాలలో సుమారు 10వేల మంది విద్యార్థులు పరిక్షలు రాస్తున్నారన్నారు. పరిక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి అసౌక్యం కల్గకుండా జిల్లాలోని అన్ని పరిక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పరిక్షా కేంద్రాల చుట్టూ ఉన్న పరిసరాలను తీసుకున్న భద్రతా చర్యలు,పరిక్షలు జరుగుతున్న తీరును పరిశీలించామన్నారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపర్నిడెంట్స్,ఇతర అధికారులు అనుసరించవలసిన నిబంధనలపై పలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ ఎ.శ్రీనివాస్,బాపట్ల టౌన్ ఇన్స్‌పెక్టర్ పి.కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు జీతాలు పొందటం హక్కు జీతాలు ఇవ్వడం ప్రభుత్వం భాధ్యత



**బాపట్ల.మార్చి17,ప్రభాతవార్త :** ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామా లేదా అని ఒక భాధ్యతలో ఉన్న మంత్రి బొత్స నారాయణ వాఖ్యానించటం చాలా శోచనీయమని ఎపిజెఎసి అమరావతి రాష్ట్ర ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. ఎపిజెఎసి అమరావతి ఉద్యమ కార్యాచరణలో భాగంగా శుక్రవారం బాపట్ల కలెక్టర్ కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎపిజెఎసి అమరావతి రా ష్ట్ర ఛైర్మన్ బొప్పరాజుముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదినజీతాలు పొందటం ఉద్యోగుల హక్కు అని ఇవ్వడం ప్రభుత్వ భాధ్యత అని అన్నారు. ఈ భాత్యతను ప్రభుత్వం సక్రమంగా నిర్వహించకపోగా ఇటువంటి వాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తునా ్నమన్నారు.ఉద్యోగుల పెండింగ్ డిఎ,పిఆర్‌సి,ఇతర పెండి ంగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. సిఎం ఇచ్చిన హామీని అమలు చేసి సిపిఎస్ పెన్షన్ పథకంను రద్దు చేసి రాష్ట్ర ఉద్యోగులందరికి ఒపిఎస్ పెన్షన్ పథకాన్ని అమలుచేయాలన్నారు.ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్‌లోని మొత్తాలను ప్రభుత్వం మాకు సకాలంలో ఎందుకు చెల్లించదు అనని ప్రశ్నించారు. భద్రత ఉంటుందని ప్రభుత్వం వద్ద చాటుక్కు డబ్బుల్ని కూడా మాకు ఇవ్వకుండా నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాలుగవతి ఉద్యోగుల సంఘం రా ష్ట్ర అధ్యక్షులు ఎస్ మల్లేశ్వరరావు,విఆర్‌వో అసోసియేషన్ రా ష్ట్ర కార్యదర్శి ఆర్ సాంబశివరావు,ఎపిజెఎసి జిల్లా ఛైర్మన్ రాజా రమేష్ మోహన్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ సరేష్‌బాబు,జిల్లా కోశాధికారి. బి ఒంకార్,జిల్లా ప్రచార కార్యదర్శి డి.అర్జున్,కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు షేక్ మహబూబ్‌భాషా,కలెక్టర్ యూనిట్ సెక్రటరీ ఆర్ సమంత్,జిల్లా సహాధక్షులు విజయ్‌కుమార్,మహిళా విభాగం నాయకురాలు యమ్ మాధూరి,అర్చన,ఇతర కార్యవర్గ సభ్యులు ఏ శివరామకృష్ణ, .జి సాయి ,పి శ్రీలక్ష్మి, డి.శ్రీనివాసరావు,పి.సురేష్‌బాబు,డ.వెంకటేశ్వరరావు,రాజిమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తిపన్ను చెల్లింపు వడ్డీ మాఫీ అవకాశం వినియోగించుకోండి

## మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు



**తెనాలి, మార్చి 17, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం పురపాలక సంఘాల పరిధిలో ఆస్తి పన్ను, ఖాళీ స్థలముల పన్నుపై వస్తుతం ఉన్న వడ్డీ మొత్తాన్ని మాఫీ చేస్తూ జీవో విడుదల చేసిందని ఈనెల 31లోగా ఆస్తిపన్ను బకాయి దారులు వడ్డీ మాఫీ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆస్తి పన్ను చెల్లించాలని మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు గ్రామ సచివాలయాల బాధ్యులకు సూచించారు. శుక్రవారం సచివాలయ అడ్మిన్ సెక్రటరీలు, ఇతర సిబ్బందికి ఆస్తి పన్ను, వడ్డీ మాఫీ విషయంపై పలు సూచనలు చేస్తూ సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్ళి వడ్డీ మాఫీ విషయాన్ని తెలియజేసి ఆస్తి పన్ను బకాయిల వసూళ్ళ విషయంలో శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన ఆస్తిపన్ను వడ్డీ బకాయి ఉత్తర్వులను ప్రజలకు చేరవేయడంలో వాలంటీర్లందరూ తమ క్లస్టర్‌లో ఉన్న బకాయిదారులకు స్వయంగా వెళ్ళి విషయం తెలియజేయాలని సూచించారు. ఆస్తి పన్నులు, ఖాళీ స్థలముల పన్నులు, పాత బకాయిలను వడ్డీ మాఫీలో చెల్లించుకునేందుకు పురపాలక సంఘ కార్యాలయంలో నిర్ధేశించిన కౌంటర్‌లో సెలవు దినాల్లో కూడా తమ సేవలు ఉంటాయని తెలియజేశారు.

# నాణ్యతాలోపంతో ఒరిగిన ట్రాన్స్‌ఫార్మర్

## - విద్యుత్ లేక అల్లాడిన ప్రజానీకం



**పొన్నూరు, మార్చి 16,ప్రభాతవార్త:** విద్యుత్‌శాఖాధికారులు చేపట్టే మరమ్మత్తు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే విద్యుత్ సరఫరాలో అడపాదడపా అంతరాయం ఏర్పడుతుందని పలువురు పట్టణ పౌరులు వాపోతున్నారు. స్థానిక సాక్షి శ్రీ భావనారాయణస్వామిదేవాలయం, ఎఎస్‌ఎం కళాశాల సమీపంలో రోడ్డుపక్కన వున్న కాలువలో గతంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డుపై ఏర్పాటు చేయడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం తెలుసుకొన్న స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కాలువలో, రోడ్డుపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను భావనారాయణస్వామి దేవాలయంలోని గోడ పక్కకు మార్చే విధంగా విద్యుత్ శాఖాధికారులకు సూచనలు చేశారు. దీంతో ఇంకేముంది ఎమ్మెల్యే ఆదేశంతో హడావిడిగా దేవాలయం స్థలంలోకి మార్చేశారు. దీంతో ప్రజలంతా ఎమ్మెల్యే తీసుకొన్న చొరను కొనియాడారు. ఎన్నో ఏళ్ళ నుంచి రోడ్డుపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను గత ఎమ్మెల్యే తీయించలేకపోయారు...ప్రసుత్తం కిలారి వెంకట రోశయ్య రోడ్డుపై ఉన్నదాన్ని తొలగించి ప్రజోపయోగమైన పని చేశారని చెప్పుకొన్నారు. అయితే అంత వరకు బాగానే ఉంది. ఉన్నట్టుండి శుక్రవారం వేకువజామున ఒక్కసారిగా వచ్చిన గాలి, వానకు ట్రాన్స్‌ఫార్మర్ ఒరిగి పక్కనే ఉన్న ప్రహరీ గోడపైకి వాలింది. దీంతో విద్యుత్ వైర్లు ఒకదానికొకటి రాసుకొని విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్దరించేందుకు శుక్రవారం మధ్యాహ్నం దాక సమయం పట్టింది. దీంతో ప్రజానీకం విద్యుత్‌శాఖాధికారులు చేపట్టే మరమ్మత్తు పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వకుండా తూతూ మంత్రంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం వల్లే ఈ విధంగా జరిగిందని ప్రజలు చెప్పుకొచ్చారు. ఇకనైనా విద్యుత్‌శాఖాధికారులు నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని ప్రజానీకం కోరుతున్నారు.

# 20న అంగన్‌వాడీల ధర్నా



**పొన్నూరు, మార్చి 16,ప్రభాతవార్త:** అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీన అంగన్‌వాడీ కేంద్రాలను మూసేసి విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున అంగన్‌వాడీలు తరలి రావాలని అంగన్‌వాడీ అధ్యక్షురాలు ఎంవి సుకన్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 20వ తేదీ ధర్నా సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేయని, ఈ విషయాన్ని ఐసిడియస్ ప్రాజెక్టు సిడీపిఓ ఎస్.వెంకటరమణకువినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకొనే క్రమంలో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు గౌరవాధ్యక్షుడు నిమ్మకూరి రమేష్‌బాబు తెలిపారు. వినతిప్రతం అందజేసినవారిలో ప్రాజెక్టు అధ్యక్షురాలు పిడి విజయలక్ష్మి, సిఐటియు సభ్యులు జి.విజయ్‌కుమారి, డి.పద్మజ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా ఆకుల



**పొన్నూరు, మార్చి 16,ప్రభాతవార్త:** పొన్నూరు వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా ఆకుల వెంకటేశ్వరరావును నియమిస్తూ మార్కెటింగ్‌శాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పొన్నూరు వ్యవసాయ మార్కెట్‌యార్డు సుమారు ఒక సంవత్సరం నుంచి ఖాళీ ఉండడంతో ఈ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య యార్డుకు సముచితమైన వ్యక్తిని నియమించేందుకు కసరత్తు చేశారు. అందులో భాగంగా ఛైర్మన్‌గా ఆకుల వెంకటేశ్వరరావుతో పాటు మరికొంత మంది డైరెక్టర్లను నియమిస్తూ మార్కెటింగ్‌శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఉపాధ్యక్షురాలుగా గూడవల్లి పద్మావతి, యార్డు డైరెక్టర్లుగా మల్లెల రాజు, బందెల ఉదయ్‌శంకర్, కొల్లేరు దుర్గాసాయి, తట్టా సుబ్రహ్మణ్యం, మూల్పూరి యమున, మోపర్తి ప్రసన్నకుమారి, ఈగా వెంకటరత్నం, కొంకి రామారావు, గొల్ల రాణిమ్మ, పఠాన్ అలీబాషా, సౌపాటి విజయకుమారి, అక్బర్ వలిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటి ఒక సంవత్సర కాలం పదవుల్లో కొనసాగే విధంగా ఉత్తర్వుల్లో పేర్కొంది.

**అంకితభావంతో పనిచేస్తేనే పదవులు: ఆకుల వెంకటేశ్వరరావు**

అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుంది. అందుకు నిదర్శనం తన నియామకమే. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పార్టీని స్థాపించిన నాటి నుంచి పార్టీ పటిష్టతకు అంకితభావంతో పనిచేశామన్నారు. తమ సేవలను గుర్తించి వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా నియమించిందన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఎమ్మెల్యేగా గెలుపొందాక పార్టీకి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తున్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్యకు పార్టీ టిక్కెట్ ఇవ్వడం ద్వారానే పొన్నూరులో పార్టీ పతాకం రెపరెపలాడిందన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో అత్యధికశాతం కాపు సామాజిక వర్గానికి చెందినవారున్నారన్నారు. గతంలో ఏ పార్టీ కాపులకు టిక్కెట్ ఇవ్వలేదని, జగన్మోహనరెడ్డి మాత్రమే సముచిత స్థానాన్నిచ్చి పొన్నూరులో పార్టీ గెలుపుకు పునాది వేశారన్నారు. రాబోయే రోజుల్లో కూడా కిలారి వెంకట రోశయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఎమ్మెల్యే కిలారి నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. తనకు పదవి ఇచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి, పార్టీకి మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేస్తానని ఆకుల స్పష్టం చేశారు.

# పొన్నూరు వ్యక్తికి జిల్లా యూనిట్‌లో స్థానం

**పొన్నూరు, మార్చి 16,ప్రభాతవార్త:** స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా యూనిట్ ఉపాధ్యక్షుడిగా పొన్నూరు పట్టణానికి చెందిన సక్కుర్తి ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. శుక్రవారం జరిగిన 56వ యానువల్



కాన్ఫరెన్స్‌లో సకుర్తిని ఉపాధ్యక్షుడిగా ఎన్నుకొంటూ జిల్లా యూనిట్ కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. సక్కుర్తి ప్రసాద్ పొన్నూరు యూనిట్ పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ప్రసాద్ సేవలను గుర్తించిన జిల్లా యూనిట్ నాయకత్వం ప్రసాద్ సేవలను జిల్లాస్థాయిలో ఉపయోగించుకొనేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పలువురు పెన్షనర్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సక్కుర్తి ప్రసాద్‌ను సూరా రామారావు, వెంకటేశ్వర్లు, కమ్మా మోహనరావు తదితరులు అభినందించారు.

# సృజనకు జీవం.....ప్రగతికి మార్గం





**పొన్నూరు, మార్చి 16,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయస్థాయి సృజనాంకుర-2కె23 కార్యక్రమాన్ని శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షిబ్‌పూర్‌లోని ఐఐఈఎస్‌టీ డైరెక్టర్ ప్రొఫెసర్ పార్థసారథి చక్రబర్తి, గౌరవ అతిథిగా హాజరైన ఏపి ప్రభుత్వ ఐ అండ్ పీ అడ్వైజర్ రాజీవ్ వైఎస్సార్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, యూనివర్సిటీ వీసి పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధప్రాజెక్టులు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి.

**ప్రాజెక్టు-1 ఈవీ సహాయంతో సరుకు రవాణా:**

ఎలక్ట్రికల్ వెహికల్ (ఈవీ) సహాయంతో సులభంగా సరుకు రవాణా చేసేటువంటి వెహికల్‌ను విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన రెండో సంవత్సరం ఈఈఈ డిపార్టుమెంట్ విద్యార్థులు సుమంత్, కార్తీక్‌లు రూపొందించారు. ఈ వెహికల్ సహాయంతో ప్యాసింజర్లును కూడా తీసుకెళ్ళవచ్చు. వీటి వాడకం వల్ల పొల్యూషన్ ఉండదు. అంతేకాకుండా రెన్యువబుల్ ఎనర్జీ, సోలార్ చార్జింగ్ సహాయంతో కూడా నడుస్తుంది. ఈ వెహికల్‌ను ఒకసారి చార్జింగ్ చేస్తే 100కిలో మీటర్లు వరకు ప్రయాణం చేయవచ్చు. వీటిలో దాదాపు 1.5టన్నుల బరువును ఒకప్రదేశం నుంచి ఇంకో ప్రదేశానికి తీసుకెళ్ళవచ్చును. ఈ వెహికల్‌ను రీజనరేటివ్ బ్రేకింగ్‌తో కూడా చార్జింగ్ చేసుకోవడం అదనపు వెసులుబాటని తెలిపారు.

**ప్రాజెక్టు -2 ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్:**

ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్‌తో అతి తక్కువ ప్రదేశంలో ఎక్కువ పంటలను ఎలా పండించవచ్చో అగ్రికల్చరల్ బీఎస్సీ మొదటి సంవత్సరానికి చెందిన గాయత్రి, శ్రీప్రియ అనే విద్యార్థులు రూపొందించారు. ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్ వల్ల రైతులు సహజ సిద్ధమైన ఎరువులను వినియోగించి ఎక్కువ దిగుబడి సాధించవచ్చు. వేసిన పంటల్లో ఏదో ఒక పంట దిగుబడి రాకపోయినా మిగిలిన పంటల్లో అధిక దిగుబడి సాధించవచ్చు. ఒకే పంట వేసి రైతు దిగుబడి రాకపోతే ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఉంది. అదే ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్ సహాయంతో ఎక్కువ పంటలను వేసినట్లయితే రైతు ఖచ్చితంగా నష్టపోడు. అంతేకాకుండా ప్రతిరోజు ఇంటికి అవసరమయ్యే కూరగాయలు, ఇతర పంటలను కూడా ఇందులోనే పండించుకోవచ్చు. సహజసిద్ధ ఎరువులను వినియోగించి పంటలను పండించడం వల్ల రోగాల బారిన పడే అవకాశం కూడా ఉండదని తెలిపారు.

**ప్రాజెక్టు -3: తక్కువ ఖర్చుతో విత్తనాలను నాటే పరికరం:**

తక్కువ ఖర్చుతో విత్తనాలను నాటే లో కాస్ట్ నూమాటిక్ సీడర్ అనే పరికరాన్ని అగ్రికల్చర్ ఇంజనీరింగ్‌కు చెందిన మూడో సంవత్సరం విద్యార్థులు వెంకటనాథ్, సుబ్బనాయుడు, చరణ్, భానులు రూపొందించారు. ఈ పరికరం సహాయంతో అతి తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో ఎక్కువ పంట పొలంలో విత్తనాలను నాటవచ్చును. అంతేకాకుండా మనకు అవసరమైనంత దూరంలో వీటిని అమర్చుకొని విత్తనాలు ఎక్కువగా వృథా కాకుండా నాటవచ్చని తెలిపారు.

# తంగెడ జడ్పీ పాఠశాలను సందర్శించిన ప్రత్యేక అధికారి

**దాచేపల్లి, మార్చి 17, ప్రభాతవార్త:** మండలంలోని తంగెడ గ్రామంలోని జిల్లా పరిషత ఉన్నత పాఠశాలను మండల ప్రత్యేక అధికారి వై.మహాలక్ష్మి శుక్రవారం సందర్శించారు.పదవ తరగతి విద్యార్ధిని విద్యార్దులకు మోటివే షన్ క్లాస్ ఇచ్చారు.అందరూ బాగా చదువుకొని రానున్న పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి కన్నవారికి పాఠశాలకు మంచి పేరు సంపాదించాలని సూచించారు.అనంతరం మధ్యాహ్న భోజనంను పరిశీలించి విద్యార్దులకు వడ్డించి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేసారు.ఈ కార్యాక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యయులు విజయభాస్కర్‌రెడ్డి,గ్రామ సర్పంచ్ కొత్తపల్లి కాశయ్య,మండల ఈఓపిఆర్‌డి,సెక్రటరీ నాగెండ్ల రత్నం,సచివాలయ సిబ్బంది మాధవి,చంద్రశేఖర్,ఆంజనేయులు,పాఠశాల ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు,కాంప్లెక్స్ సీఆర్పీ అక్రబహం లింకన్ తదితరులు పాల్గోన్నారు.



# ఇంటి పన్నులు,ఆస్తిపన్నుల వడ్డీ రద్దు

**దాచేపల్లి, మార్చి 17, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల ద్వారా దాచేపల్లి నగరపంచాయితీ పరిధిలోని 2022-2023 సంత్సరం వరకు ఇంటి పన్నులు,ఆస్థి పన్నులు,ఖాళీ స్థలాల పన్నులు,నీటి పన్నులు,షాపుల అద్దెలు వాటిప బకాయిలకు చెల్లించవలసిన వడ్డీ రద్దు చేయడమైనదని నగరపంచాయితీ కమీషనర్ అనిశెట్టి శ్రీవిద్య శుక్రవారం తెలిపారు.కావున దాచేపల్లి నగరపంచాయితీ పరిధిలోని ఇంటి పన్నులు,ఆస్థి పన్నులు,ఖాళీ స్థలాల పన్నులు,నీటి పన్నులు,షాపుల అద్దెలు వాటిప బకాయిలకు చెల్లించవలసిన వారు ఈనెల 31వ తేది లోపు నగరపంచాయితీ కార్యాలయం నందు కానీ వార్డు సచివాలయం నందు గాని చెల్లించి తగు రశీదు పొందవలసినదిగా కమీషనర్ తెలిపారు.

# ప్రజాధనాన్ని దోచుకోవడం, దాచుకోవడం వైకాపా చేస్తుంది

**: డాక్టర్ అరవింద్‌బాబు**

**నరసరావుపేట టౌన్, మార్చి 17 ప్రభాతవార్త :** ప్రజాధనాన్ని దోచుకోవడం, దాచుకోవడం వైకాపా చేస్తుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక 25వ వార్డు పరిధిలోని పెద్దచెరువులో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. వ్యక్తిగత ఆస్తులను అధికారపార్టీ నాయకులు పెంచుకుంటున్నారని, అక్రమ మార్గంలో డబ్బును పోగేసుకుంటున్నారని ఆరోపించారు. అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలిశాయన్నారు. ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైకాపా పార్టీకి గట్టిగా ఓటుతో బుద్ధి చెప్పాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లి బ్రహ్మయ్య, గురవయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# మ్యాక్సికేర్ సాయితిరుమల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో అడ్వాన్స్‌డ్ ల్యాప్రోస్కోపి సర్జరీలు

**నరసరావుపేట, మార్చి 17 ప్రభాతవార్త :** మ్యాక్సి కేర్ సాయితిరుమల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో అడ్వాన్స్‌డ్ ల్యాప్రోస్కోపి సర్జరీలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ వై.శివప్రదీప్ శుక్రవారం తెలిపారు. వైద్యశాలలో డాక్టర్ వై.శివప్రదీప్ మాట్లాడుతూ పిత్తాశయంలో రాళ్ళు, ఎర్నియా, థైరాయిడ్ వంటి వ్యాధులకు చికిత్సను అందిస్తున్నట్లు తెలియజేశారు. అదే విధంగా 24 గంటలు కడుపు నొప్పి, గర్భసంచి ఆపరేషన్‌లు, పైల్స్, ఫిషర్, ఫిస్టులా, వేరికోస్ వీన్స్ (కాళ్ళ నరాలు ఉబ్బుట) వంటి అనారోగ్య సమస్యలకు పూర్తిస్థాయిలో చికిత్సను అందించడం జరుగుతుందన్నారు. అడ్వాన్స్‌డ్ ల్యాప్రోస్కోపి సర్జరీలు, ఎండోస్కోపి, కొలనో స్కోపి, లేజర్ సర్జరీలు, గ్యాస్ట్రో సర్జరీలు, మ్యాక్సి కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో అందుబాటులో ఉన్నట్లు డాక్టర్ శివప్రసాద్ తెలియజేశారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఇహెచ్ఎస్ ద్వారా ఉచిత శస్త్ర చికిత్సలను చేయడం జరుగుతుందన్నారు. తమ వైద్యసేవలను వినియోగించుకోవాలని గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల ప్రజలకు డాక్టర్ వై.శివప్రదీప్ ఈ సందర్భంగా తెలియజేశారు.



# విద్యార్థి దశ నుండే పారిశ్రామిక ఆలోచనలు కలిగి ఉండాలి

**నరసరావుపేట టౌన్, మార్చి 17 ప్రభాతవార్త :** విద్యార్థి దశ నుండే పారిశ్రామిక ఆలోచనలు కలిగి ఉండాలని విద్యాశాఖ అధికారులు సూచించారు. ఇందు కోసం ప్రభుత్వం వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తుందని వారు తెలియజేశారు. ప్రాజెక్ట్‌ల ఎక్స్‌పోను శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించారు. జిల్లాలోని 111 ప్రభుత్వ, జెడ్పీ, మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 9వ తరగతి బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. సాంకేతికత, ఇతర ఉత్పత్తులను పరిచయం చేశారు. ఈ విద్యా సంవత్సరంలో 28 అవర్స్‌లో వీటిని పూర్తి చేస్తారని తెలిపారు. 111 పాఠశాలల నుండి 403 ప్రాజెక్ట్‌లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డిఈఓ కె.శామ్యూల్, సైన్స్ అధికారి మధుకుమార్, జిల్లా మేనేజర్ ఆరాధ్యశర్మ, ఉపాధ్యాయులు సాంబయ్య, చిట్టెమ్మ, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రయోగ ఫెస్ట్‌లో ఏఎంరెడ్డి విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట, మార్చి 17 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు లక్ష్మిసాత్విక, ఎర్విన్, బి.భవ్యశ్రీ, కె.కళ్యాణ్ ప్రయోగ ఫెస్ట్‌లో ప్రతిభ చూపారు. తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రయోగ ఫెస్ట్ నందు పేపర్ ప్రజంటేషన్ విభాగంలో సైబర్ క్రైమ్ మరియు సెక్యూరిటీ అనే అంశంపై ప్రదర్శన ద్వారా ప్రథమ బహుమతిని తమ విద్యార్థులు సాధించారన్నారు. తమ విద్యార్థిని సంగీత సివిల్ ఇంజనీరింగ్ క్రియేటివిటి అనే అంశంపై ప్రదర్శన ద్వారా తృతీయ స్థానం సాధించారన్నారు. అదే విధంగా మణికంఠ క్విజ్ విభాగంలో బహుమతి సాధించారని తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ జయకృష్ణ, కె.కృష్ణారెడ్డి తదితరులు అభినందించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల పట్ల టిడిపి విజయోత్సవాలు

**నరసరావుపేట, మార్చి 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం పట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హర్షం వ్యక్తం చేశారు. కార్యాలయం ఎదుట టపాసులు కాల్చి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారపార్టీకి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టంగా ఉన్నారని ఈ ఎన్నికల ద్వారా రుజువైందన్నారు. దాదాపు 108 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత వెల్లడైందన్నారు. 2024 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా పతకానికి ఇది ఆరంభం అన్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని ప్రజలు తిరిగి కోరుకుంటున్నారని తెలిపారు. దొంగ ఓట్లు వేయించినా ఫలితం లేకుండా పోయిందని అధికారపార్టీని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లి బ్రహ్మయ్య, కుమ్మెత కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ బియ్యం స్వాధీనం

**నకరికల్లు, మార్చి 17 ప్రభాతవార్త :** మండలంలోని చల్లగుండ్ల గ్రామం వద్ద ఉన్న వనదుర్గా రైస్ మిల్లులో రేషన్ బియ్యాన్ని అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. విజిలెన్స్ డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మిల్లులోని 906 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి 6 ఏ కేసును నమోదు చేశామన్నారు. మిల్లు లీజుకు తీసుకున్న వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రేషన్ బియ్యాన్ని ఎవరైనా అక్రమ రవాణా చేస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.







# మండలంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి పర్యటన

**రొంపిచర్ల, మార్చి 17 ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం రొంపిచర్లలో పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన జర్నలిస్ట్ మాదిరాజు రామమూర్తి కుటుంబసభ్యులను ఈ సందర్భంగా ఆయన పరామర్శించారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలో విలేకరిగా ఆయన అందించిన సేవలను గుర్తు చేశారు. ఆయన మృతి జీర్ణించుకోలేనిదన్నారు. కుటుంబసభ్యులకు ప్రభుత్వం తరపున చేయూతను అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లి ఓబుల్‌రెడ్డి, పచ్చవ రవీంద్ర, పడాల శివారెడ్డి, పున్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మానసదేవి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థాన వార్షికోత్సవ వేడుకలు

**నరసరావుపేట, మార్చి 17 ప్రభాతవార్త :** మండలంలోని లింగంగుంట్ల చెక్‌పోస్ట్ వద్ద ఉన్న మానసదేవి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థాన వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. వివరాలను ఆలయ నిర్వాహకులు రంగావఝుల కోటేశ్వరశాస్త్రీ, నాగవర్ధన్‌శాస్త్రీలు తెలియజేశారు. తొలి రోజున గురు ప్రార్ధన, ఆలయ ప్రదక్షిణ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించామన్నారు. అదే విధంగా సుబ్రహ్మణ్యస్వామికి అష్టోత్తర కలశములతో అష్టోత్తర అభిషేకం జరిగింది. మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ జరిగాయి. సాయం త్రం హోమం, పూజలు, తీర్థ ప్రసాదాల వితరణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



# పరారైన రిమాండ్ ఖైదీని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**గురజాల, మార్చి 17ః**

దొంగ నోట్ల ముద్రణ కేసులో రిమాండ్‌లో ఉన్న ఖైదీ ఉద్దగిరి అలేఖ్య ఈనెల 9వ తేదీన పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి వద్ద నుంచి పరారయ్యాడు. ఈ మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మండలంలోని పల్లెగుంత వద్ద అతడ్ని శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికే పల్లెనిద్ర

**కారంపూడి, మార్చి 17 ప్రభాతవార్తః** గ్రామాల్లోని సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికే పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రత్యేకాధికారి జోసఫ్‌కుమార్ అన్నారు. గురువారం రాత్రి మండలంలోని చినకొదమగుండ్ల గ్రామంలో గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలోని వివిధ సమస్యలను గుర్తించామని, వాటిని వెంటనే పరిష్కరించనున్నట్లు చెప్పారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని, గర్భిణీలు, బాలింతలకు రక్తహీనతపై సరైన పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడీ కార్యకర్తలను ఆదేశించారు. గ్రామంలోని పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. పాఠశాలలో పనిచేస్తున్న ఆలేటి ఏసమ్మ చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుతుందని, పాఠశాలలోనే ఐదు సెంట్లు స్థలం కేటాయించి ఆకుకూరలు, కూరగాయలు పండించుకొని ఫలసాయం పొందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అపరిశుభ్రంగా ఉన్న వాటర్ ట్యాంకును శుభ్రం చేయించి గ్రామస్తులకు సక్రమంగా నీరు అందించేలా చేశారు. పల్లె నిద్ర కార్యక్రమంలో ఎంపీడీవో జి శ్రీనివాసరెడ్డి, ఆర్ఐ కీర్తి సుధాస్రవంతి, ఏపీవో ఏడుకొండలు, ఏపీఎం ఆశీర్వాదం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పనిలేని ప్రతి ఒక్కరికీ పని కల్పించండి

**ప్రత్యేకాధికారి జోసఫ్‌కుమార్**

**కారంపూడి, మార్చి 17 ప్రభాతవార్తః** గ్రామాల్లో పనిలేని ప్రతి ఒక్కరికీ ఉపాధిహామీ పథకం కింద పని కల్పించాలని డ్వామా పీడీ, మండల ప్రత్యేకాధికారి జోసఫ్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆయన సమావేశమయ్యారు. మండలంలో 11 వేల పనిదానాలు ఉపాధిహామీ కింద మిగిలి ఉన్నాయని, టార్గెట్‌ను పూర్తి చేయాల్సిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లపై ఉందన్నారు. ఆధార్ సీడింగ్, ఎన్‌పీసీఐ, బ్యాంకు అకౌంట్ ఉంటే పని చేసిన వారికి వారి ఖాతాలోనే నగదు జమ అవుతాయని తెలిపారు. మూడిట్లో ఏ ఒక్కటి తక్కువైనా వారికి నగదు జమ కాదని, వ్యవసాయ కూలీలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లాలో 85 లక్షల పనిదినాలు ఉపాధిహామీ కింద మంజూరయ్యాయని, ఇప్పటికి కేవలం 74 లక్షల పనిదినాలు పూర్తయ్యాయని తెలిపారు. ఇంకా 11 లక్షల పనిదినాలు మిగిలి ఉన్నాయని చెప్పారు. పనిదినాలను పూర్తి చేయాలని ఏపీవోలను, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఏపీవో ఏడుకొండలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# ప్యాకేజీలు మాట్లాడుకునే నువ్వు విమర్శించడం హాస్యాస్పదం

**బ్రహ్మారెడ్డిపై మండిపడ్డ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి**

**వెల్దుర్తి, మార్చి 17 ప్రభాతవార్తః** యరపతినేని, చంద్రబాబునాయుడు, లోకేష్‌ల వద్ద ప్యాకేజీలు మాట్లాడుకునే నువ్వు మమ్మల్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిపై వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాం కాబట్టే వరుసగా నాలుగుసార్లు గెలిచామని, నీవైతే గుంటూరు నుంచి మాచర్ల రావాలంటూ ఎద్దేవా చేశారు. వారానికోమారు రావడం లేనిపోని ఆరోపణలు చేసి గుంటూరు వెళ్లి ప్యాకేజీ డబ్బులు తీసుకోవడం అలవాటైన వ్యక్తివి నీవంటూ తీవ్రంగా విమర్శించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలు అందించడం లేదని అవాస్తవలను ప్రజల్లోకి తీసుకెళ్లడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. ఆయన వెంట వైసీపీ నాయకులు ఉన్నారు.



# బీసీ బాలుర వసతి గృహం నందు పల్లెనిద్ర

**నూజెండ్ల, మార్చి17, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా మండల స్పెషల్ ఆఫీసర్ రవిబాబు మండలకేంద్రమైన నూజెండ్ల బీసీ బాలుర వసతి గృహం నందు గురువారం రాత్రి బస చేశారు. విద్యార్థులతో కలసి భోజనం చేశారు. శుక్రవారం ఉదయం అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో శానిటేషన్ తదితర అంశాలు పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మధుబాబు, కార్యదర్శి రమేష్‌రెడ్డి, నూజెండ్ల సర్పంచ్ పెనుగండ్ల అంజమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గంగాభవాని, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన ఉండాలి

**వినుకొండ, మార్చి17, ప్రభాతవార్త:** స్థానిక గంగినేని కల్యాణి ప్రభుత్వ డిగ్రీ కాలేజి విద్యార్థులు ప్రాజెక్టులో భాగంగా స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టును సందర్శించారు. వివిధ రకాల కేసుల విచారణ గురంచి సీనియర్, జూనియర్ న్యాయవాదులు విద్యార్థులకు వివరించారు. న్యాయమూర్తి ఏ. తౌషిద్‌హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రాజ్యాంగపు అంశాలు, చట్టాలు గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని చెప్పారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీసీలు ఐక్యంగా ఉండి పోరాడాలి

**వినుకొండ, మార్చి17, ప్రభాతవార్త:** బీసీలందరూ ఐక్యంగా ఉండి రాజకీయంగా ఎదగాలని బీసీ రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పద్మప్రియ లాడ్జి నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శంకరరావు మాట్లాడుతూ వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఛత్రపతి సాహు మహారాజుకు దక్కుతుందన్నారు. విద్య, ఉద్యోగ రంగాల్లో మొదటిసారిగా 1902లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన సంస్కర్త అని పేర్కొన్నారు. సాహుమహరాజ్ తీసుకొచ్చిన మౌలికమైన మార్పులతో అంబేద్కర్ ప్రభావితం అయి బడుగు బలహీన వర్గాల విద్యావ్యాప్తికి దోహదపడ్డారని అన్నారు. బీసీలు ఐక్యంగా ఉండి రిజర్వేషన్లు తదితర సమస్యలపై పోరాడాలన్నారు. బీసీల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు వివరించారు. సమావేశంలో బీసీ సంఘ నాయకులు కుమ్మర కాంతికుమార్, అన్నవరపు నాగమల్లేశ్వరరావు, పాశం నాగమల్లేశ్వరరావు, సైదారావు, మీసాల మురళీయాదవ్, సిద్దయ్య, సాంబశివరావు, కొమ్మ శ్రీను, వాసు, వెంకటేశ్వర్లు, పాపారావు, వీరాచారి, రాజు, పుల్లయ్య, కొండలు, రామస్వామి, కృష్ణ, నాగ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



# బహిరంగ వేలం పాట

**సత్తెనపల్లి, మార్చి 17 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశాల మేరకు శుక్రవారం బహిరంగ వేలం పాటను నిర్వహించారు. సరస్వతీ శిశుమందిర్ ఆవరణలో మండలంలోని అన్నిశాఖలకు చెందిన కార్యాలయాల్లో పనికిరాని, నిరుపయోగంలో ఉన్న వస్తువులకు వేలంపాట నిర్వహించారు. మండలంలోని ఆయాశాఖల అ ధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ఆయాశాఖల అధిపతులు, స్దానికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సమస్యలపై నిరసన

**సత్తెనపల్లి, మార్చి 17 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ వర్కర్స్ సమస్యల పరిష్కారానికి ఈ నెల 20న ఛలో విజయవాడ నిర్వహిస్తున్నామని సిఐటియు నాయకులు పెండ్యాల మహేష్ అన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీలు అందిస్తున్న సేవలను వివరించారు. ఐసిడిఎస్‌కు నామమాత్రంగా బడ్జెట్ కేటాయిస్తున్నారని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరిపోతురాజు, విమల, రజనీ, ఉమశ్రీ, సూర్యప్రకాశరావు, జగన్ పాల్గొన్నారు.



# ముప్పాళ్ళ మండలంలో కాశీనగర్ షూటింగ్

**సత్తెనపల్లి, మార్చి 17 ప్రభాతవార్త :** ముప్పాళ్ళ మండలంలో కాశీనగర్ 1947 సినిమా షూటింగ్‌ను జరిపారు. మండలంలోని మాదల, బొల్లవరం గ్రామాలలో పాట చిత్రీకరణ, సన్నివేశాలను చిత్రీకరించారు. సత్తెనపల్లి పట్టణంలోని మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద పాట చిత్రీకరణ చేశారు. రంగస్థల నటులు రామకృష్ణ, సినీగీత రచయిత దేవరకొండ శ్రీనివాసరావు, బొంతా నాగేశ్వరరావు, చౌటుపల్లి నాగేశ్వరరావు, హైమారావు, ఏలియా, సినీ దర్శకులు చిత్తగల్లు ప్రసాద్, హీరో దిలీప్, విలన్ చెన్నకేశవరావు, జబర్దస్త్ చిట్టిబాబు తదితరులు ఈ సన్నివేశాలలో పాల్గొన్నారు. జి.కృష్ణానాయుడు కెమేరాను, లక్ష్మణసాయి సంగీతాన్ని, సీతారామచౌదరి, రఘుబాబు పాటలు, హుస్సేన్ ఫైట్స్, రామారావు కొరియోగ్రఫీని అందిస్తున్నారు. నిర్మాతగా రాయదుర్గం రమాదేవి వ్యవహరిస్తున్నారు.

# నేతి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీమంత్రి కన్నా

**రాజుపాలెం, మార్చి 17 ప్రభాతవార్త :** రాజుపాలెం మండలంలోని దేవరంపాడు నేత వెంటేశ్వరస్వామిని శుక్రవారం మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ దర్శించుకున్నారు. అనంతరం




ఆయన కొండమోడులోని వేపూరి రామయ్య ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్ళి స్థానిక టిడిపి నాయకులను కలిశారు. అనంతరం అనుపాలెం గ్రామ మాజీ సర్పంచ్ అంజయ్య ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి నాయకులు సాంబశివరావు ఇంటి వద్ద జరిగిన వివాహ కార్యక్రమంలో ఆయన పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

# పన్నులపై వడ్డీ మాఫీ

**సత్తెనపల్లి, మార్చి 17 ప్రభాతవార్త :**

పట్టణంలోని ఆస్తి, ఖాళీ స్థలాలకు సంబంధించిన పన్నుపై వడ్డీ మాఫీ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ శుక్రవారం తెలియజేశారు. వడ్డీ మాఫీ నెల 31వతేదీ వరకు ఉంటుందని, వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ అవకాశాన్ని కల్పించామన్నారు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌గా వడ్డీ మాఫీ జరిగిందన్నారు. బకాయి ఉన్న మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరంతో సహా ఒకేసారి చెల్లించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ షమ్మీ కోరారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వైసీపీకి చెంపపెట్టు

**కారంపూడి, మార్చి 17 ప్రభాతవార్త:** పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వైసీపీ ప్రభుత్వానికి చెంపపెట్టు వంటిదని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ శుక్రవారం అన్నారు. ఎన్నికల ఫలితాల్లో వైసీపీ పాలన పట్ల ప్రజా వ్యతిరేకతకు నిదర్శనమన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా అడ్డగోలుగా దొంగ ఓట్లు వేయించినా విద్యావంతులు ఎన్నికల్లో స్పష్టమైన తీర్పునిచ్చారని, వైసీపీకి గుణపాఠం చెప్పారని అన్నారు. రానున్న రోజుల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు.

# ప్రజాదరణ ఓర్వలేకనే ఆరోపణలు



**మాచర్ల, మార్చి 17 ప్రభాతవార్త:** ప్రజల్లో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే వైసీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ నేతలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ జరిగిందని బ్రహ్మారెడ్డి ప్రశ్నిస్తే చోట నాయకుల చేత మాట్లాడించడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకే సామాజిక వర్గాల మధ్య గొడవలు పెట్టే సంస్కృతి వైసీపీది అన్నారు. ఈ సమావేశంలో శివారెడ్డి, కుమార్, బాబుఖాన్, దుర్గారావు, వీరాస్వామి, మధు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**మాచవరం, మార్చి 17 ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని స్పెషలాఫీసర్ కృష్ణదేవరాయలు సూచించారు. శుక్రవారం మండలంలోని పిల్లుట్ల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీపీ దారం అంబులమ్మ లక్ష్మీరెడ్డి, ఎంపీడీవో రాజగోపాల్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా సంప్రోక్షణ కార్యక్రమం



**విజయపురిసౌత్, మార్చి 17 ప్రభాతవార్త :** కొలా వసంత్ కుమార్‌రెడ్డి దంపతులు గుడి సంప్రోణ కార్యక్రమాన్ని ఘనంగా వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ సీతారామాలయం నందు ఎ ా ల ౦ ౢ న మాసాన్ని పురస్కరించుకొని ఎప్పటి నుంచో ఎదురుచూస్తూ ఉన్నటువంటి గోదారంగ నాథుల యొక్క నూతన పంచలోహ విగ్రహాల బహూకరణలో కోలా వసంత్‌కుమార్‌రెడ్డి దంపతులు, వారి కుటుంబసభ్యులు కలిసి అందించడం జరిగింది. శుక్రవారం విగ్రహాలకు సంప్రోక్షణ నిమిత్తం క్షీరాజవాసము, జలాధివాసము, పంచక వ్యాధి వాసము, ఆదివాసాంగ హోమములు, మహాశాంతి హోమంతో పాటు సాయంత్రం గోదారంగనాథుల శాంతి కళ్యాణ మహోత్సవం జరిపించారు. అంతేకాకుండా ఆలయంలో ఉప ఆలయముగా ఉన్నటువంటి నవగ్రహ మండపాన్ని నవీకరణ పూర్తిగా నవగ్రహాల యొక్క సన్నిధిని కూడా సంప్రోక్షణ కార్యక్రమంతో శుద్ధి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామాలయం కమిటీ సభ్యులు రామాంజనేయులు, నాగిరెడ్డి, కృష్ణమూర్తి, అమర్‌కుమార్, రంగారావు, , నరసింహమూర్తి, సహారా కృష్ణ, శివ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన పివిఆర్



**విజయపురిసౌత్, మార్చి 17 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ చింతల తండా గ్రామానికి చెందిన రామావత్ సైదా నాయక్ గొర్రెల కాపరి గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షం కురవడంతో ఆ వర్షంలో పడిన పిడుగుపాటుకు అక్కడికక్కడే గొర్రెలతో పాటు రామావత్ సైదా నాయక్ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి, వైకాపా రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి చింతలతండా గ్రామంలోని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సైదా నాయక్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా సహాయం అందేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉప ఎంపిపి పోతిరెడ్డి కోటిరెడ్డి, మండల నాయకులు బూడిద శ్రీను, సర్పంచ్ శ్రీనునాయక్, ఎంపిటిసి సభవత్ సీతానాయక్, బుజ్జి, ఉప సర్పంచ్ లచ్చునాయక్ పాల్గొన్నారు.

# అర్చకులను తొలగించారనటం అవాస్తవం

**దుర్గి, మార్చి17, ప్రభాతవార్త :** అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి దేవాలయంలోని అర్చకులను తొలగించారనటం అవాస్తమని ఆలయ ప్రధాన అర్చకులు సిహెచ్. శేషాచార్యులు అన్నారు. సోషల్‌మీడియాలో గత రెండ్రోజులుగా అమ్మవారి దర్శనానికి వచ్చిన టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డికి ఆలయ అర్చకులు ప్రతే ్యక శ్రద్ధతో పూజలు చేయించారనే ఆరోపణలతో అర్చకులను తొలగించారని హల్‌చల్ చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం ప్రధాన అర్చకులు శేషాచార్యులు ఈవో నరసింహబాబుతో కలసి విలేకర్ల సమావేశంలో అర్చకులను తొలగించటమనేది అవాస్తమని ఖండించారు. పార్టీలకు కులాలకు, వ్యక్తులతో సంబంధం లేకుండా ఆలయానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పూజలు నిర్వహిస్తామే తప్ప ఎవరికి ప్రత్యేకంగా పూజలు జరపటం జరగదన్నారు. టిడిపి ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి అనేకమార్లు ఆలయానికి వచ్చినా అర్చకులు పూజలు చేయించి సత్కరించటం జరిగిందని ఏ అర్చకుడిని తొలగించటం జరగలేదన్నారు. అమ్మవారు సన్నిధిలో భక్తులందరూ సమానమేనని ఆలయానికి ఎవరూ కూడా రాజకీయ రంగు పూయవద్దని కోరారు.

# రేగులవరం, లాచ్చంబావి తండా గ్రామాలలో గ్రామ నడక కార్యక్రమం

**విజయపురిసౌత్, మార్చి 17 ప్రభాతవార్త :**

విజయపురిసౌత్‌లోని రేగులవరం, లాచ్చంబావి తండా గ్రామాలలో శుక్రవారం పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశాల మేరకు గ్రామ నడక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో



త్రాగునీరు, పారిశుద్ధ్యంపై మండల స్థాయి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది. అనంతరం రేగులవరం, లాచ్చంబావి పంచాయితీ కార్యాలయాన్ని అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. గురజాల డివిజన్ అభివృద్ధి అధికారి, మాచర్ల మండల ప్రత్యేక అధికారి గబ్రు నాయక్, మాచర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోటేశ్వరరావు, మండల స్థాయిలోని అన్నిశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విచ్చలవిడిగా అక్రమ మైనింగ్
# రోజుకు వందలారీలు గ్రానైట్ అక్రమ తరలింపు

**చిలకలూరిపేట, మార్చి17, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్‌లో విచ్చలవిడిగా అక్రమంగా మైనింగ్ చేస్తూ వందల కొద్ది లారీలు రోజూ తరలిస్తున్నారని, ముఖ్యంగా ఉమ్మడి గుంటూరు జిల్లా, ప్రకాశం జిల్లాల నుంచి విచ ్చలవిడిగా వందలకొద్ది లారీలు తరలిస్తున్నారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి అన్నారు. శుక్రవారం తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమ మైనింగ్ జరుగుతుంది అని తాను నిరూపించడానికి సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కానీ, వారి మంత్రులు, ఎమ్మెల్యేలు కానీ, చిలకలూరిపేటలో ఉన్న మంత్రి అయినా సరే నా సవాల్ స్వీకరించే దమ్ము, ధైర్యం ఉందా అని ప్రత్తిపాటి సవాల్ విసిరారు. లారీలకు బిల్లులు లేకుండా దొంగ బిల్లులు సృష్టించి రూ30వేలు ఇస్తే అక్రమంగా లారీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తరలిస్తున్నారని ప్రత్తిపాటి ఆరోపించారు. తక్షణమే జగన్మోహన్‌రెడ్డి వారి మంత్రులు, ఎమ్మెల్యేలు పద్ధతి మార్చుకొని అక్రమ మైనింగ్‌కి అడ్డుకట్ట వేయాలని, అధికారులు సైతం విచ్చలవిడిగా సాగుతున్న అక్రమమైనింగ్‌పై స్పందించి తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా, ప్రకాశం జిల్లాలలో తెలుగుదేశం పార్టీ నాయకులందరూ ఏకమై ఉద్యమానికి తెరలేపుతాం అని ప్రత్తిపాటి హెచ్చరించారు.

**దేశంలోనే రైతుల ఆత్మహత్యలలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉ ంది**

దేశంలోనే రైతుల ఆత్మహత్యలలో 1వస్థానం, కౌలు రైతుల ఆత్మహత్యలలో 2వ స్థానం జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక జరిగింది అని ప్రత్తిపాటి అన్నారు. అల్పపీడనం, అకాలవర్షం, రైతులు ఎన్నోరకాలుగా ఇబ్బందులు పడుతున్నారని పండించిన పంట దెబ్బతినటం వలన రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. జగన్మోహన రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్రపోతూ రైతులను అలకించే పరిస్థితులలో లేదన్నారు. ఈ 3సంవత్సరాలలో దెబ్బతిన్న పంట పొలాలను ఈ ప్రభుత్వం ఆదుకున్న దాఖలాలు లేవన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరా ఒక్కింటికి రూ50వేలు నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని ఆయన డిమాండ్‌చేశారు. అదేవిధంగా సబ్సిడీపై వత్తనాలు, ఎరువులు రైతులకు అందచేయాలన్నారు. పబ్లిసిటి కోసం రైతు ప్రభుత్వం అంటూ మాయమాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారన్నారు రైతులను మోసం చేసి దగాచేసిన వారు చరిత్రలో బాగుపడిన దాఖలాలు లేవన్నారు. మిర్చి, ప్రత్తి అన్నిరకాల దెబ్బతిన్న పంటలకు తక్షణమే నష్టపరిహారం అందించాలని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.



ప్రజాపాలన గాలికి వదిలేసి ఢిల్లీ చుట్టూ తిరుగుతున్న ముఖ్యమంత్రి

ప్రజాపరిపాలన గాలికి వదిలేసి. అసెంబ్లి సమావేశాలు జరుగుతున్నాకూడా అత్యవసరంగా తన స్వార్థ ప్రయోజనాల కోసం తాను చేసిన తప్పులను కప్పి పుచ్చుకోవటానికి ఢిల్లీలో మోడీ దగ్గరకు వెళ్లారన్నారు. ఎందుకు వెళుతున్నాడు, దేనికోసం వెళు ్తన్నాడో బాబాయ్ హత్య సంఘటన తాడేపల్లి ప్యాలెస్ కొంపకు సైతం చుట్టుకుంటుందనే భయంతో ఢిల్లి వెళుతున్నాడన్నాడని ప్రజలకు బాగా తెలుసునని ప్రత్ ్తపాటి అన్నారు. మూడు రాజధానులు అని ప్రజలను మోసం చేస్తూ విశాఖ రాజధాని అని పరిపాలన కొనసాగిస్తాను అని చెప్పాడని, విశాఖపట్టణంలో పట్టభద్రుల ఎన్నికలలో ఓటర్లు రెండు చెంపలు చెళ్లుమనిపించే విధంగా తీర్పునిచ్చారన్నారు. జగన్మోహన్‌రెడ్డి డబ్బు, రౌడియిజం అధికారులను అడ్డం పెట్టుకొని చలామణి చేసినా పట్టభ ద్రుల ఎన్నికలలో టిడిపి వన్‌సైడ్‌గా గెలుస్తుందన్నారు. జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరన్నారు. చంద్రబాబు నాయుడు పై ఎంతో నమ్మకంతో ప్రజలు ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఏ క్షణాన్నైనా ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీ 175 స్థానాలగాను 170 స్థానాలు గెలుచుకుంటుందని ధీమా ప్రత్తిపాటి వ్యక ్తం చేశారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి షేక్ కరిముల్లా, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, చిలకలూరిపేట, నాదెండ్ల మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట రూరల్ టిడిపి రజక జనసేవా సంఘం కార్యవర్గం ఎన్నిక



**చిలకలూరిపేట, మార్చి17, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా చిలకలూరిపేట రూరల్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. పట్టణ నూతన రజక జనసేవా సంఘం అధ్యక్షుడిగా కురిచేటి వీరబ్రహ్మం, ఉపాధ్యక్షుడిగా పొదిలి కాశియ్య, జి శ్రీనివాసరావు, కార్యదర్శిగా జి ఆంజనేయులు, జాయింట్ సెక్రటరిగా పేరాల సాంబయ్య, కోశాధికారిగా వుటికొండ గురవయ్య, లీగల్ అడ్యకేట్‌గా యలమందల శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు నూతన కార్యవర్గాన్ని శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా కార్యవర్గ ంలో తమకు స్థానం కల్పించిన ప్రత్ ్తపాటికి, పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్‌కు వారు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిములా ్ల, భీమవరపు సుబ్బారావు, మద్దిబోయిన శివ, మర్రిపూడి ప్రసాద్, వై పోతురాజు, పి శ్రీను, నల్లపాటి శ్రీను, కె సాయిబాబు, రావినూతల శీను, వీరాంజి, విక్రం, రమేష్, మురకొండ మల్లిబాబు, గోపిదేశి గంగాధర్, గురవయ్య, వెంకయ్య, చెంచారావు, పూర్ణచంద్రరావు, నాగేశ్వరరావు, అంకమ్మరావు, శ్రీనివాసరావు, డి శ్రీరాం, పట్టణ బిసి సెల్ అద్యక్షుడు తన్నీరు పుల్లారావు, సెక్రటరి మోతుకూరి వెంకట శివరాం తదితరులు పాల్గొని అభినందించారు.

# టిడిపి నాయకుడు కుంకలగుంట మల్లిబాబు చిత్రపటానికి ఘననివాళి

**చిలకలూరిపేట, మార్చి17, ప్రభాతవార్త**

పట్టణానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు, మాజీ కౌన్సిలర్ కుంకటగుంట మల్లిబాబు ఇటీవల మరణించారు. కాగా శుక్రవారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు బిట్రావారి బజార్‌లో ఉన్న వారి నివాసానికి వెళ్లి మల్లిబాబు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్య క్రమంలో ప్రత్తిపాటితోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్ ్గని నివాళులు అర్పించారు.

# షేక్ కరిముల్లాను పరామర్శించిన మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మార్చి17, ప్రభాతవార్త:**

పట్టణంలోని 29వ వార్డుకు చెందిన టిడిపి నాయకుడు షేక్ కరిముల్లా (ట్రైసన్) అనారోగ్యంగా ఉన్నారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి శుక్రవారం కరిముల్లా ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థికి ఆర్థిక సాయం




**చిలకలూరిపేట, మార్చి17, ప్రభాతవార్త:** గణపవరం గ్రామానికి చెందిన దాసరి భరత్‌కుమార్ అనే విద్యార్థి కళ్ళం ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. భరత్‌కుమార్ తల్లి ఇటీవల అనారోగ్యరీత్యా చనిపోవడంతో మరియు వారి ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో కాలేజీలో ఫీజు చెల్లించలేని పరిస్థితులలో భరత్‌కుమార్‌ఉన్నారు. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు విద్యార్థికి రూ16,500 మండలనేని చరణ్‌తేజ గారిచే ఆర్ ్ధక సహాయాన్ని ఇపి ్పంచారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ మాట్లాడుతూ ఆపదలో ఆదుకున్న మండలనేని చరణ్‌తేజకు జనసేన పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, మండల అధ్యక్షుడు బాషా, నియోజకవర్గ నాయకులు మునీర్‌హసన్, లీలాకిషోర్, శివశంకర్ మరియు జనసేన పార్టీ నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండరీపురం రోటరిక్లబ్ ఆధ్వర్యంలో ఉచితకంటి వైద్య శిబిరం




**నాదెండ్ల, మార్చి17, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో కల్పతరువు స్పిన్నింగ్ వి ం ల ్ న ం ద ్ ం రోటరిక్లబ్ పండరీపురం ఆధ్వర్యంలో కార్మికులకు ఉచిత కంటి పరీక్షలను నిర్వహించి కళ్లజోళ్లు పంపిణీచేశారు. శుక్రవారం స్పిన్నింగ్ మిల్‌లో ఉన్న 150మంది కార్మి ్మకులకు రోటరిక్లబ్ ఆఫ్ పండరీపురం, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో నేత్ర వైద్యశాల గుంటూరు వారి సహకారంతో ఉచిత కంటిపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్లజోళ్లను పంపిణీచేశారు. 45మంది కార్మికులకు కల్పతరువు స్పిని ్నంగ్ మిల్స్ ఆర్ ్ధక సహాయంతో కళ్లజోళ్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పోలిశెట్టి రాఘవయ , ట్రెజరర్ ఆలా దాసునాయన, కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ యండి లంకా రఘురామిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, అలంగార్ మోహన్, జంపని శ్రీనివాసరావు, దినేష్‌రెడ్డి, మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

# బోయపాలెంలో నిర్వహించిన గ్రామోదయమ్ కార్యక్రమం

**యడ్లపాడు, మార్చి 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో శుక్రవారం ఉదయం గ్రామోదయమ్ కార ్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బాలికల తల్లిదండ్రులతో రక్తహీనత రాకుండా ఉండేందుకు తీసుకోవల్సి న చర్యలు వచ్చిన వారికి తీసుకోవల్సి న జాగ్రత్తలపై అవగాహన కలుగుజేసారు. వయస్సుకు తగిన బరువు, ఎదుగుదల లేని చిన్నారులు తీసుకోవల్సి న జాగ్రత్తలను తెలపటం జరిగింది. అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించటం గ్రామంలో ఉన్న డంపింగ్ యార్డుల నిర్వహణ పరిశీలించి తగు సూచనలు అందజేయటం జరిగింది. అనంతరం చిన్నారుల తల్లిదం డ్రులతో అవగాహన కార్య క్రమాన్ని ఏర్పాటుచేసిన ఎదుగు దలలేని వారు తీసుకోవల్సి న జాగ్రత్తలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోడరన్ స్టెల్లార్ 13వ వార్షికోత్సవం

**చిలకలూరిపేటటౌన్, మార్చి17, ప్రభాతవార్త:** పట్టణంలోని మోడరన్ స్టెల్లార్‌లో 13వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈ అభా ్యస్




అకాడమి ఫౌండర్ మరియు సిఈఓ భువనగిరి ఫణిపవన్, విశిష్ట అతిధిగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ రామినేని శివరాం ప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యనూటికి నూరుపాళ్లు మార్కులకోసమే కాదు. నూరేళ్ల జీవితం కోసం కూడా అనే సూక్తిని మోడరన్ సంస్థ నిజం చేసిందని, నూరేళ్ల జీవితాన్ని ఏలా ముందుకు తీసుకువెళ్లాలో, జీవితంలో ఒడిదుడుకులను ఏలా ఏదుర్కోవాలో తెలుసుకోవటంలోని అసలైన విద్య ఉందని, మోడరన్ స్టెల్లార్ పాఠశాల అత్యుత్తమ స్థాయిలో నిలిచిందన్నారు. కార్పోరేట్ స్థాయి విద్యను మించిన విద్యను అతితక్కువ ఫీజులతో అందించడం చిలకలూరిపేటలో మోడరన్ విద్యాసంస్థలకే చెల్లిందన్నారు. మోడరన్ విద్యాసంస్థల అదినేత చేబ్రోలు మహేష్ మాట్లాడుతూ చిలకలూరిపేటలో 10 సంవత్సరాల క్రితమే ఐఐటి విద్యను, ఎసి క్యాంపస్‌లను స్థాపించిన ఘనత మోడరన్‌దే అని తెలిపారు సభానంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో కళింగ నర్తనథిల్లానా, కాలబైరవాష్టకం, వరాహరూనం, ప్రణవాలయ దదాపు 40 పాటలకు అత్యుత్తమ నృత్యప్రదర్శనను చిన్నారులు చేశారు. చిన్నారుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మోడరన్ విద్యాసంస్థల డైరక్టర్ మస్తాన్‌రావు, స్కూల్ ప్రిన్సిపల్ దేవులపల్లి ఫణికుమార్, ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతులకు నవధాన్యాల సాగు, విత్తనగుళికల తయారీ విధానంపై అవగాహన ర్యాలి

**చిలకలూరిపేట, మార్చి17, ప్రభాతవార్త:** మండలంలోని పసుమర్రు గ్రామంలో ఉన్న మద్దికామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం జిల్లా పరిషత్ ప్రకృతి ప్రాజెక్ట్ మేనేజర్ కె అమలకుమారి అదేశాల మేరకు వ్యవసాయ సిబ్బంది రైతులకు నవధాన్యాల సాగు, విత్తనగుళికలు తయారీపై అవగాహన కార్యక్రమం, ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాష్టర్ ట్రైనర్ మనోజ్‌కుమార్ 30రకాల విత్తనాలను, విత్తన గుళికలను చేసుకొని ఒక ఎకరాకు 13కిలోల చొప్పున రైతులకు వారికి ఉన్న పొలాలలో వేసుకోవడం గురించి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనివలను భూమి సారవంతం అవుతుందని, ప్రధాన పంటకు కావలసిన పోషకాలన్ని సమృద్ధిగా అందుతాయన్నారు. అనంతరం ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్2లు తిరుపతిరావు, నాగార్జున, ఐసిపిఆర్ ఉమాదేవి, రామకోటేశ్వరరావు, మధువాణి, శివాంజలి, అనూష, భార్ ్గవి, ఎస్ శ్రీనివాసరావు, డి శ్రీనివాసరావు, వెంకటరామిరెడ్డి, విఎఎలు సౌజన్య, శాంతి, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ మొహమ ్మద్ యాసిన్, మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు చాగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆలిండియా స్థాయిలో గేట్‌లో 264వ ర్యాంకు సాధించిన రావు రవితేజ

**చిలకలూరిపేట, మార్చి17, ప్రభాతవార్త:** నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం కుమారుడు రావు రవితేజ గురువారం విడుదలైన గేట్ పలితాలలో ఆలిండియా స్థాయిలో 264వ ర్యాంకు సాధించారు. రవితేజ నూజివీడు ట్రిపుల్ ఐటిలో బిటెక్ మెటలర్జికల్ అండ్ మెటీరియల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ పూర్తి చేశారు. కాగా ఈ ర్యాంకు సాధించిన రవితేజను వారి తల్లిదండ్రులు రావు సుబ్రహ్మణ్యం, రామతులసిలు శుక్రవారం తన నివాసంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ నేను చిన్నతనంనుంచి కష్టపడి చదువుకున్నానని, నా యొక్క ఎదుగుదలకు నా తల్లిదండ్రుల కష్టం ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠాలు చెప్పిన గురువులందరికి, స్నేహితులకు ధన్యవాదాలు తెలిపారు. గేట్ ద్వారా ఎంటెక్ డైరక్ట్ పిహెచ్‌డి లేదా డిఆర్‌డిఓ, ఇస్రో వంటి సంస్థలలో సైంటిస్ట్‌గా, ఫెలోగా చేరవచ్చునని రవితేజ తెలిపారు. ఇంజనీర్లకు గేట్ అనేది వాళ్ల భవిష్యత్తుకు తొలి మెట్టు లాంటిదని వివరించారు. ఈ సందర్భంగా గేట్‌లో ర్యాంకు సాధించిన రవితేజను పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు అభినందన తెలియచేశారు.



# యువకునిపై దాడి స్టేషన్‌లో కేసు నమోదు



**యడ్లపాడు, మార్చి 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామానికి చెందిన ఎమ్ రవీంద్రనాయక్‌పై అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దాడిచేసి గాయపరచిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై పి రాంబాబు వివరిస్తూ బోయపాలెం గ్రామానికి చెందిన ఎమ్ రవీంద్రనాయక్ అదే గ్రామంలోని బ్రిక్స్ కంపెనీలో గత నాలుగు నెలలుగా విధులు నిర్వహించుతుండగా యజమాని బాకీ వసూలు చేసుకురమ్మని అతనిని పంపగా అక్కడ సంబంధిత బాకీదారులు వారు ఇవ్వవలసిన నగదు అతనికి ఇవ్వటం జరిగిందని, అయితే ఇతను మద్యంమత్తులో ఉండి వసూలు చేసిన బాకీ సొమ్ముతో పరారుఅవ్వటం జరిగిందని, అయితే తదుపరి కొన్ని రోజుల తదుపరి గ్రామానికి రావటంతో అతనిని గుర్తించి బ్రిక్స్ నిర్వాహకులు కాజేసిన సొమ్ముఇవ్వమని అడగటం జరిగిందని, అయితే వాటిని అప్పటికే ఖర్చుచేసిన రవీంద్ర తనదగ్గరలేవని చెప్పటంతో వారు ఆగ్రహించి అతనిపై దాడికి పాల్పడి ఇష్టంవచ్చినట్లు అతనిని కొట్టి అతని కులంపేరుతో దూషించటం జరిగిందని బాదితుడు ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. అయితే గురువారం రాత్రి సమయంలో వంటిపై గాయాలతో స్టేషన్‌కు వచ్చిన రవీంద్రనాయక్‌ను వెంటనే చిలకలూరిపేట వైద్యశాలకు తరలించగా అక్కడ ప్రాథమిక చికిత్స నిర్వహించి అనంతరం మెరుగైన చికిత్సకొరకు గుంటూరు వైద్యశాలకు తరలించటం జరిగిందన్నారు. ప్రస్తుతం వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడని, అతని ఫిర్యాదు అదారంగా కేసు నమోదుచేసుకొని దర్యాప్తు నిర్వహించుతున్నామని తెలిపారు.

# ఆప్ ప్రభుత్వం వల్లే ఢిల్లీ విద్యార్థులు రాణిస్తున్నారు: ఎల్జీ ప్రశంసలు



**న్యూఢిల్లీ, మార్చి 17:** ఢిల్లీ ప్రభుత్వం అక్కడి లెఫ్టినెంట్ గవర్నర్ మధ్య పలు అంశాల్లో కొంతకాలంగా ఘర్షణ వాతావరణం నెలకొన్న విషయం విదితమే. విద్యా ప్రమాణాలు పెంచేందుకు శిక్షణ నిమిత్తం టీచర్లను విదేశాలకు పంపే అంశం మొదలు మేయర్ ఎన్నిక వంటి విషయాల్లోనూ ఆప్ ప్రభుత్వానికి, ఎల్జీకి మధ్య వివాదం కొనసాగింది. ఈ క్రమంలో తమను ప్రశ్నించడానికి అసలు ఎల్జీ ఎవరంటూ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. విద్యారంగాన్ని మెరుగుపరచడంపై ఆమ్ ఆద్మీ ప్రభుత్వం దృష్టిపెట్టడం వల్లే ఢిల్లీ విద్యార్థులు చదువుల్లో రాణిస్తున్నారని ప్రశంసించారు. ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రసంగించిన ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, ఢిల్లీలో విద్య, వైద్య సదుపాయాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పాత వాటిని ఆధునీ కరిస్తుండడంతోపాటు కొత్త ఆస్పత్రుల ద్వారా 16వేల పడకలు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఇలా వైద్య, విద్యా రంగాలను మరింత మెరుగ్గా తెచ్చేందుకు ఢిల్లీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇదిలా ఉండగా, ఢిల్లీ ప్రభుత్వంలో విద్య, ఆరోగ్య శాఖ మంత్రులుగా ఉన్న మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లు వివిధ కేసుల్లో అరెస్టై ప్రస్తుతం జైల్లో ఉన్న విషయం విదితమే. ఆయా కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్న వీరు ఇటీవలే తమ పదవులకు రాజీనామా చేశారు. వారి స్థానాల్లో కొత్త విద్యాశాఖ మంత్రిగా ఆతిశీ, ఆరోగ్యశాఖ మంత్రిగా సౌరభ్ భరద్వాజ్ ఇటీవల ప్రమాణ స్వీకారం చేశారు. ఆతిశీ విద్యతో పాటు పీడబ్ల్యూడీ, విద్యుత్తు, పర్యాటకశాఖలను నిర్వహిస్తుండగా, సౌరభ్ ఆరోగ్యంతోపాటు పట్టణాభివృద్ధి, జలవనరులు, పరిశ్రమల శాఖలను చూస్తున్నారు.

# కాంగ్రెస్‌లేని విపక్ష కూటమికి నేతల నిర్ణయం

## మమతా బెనర్జీతో అఖిలేష్ మంతనాలు



**కోల్‌కత్తా, మార్చి 17:** కాంగ్రెస్ పార్టీ లేని ప్రత్యేక కూటమి ఏర్పాటుకు మూడు కీలక ప్రతిపక్ష పార్టీలు అవగాహనకు వస్తున్నాయి. కాంగ్రెస్,బిజెపి రెండు పార్టీలను కూడా తాము సమానదూరంతోనే చూడాలనినిర్ణయించినట్లు చెపుతున్నాయి. రెండు పార్టీలను సమానంగానే చూస్తూ కాంగ్రెస్‌లేని కూటమి ఏర్పాటుకు అవగాహనకు రానున్నాయి. సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీని కోల్‌కత్తాలో కలిసి ఇదే విషయమై చర్చలుజరిపారు. బెనర్జీ ఇప్పటికే నవీన్ పట్నాయక్‌తో వచ్చే వారం ఒడిశాకువెళ్లి చర్చలుజరపాలనినిర్ణయించారు. కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీని విపక్ష పార్టీల ఐక్యత గ్రూపునకు లీడర్‌గా వర్ణించడాన్ని కట్టడిచేసే లక్ష్యంతోనే ఈ మూడు పార్టీలుపనిచేస్తున్నట్లు సమాచారం. లండన్‌లో ఇటీవల రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై అధికారపక్ష సభ్యులంతా రాహుల్ క్షమాపణలు చెప్పాలని పట్టుబట్టడం, పార్లమెంటులో మైక్రోఫోన్లను ఆఫ్‌చేయడం వంటి సంఘటనలు ఈమూడు పార్టీలను ఆలోచింపచేసాయి. రాహుల్ క్షమాపణలు చెప్పేంతవరకూ పార్లమెంటు సభా కార్యక్రమాలను ముందుకు వెళ్లనీయబోమని బిజెపి సభ్యులుపట్టుబట్టారు. దీన్నిబట్టి పార్లమెంటులో కాంగ్రెస్‌తోకలిపి విపక్షాన్ని చూసేందుకు బిజెపి సిద్ధంగా లేదని తెలుస్తోందని ఈకూటమి నేతలు చెపుతున్నారు. బిజెపి రాహుల్‌గాంధీ విపక్ష కూటమి నేతగా చూస్తోందని ఇది బిజెపికే సహాయకారిగా ఉంటుందని వారు విశ్లేషిస్తున్నారు. అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల్లోప్రధాని అభ్యర్థిని ఎంపికచేసే అవసరం ఇప్పుడే లేదని టిఎంసి ఎంపి సుదీప్ బంధోపాధ్యాయ్ చెప్పారు. విపక్షానికి కాంగ్రెస్ బిగ్‌బాస్‌అని అంగీకరించలేమన్నారు. ఈనెల 23వ తేదీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నవీన్‌పట్నాయిక్‌ను కలుసుకుంటారు. ఇతర విపక్ష పార్టీలకంటే కాంగ్రెస్ బిజెపిలను సమాన దూరంగా ఉంచాలన్న లక్ష్యంతోనే నవీన్‌తో చర్చలు జరుపుతున్నట్లు పార్టీనేతలు చెపుతున్నారు. ఇది ఎంతమాత్రం మూడో కూటమి కాదని, అయితేబిజెపిని ప్రాంతీయ పార్టీలు కట్టడిచేయగలవన్న సామర్థ్యం చూపించేందుకేనని బంధోపాధ్యాయ్ అంటున్నారు. అఖిలేష్‌యాదవ్‌కూడా ఇప్పటికే కాంగ్రెస్, బిజెపిలను దూరంగా ఉంచాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. బెంగాల్‌లో సమాజ్‌వాదిపార్టీ మమతాదీదీతో కలిసి నడుస్తుందని, మా వైఖరి బిజెపి, కాంగ్రెస్‌పార్టీలను సమానదూరంలో ఉంచాలనే అని యాదవ్ కోల్‌కత్తాలో మీడియాకు తెలిపారు. బిజెపి వ్యాక్సిన్ తీసుకున్నవారికి సిబిఐ, ఇడి, లేదా ఐటి బాధలు ఉండవని ఎద్దేవాచేసారు. బిజెపి వ్యాక్సిన్ తీసుకోనివారికుంటే ఇపుడు ఈ దర్యాప్తుసంస్థల బెడద ఎక్కువ ఉంటున్నదన్నారు. అనేకమంది విపక్ష నాయకులను సిబిఐ, ఇడి కేసుల్లో ఇరికించినట్లు, ఆప్ మనీష్ సిసోడియా, ఆర్జెడీ లాలూ యాదవ్ ఆయన కుటుంబం ఇపుడు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నదని చెప్పారు.

# 4999 యూట్యూబ్ లింక్‌ల నిలిపివేత ఉత్తర్వులు

**న్యూఢిల్లీ,మార్చి 17:** కేంద్ర ఐటిశాఖ నిబంధనలను అనుసరించి దేశంలో ఇప్పటివరకూ 4999 యూట్యూబ్ లింక్‌లను స్తంభింపచేసినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఎలక్ట్రానిక్స్ ఐటి మంత్రిత్వశాఖ రాజ్యసభలో లిఃతపూర్వకసమాధానం ఇచ్చారు. వీటిలో కొన్ని వ్యక్తిగత యూట్యూబ్ విడియోలున్నాయి. మరికొన్ని యూట్యూబ్ ఛానళ్లు ఉన్నాయని వెల్లడించింది. మార్చి పదవ తేదీవరకూ 974 సోషల్‌మీడియా యుఆర్‌ఎల్, ఖాతాలు,ఛానళ్లు, పేజీలు, యాప్‌లు, వెబ్‌పేజీలు వెబ్‌సైట్లను స్తంభింపచేసినట్లు తెలిపింది. 2022 వరకూ వీటిని సమగ్ర పరిశీలన తర్వాతనే స్తంభింపచేసినట్లు ఐటిశాఖ రాజ్యసభకు వివరించింది. దేశ సార్వభౌమత్వం, సమైక్యత, రక్షణ అంశాలనుపరిగణనలోనికి తీసుకుని ప్రభుత్వ భద్రతను ముఖ్యంగా పరిశీలించి ఈ ఉత్తర్వులు జారీచేసినట్లు వివరించింది. అలాగే విదేశాలతో స్నేహ పూర్వక సంబందాలు నెలకొల్పడం, లేదా ఉద్దేశ్య పూర్వకంగా విషప్రచారం లేదా తప్పుడు ప్రచారంచేస్తున్న వాటిని గుర్తించి విచారణజరిపిన చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపింది. ఇందుకోసం ఒక రివ్యూకమిటీ పనిచేస్తున్నది. రెండునెలలకు ఒకపర్యాయం పరిశీలన చేస్తుంది. చట్టంలోని 69ఎ సెక్షన్‌కింద స్తంభన ఉత్తర్వులు తప్పనిసరి అయితే జారీచేస్తామన్నారు. 32,325 స్తంభన ఉత్తర్వులు 2014నుంచి ఇప్పటివరకూ జారీ చేసామని, అయితే వాటిని రివ్యూకమిటీ తొలగించిందని కూడా ఐటిశాఖ వివరించింది.

# త్వరలోనే అన్ని మదర్సాలను మూసివేస్తాం: సిఎం



**బెంగళూరు, మార్చి 17:** అస్సోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో త్వరలోనే అన్ని మదర్సాలను మూసివేస్తామని అన్నారు. శుక్రవారం కర్ణాటక బెలగావిలో విజయ్ సంకల్ప్ యాత్రలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వం ఇప్పటికే 600 మదర్సాలను మూసివేసినట్లు చెప్పారు. మనకు మదర్సాలు అక్కర్లేదని, ఇంజినీర్లు, డాక్టర్లు కావాలని చెప్పారు. నవీన భారతానికి మదర్సాలకు బదులుగా స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలు కావాలని నొక్కి చెప్పారు. మదర్సాలను తగ్గించాలని లేదా సంస్థలలో ఇస్తున్న విద్యను పరిశీలించాలని సూచించినట్లు తెలిపారు. అస్సోంలో ప్రస్తుతం 3 వేలకుపైగా మదర్సాలు ఉన్నాయి.

## ఒక్కరోజులో కరోనా కేసులు 796, మృతి ఐదుగురు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,93,506

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 796 కేసులు నమోదయ్యాయి. మృతి ఐదుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,93,506కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,57,685 మంది కోలుకోగా 5026 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,795కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,39,055కి చేరగా,79,89,703 మంది వరకు కోలుకున్నారు.1,48,426మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,977కి చేరింది.అందులో 67,58,761మంది కోలుకున్నారు.71,591మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,127కి చేరింది.

# ముందు క్షమాపణ చెప్పి ఆ తర్వాతే మాట్లాడు: బిజెపి



**న్యూఢిల్లీ, మార్చి 17:** తీవ్ర ఆందోళనల మధ్య పార్లమెంట్ సమావేశాలకు అంతరాయం ఏర్పడుతోంది. ప్రధాన పార్టీల సభ్యుల ఆందోళనలతో వరుసగా రెండోరోజూ కూడా ఉభయ సభల నిర్వాహణ కష్టతరంగా మారింది. భారత ప్రజాస్వామ్యంపై లండన్‌లో ప్రసంగించిన రాహుల్ గాంధీ, క్షమాపణలు చెప్పిన తర్వాతే ప్రసంగించేందుకు అనుమతిస్తామని బిజెపి స్పష్టంచేస్తోంది. ఇకవైపు రాహుల్ కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రసంగంలపై బిజెపి క్షమాపణలు కోరుతోంది. మరోవైపు అదానీ-హిండెన్‌బర్గ్ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణకు డిమాండ్ చేస్తున్నాయి ప్రతిపక్షాలు. ఈ క్రమంలో శుక్రవారం కూడా బిజెపి-కాంగ్రెస్ నినాదాల మధ్య ఉభయ సభలు వాయిదా పడ్డాయి. కింటి రోజు మైకులను ఆఫ్ చేశారు. శుక్రవారం ఏమో ఏకంగా సభలనే నడవకుండా చేశారు. ప్రధాని మోడీ స్నేహితుడిని అంటే అదానీని ఉద్దేశిస్తూ, పార్లమెంట్‌నే మూగబోయేలా చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ తన ట్విట్టర్ పేజీలో ట్వీట్‌చేసింది. తనను మాట్లాడనిస్తే తన లండన్ ప్రసంగంపై వివరణ ఇస్తానంటూ రాహుల్ గాంధీ చెబుతుండగా, మరోవైపు ముందు జాతికి క్షమాపణ చెబితే రాహుల్ గాంధీని మాట్లాడేందుకు అనుమతిస్తామని చెబుతోంది. ఈ తరుణంలో పోటాపోటీ నినాదాలతో పార్లమెంట్ కార్యకలాపాలు నిలిచిపోతున్నాయి.



# 70వేల కోట్ల రక్షణరంగ కొనుగోళ్లకు ఆమోదం

**న్యూఢిల్లీ,మార్చి 17:** రక్షణరంగ కొనుగోళ్లమండలి తాజాగా 70,500 కోట్ల ప్రనతిపాదనలకు ఆమోదం తెలిపింది. అత్యవసర కొనుగోళ్లకు సంబంధించి ఈ ప్రతిపాదనలను ఆమోదించినట్లు ప్రకటించింది. కొన్ని ప్రాజెక్టులు పూర్తికి సుదీర్ఘ వ్యవధి పడుతుండగా దేశీయ డిజైన్ అభివృద్ధి ప్రాజెక్టులకు కూడా ఆమోదం లభించింది. ప్రత్యేకించి మెరైన్ డీజిల్ ఇంజన్లను దేశీయంగానే అభివృద్ధిచేయాలనినిర్ణయించారు. అవసరానికి అనుగుణంగా ఆమోదం (యాక్సెప్టెన్స్ ఆఫ్ నెసెసిటీ)దేశీయంగా డిజైన్‌చేసిన అభివృద్ధిచేసిన ఉత్పత్తిచేసిన సామగ్రినే కొనుగోళ్లకు ప్రస్తుత ఎఒఎన్ ఆమోదం తెలిపింది. మొత్తంప్రతిపాదనల్లో భారతీయ నౌకాదళం ప్రతిపాదనలే 56వేల కోట్లవరకూ ఉన్నాయి. బ్రహ్మోస్ క్రూయిస్ క్షిపణులు, శక్తి ఎలక్ట్రానిక్ యుద్ధభేరి వ్యవస్థలు, యుటిలిటీ హెలికాప్టర్లు, మారిటైమ్ హెలికాప్టర్లు వంటివి ఉన్నాయని రక్షణ మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అవసరాన్ని బట్టి కొనుగోళ్ల విధానం అంటే ఇప్పటివరకూ కొనసాగిన సుదీర్ఘ కొనుగోళ్లప్రక్రియను కుదించినట్లేనని అధికారులు చెపుతున్నారు. వైమానికదళానికి సంబంధించి దేశీయంగా తయారయిన ఎల్‌ఆర్‌సా ఆయుధాలు, ఎస్‌యు30 ఎంకె యుద్ధవిమానాలు, దేశీయంగా తయారయిన ఆర్టిలరీ తుపాకీ వ్యవస్థలు, అత్యంత అధ్వాన్న వాతావరణంలోనూ పనిచేసే వాహనాలు, జిటివి వాహనాలు సైన్యంకోసం కొనుగోలుకు ఆమోదం తెలిపింది. ప్రత్యేకించి నావికాదళంలో మేక్‌వన్ కేటగిరీలో డీజిలింజన్ తయారీకి ఆమోదం లభించింది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యసాధనలోభాగంగా ఈ ఉత్పత్తిని దేశీయంగానే కొనసాగించడం స్వయంసమృద్ధికి నిదర్శనంగా నిలుస్తుం దన్నారు. ఇక సైనికదళాలకోసం ధనుష్ గన్ వ్యవస్థలను, కె9 వజ్రా టి తుపాకి వ్యవస్థలనుంచి ఆధునీకరణదిశకు తీసుకువెళుతున్నట్లు తెలిపారు. 155ఎంఎం, 52 కాలిబర్ అటాగ్స్ తుపాకులతోపాటు భారీ రవాణా వాహనాలు, సాధారణ రవాణా వాహనాల కొనుగోలుకు కూడా ఆమోదం తెలిపింది. అలాగే హిందూస్థాన్ ఏరోనాటిక్స్‌నుంచి ఆధునిక తేలికపాటి హెలికాప్టర్లకొనుగోలుకు సైతంఅనుమతులు మంజూరుచేసింది.

# వందరోజుల తర్వాత దేశంలో 796 కొత్తకేసులు నమోదు

**న్యూఢిల్లీ, మార్చి 17:** సుదీర్ఘకాలం తర్వాత దేశంలో గడచిన 24 గంటల్లో ఒక్కసారిగా కొత్తకేసులు పెరిగాయి. 796 మందికి వైరస్‌సోకినట్లు కేంద్ర ఆరోగ్యశాఖప్రకటించింది. క్రియాశీల కేసులు కూడా ఐదువేలకుపైగా దాటాయి. సుమారు 109 రోజుల తర్వాత దేశంలో కేసులు పెరుగుతున్నట్లు కేంద్రం గుర్తించి ఆయా రాష్ట్రాలను అప్రమత్తంచేసింది. ప్రస్తుతం కరోనా కేసులు దేశంలో 4.46,93,506వరకూ ఉన్నాయి. మరణాలుసైతం 5,30,795వరకూ ఉన్నట్లు తేలింది. తాజాగా ఐదుగురు వైరస్‌తోనే మృతిచెందినట్లు ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది. కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, పుదుచ్చేరి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఒక్కోకేసు చొప్పున నమోదయ్యాయి. దేశంలోక్రియాశీల కేసులు 5026వరకూ ఉన్నాయి. మొత్తం కేసుల్లో 0.01శాతంగా ఉన్నాయి. దేశంలో కరోనా రికవరీరేటు 98.80శాతంగా ఉన్నట్లు ఆరోగ్యశాఖప్రకటించింది. మరణాలరేటు కూడా 1.19శాతంగా ఉంది. ఆరోగ్యశాఖ వెబ్‌సైట్‌లో వివరాలప్రకారం దేశంలో ఇప్పటివరకూ 220.64 కోట్లవరకూ వ్యాక్సిన్‌డోసులు వేసినట్లు స్పష్టం అవుతోంది. దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక వ్యాక్సినేషన్ కార్యాచరణ మంచి ఫలితాలిచ్చింది.

# ప్రధాని మోడీపై కాంగ్రెస్ ఎంపి సభా హక్కుల ఉల్లంఘన నోటీస్



**న్యూఢిల్లీ, మార్చి 17:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, ఎంపి సోనియా, రాహుల్‌గాంధీలపై ప్రధాని మోడీ అభ్యంతరకర వ్యాఖ్యలుచేసారని ఆయనపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానానికి రాజ్యసభ ఎంపి కెసి వేణుగోపాల్ నోటీసులు ఇచ్చారు. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌ధంకర్‌కు వేణుగోపాల్ తన నోటీసులు అందచేసారు. రాజ్యసభా కార్యక్రమాలు విధివిధానాలునైతిక ప్రవర్తన నిబంధన 188 ప్రకారం ఈ,నోటీసును ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రసంగంలోమోడీ అభ్యంతరకర వ్యాఖ్యలుచేసారన్నారు. నెహ్రూ కుటుంబాన్ని ప్రత్యేకించి సోనియా, రాహుల్ గాంధీలను కించపరిచేవిధంగా వ్యాఖ్యలుచేసారన్నారు. సభా హక్కుల ఉల్లంఘనకిందకు వస్తుందని వేణుగోపాల్‌చెప్పారు. గతనెలలో ప్రధానిమోడీ సభలోప్రసంగిస్తూ నెహ్రూ గాంధీ కుటుంబాలను వేలెత్తిచూపిస్తూ అనేక పథకాలకు వారిపేర్లను పెట్టుకున్నారని, అయితే వారంతా నెహ్రూను ఇంటిపేరుగా పెట్టుకునేందుకు మాత్రం భయపడుతున్నారని ఎద్దేవాచేసారు. నెహ్రూ గాంధీ కుటుంబాల 600 ప్రభుత్వపథకాలకు వారిపేర్లుపెట్టారని ప్రధానిమోడీపేర్కొన్నారు. అయితే భావితరాల నేతలు నెహ్రూను ఇంటిపేరుగా పెట్టుకునేందుకు ఎందుకు సంకోచిస్తున్నారని వారికి ఎందుకంత భయమని మోడీ ఎద్దేవాచేసిన సంగతి తెలిసిందే. కొన్ని తరాల వ్యక్తుల అవిరళ కృషితోనే భారత్ నిర్మాణం జరిగిందని గుర్తుచేసుకోవాలంటూ కాంగ్రెస్ నేతలనుద్దేశించి మోడీచేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని వేణుగోపాల్ సభా హక్కుల ఉల్లంగన నోటీసులు ఇచ్చారు.

# 14.98 లక్షల ఎంఎన్‌రేగా కార్మికులకు నో ఆధార్‌లింక్ వీరికి జీతాలు ఎలా చెల్లిస్తారని లోక్‌సభలో ఖర్గే ధ్వజం

**న్యూఢిల్లీ, మార్చి 17:** దేశంలో ఎంఎన్‌రేగా పథకానికి సంబంధించి వేలాది ఖాతాలను ఆధార్‌తో లింక్‌చేయలేదని దీనివల్ల దినసరి కూలీలు ఈ పథకం ఫలితాలు పొంద లేకపోతున్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే ఆరోపించారు. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం కావాలనే వీరి ఖాతాలను ఆధార్‌తో లింక్ చేయలేదన్నారు. ఆధార్‌లింక్ అయిన చెల్లింపు వ్యవస్థ తప్పనిసరిచేసిన తరుణంలో కార్మికులు వారి వేతనాలను పొందలేకపోతున్నారని ఆయన విమర్శించారు. దీనివల్ల ఆధార్ లింకింగ్‌కు గడువుతేదీ ముగిసిందని ఫలితంగా కార్మికులకు వేతనాలు అందడంలేదన్నారు. 14.98లక్షల ఎంఎన్‌రేగా కార్మికులు ఇప్పటికీ ఆధార్‌తో లింక్ కాలేదన్నారు. ఈ కార్మికులకు ఈ నెలాఖరువరకూ మాత్రమే గడువు ఇచ్చా రని, ఆ తర్వాత వీరికి వేతనాలు అందుతాయా లేక ప్రధాని వీరికి రిక్తహస్తం చూపిస్తారా అని ప్రశ్నించారు.



కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీపై బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా విమర్శలను ఆయన తిప్పికొట్టారు. భారత సార్వ భౌమత్వాన్ని కించపరు స్తున్నారని రాహుల్‌పై విమర్శలు చేస్తున్నారని, అంతేకాకుండా జాతివ్యతిరేక నేతగా మారుతున్నారన్నట్లు చెపు తున్నారని ఖర్గే ధ్వజ మెత్తారు. రాహుల్ ఎప్పు డైనా దేశవ్యతిరేకిగా ఉన్నారా అని అన్నారు. ప్రజాస్వా మ్యంలో దేశ వ్యతిరేకతపై ఎప్పుడైనా చర్చలుజరిపారా అని ప్రశ్నించారు. బిజెపి నాయకులే దేశవ్యతిరేకులని, భారత స్వాతంత్ర్య సంగ్రా మంలో ఎప్పుడూ పాల్గొనలేదని అన్నారు.అయితే వారుమాత్రం ఇతరులను దేశవ్యతిరేకులని పేర్కొంటుం టారని ఎద్దేవాచేసారు. నిరుద్యోగం, ద్రవ్యో ల్బణం పెరుగుదల సమస్యలను పక్కదారి పట్టించేందుకు బిజెపినేతలు రాహుల్‌ను తెరపైకి తెస్తున్నాని ఎద్దేవాచేసారు. పార్లమెంటులో రాహుల్ మాట్లాడేందుకు ఎందుకు ఆమోదించరని, ఎందుకు స్వాగతించరని ఖర్గే ప్రశ్నించారు. ఆదానిపై జెపిసి దర్యాప్తునకు అంగీకరించకుండా ఉండేందుకే పార్లమెంటులో ఈరగడను లేవనెత్తుతున్నారని అన్నారు. అధికారపక్షానికి నిరుద్యోగం, ద్రవ్యోల్బణంపై చర్చించే ధైర్యం లేదన్నారు. భారత్‌కు వ్యతిరేకంగా గతంలోమోడీ అనేక సందర్భాల్లో మాట్లాడలేదా అని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పే ప్రసక్తేలేదని అన్నారు. లండన్‌లో రాహుల్ దేశానికివ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిరాన బేషరతుగా క్షమాపణలు చెప్పాలని బడ్జెట్ సమావేశాల్లో బిజెపి ఎంపిలు పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. అలాగే విపక్ష ఎంపిలు కూడా ఆదాని వ్యవహారంపై జెపిసి దర్యాప్తుజరిపించాలని పట్టు బడుతున్నాయి.



# నాలుగేళ్ల తర్వాత తొలిసారిగా రష్యాను సందర్శించనున్న జిన్‌పింగ్

**చైనా, మార్చి 17:** చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వచ్చే వారం రష్యాను సందర్శిస్తారని బీజింగ్ మంత్రిత్వ శాఖ తెలిపింది. దాదాపు నాలుగేళ్ల తర్వాత జిన్‌పింగ్ తొలిసారిగా రష్యాలో పర్యటించనున్నారు. ఆయన చివరిసారిగా 2019లో రష్యాను సందర్శించారు. అయితే జిన్‌పింగ్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆహ్వానం మేరకు మార్చి 20 నుంచి మార్చి 22 వరకు రష్యాలో పర్యటించనున్నట్లు సమాచారం. ఈ పర్యటనలో వ్యూహాత్మక సహకారంపై ఇరు దేశాల అధ్యక్షులు చర్చించనున్నారు. అలాగే అంతర్జాతీయ వేదికపై రష్యా, చైనాల మధ్య సమగ్ర భాగస్వామ్యం వ్యూహాత్మక సహకారాన్ని మరింతగా పెంపొందించడంపై ఇరువురు నేతలు చర్చిస్తారని రష్యా పేర్కొంది. ఉక్రెయిన్‌పై రష్యా దాడికి దిగిన యేడాది తర్వాత జరుగుతున్న చైనా అధ్యక్షుడు తొలి పర్యటన. ఒక వైపు యుఎస్ దాని మిత్ర దేశాలు రష్యాకు రహస్యంగా ఆయుధాలు మద్దతు అందిస్తోందంటూ చైనాపై ఆరోపణలు గుప్పించాయి. అదీగాక చైనా, రష్యా ఆరోపణలకు ఆజ్యం పోశాయి. కానీ చైనా మాత్రం వాటన్నింటిని ఖండిస్తూ తాము తటస్థవైఖరిని అవలంభిస్తున్నాం అని నొక్కి చెబుతోంది. అంతేకాకుండా గత నెలలో చైనా యుద్ధంపై 12 పాయింట్ల పొజిషన్ పేపర్లో అన్ని దేశాల సార్వభౌమాధికారం కోసం చర్చలత సమస్యను పరిష్కరించుకోవాలంటూ రష్యా ఉక్రెయిన్ దేశాలకు పిలుపునిచ్చిన విషయం విదితమే. ఇదిలా ఉండగా, చైనా విదేశాంగ మంత్రి ఉక్రెయిన్, రష్యాలను వీలైనంత త్వరగా శాంతి చర్చలు పునః ప్రారంభించాలని కోరారు. అలాగే అన్ని దేశాలు సంయమనం పాటిస్తాయని, వీలైనంత త్వరితగతిన శాంతి చర్చలు ప్రారంభించి పరిష్కార మార్గంలోకి రావాలని ఆశిస్తున్నామని చైనా విదేశాంగ మంత్రి క్విన్ గ్యాంగ్ ఫోన్‌లో ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి డిమిట్రో కులేబాలో అన్నారు.

# అమెరికాలో భారతీయ నటుడిపై కత్తితో దాడి

**వాషింగ్టన్, మార్చి 17:** అమెరికాలో భారతీయ నటుడిపై కత్తితో దాడి జరిగింది. అమెరికాలో పంజాబీ నటుడు అమన్ ధలివాల్‌పై గుర్తుతెలియని ఆగంతకులు కత్తితో దాడికి పాల్పడ్డారు. దీంతో అమన్ ధలివాల్‌కు గాయాలయ్యాయి. దీంతో అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. అమన్ ధలివాల్ గురువారం కాలిఫోర్నియాలోని ప్లానెట్ ఫిట్‌నెస్ జిమ్‌లో వర్కవుట్ చేస్తుండగా, దాడి జరిగింది. కొంత మంది గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడికి దిగారు. చుట్టు పక్కల ఉన్నవారు అక్కడికి చేరుకునే వరకే నిందిఉతలు తప్పించుకున్నారు. కింద పడిపోయిన అమన్ ధలివాల్‌ను దగ్గర్లోని ఓ ఆసుపత్రికలో అడ్మిట్ చేశారు. అయితే అమన్ ధలివాల్‌పై ఎవరు దాడి చేశారు. ఎందుకు దాడి చేశారు అనేది తెలియరాలేదు. అయితే అతనిపై దుండగులు దాడిచేస్తున్న దృశ్యాలు జిమ్‌లో ఉన్న సిసి కెమెరాలో రికార్డు అయ్యాయి. ప్రస్తుతం ఆ విడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అమన్ ధలివాల్ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది. అయితే ఈ విషయమై ఆయన కుటుంబసభ్యులు, వైద్యులు ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు.

# కలెక్టర్ అనుమతిలేకుండానే ఎస్సీఎస్టీ భూముల సేకరణ

## యుపిలో యోగి ప్రభుత్వం చట్టసవరణ



**లక్నో, మార్చి 17:** యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. భిన్నంగా ఆలోచిస్తూ ఉత్తరప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాడు. తాగా పట్టణాల్లో ప్రజలు నివాస అవసరాలకు అనుగుణంగా నిబంధనలు సవరించారు. యుపిలో రాజ్యాంగంలోని సెక్షన్ 42 ప్రకారం ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీల నుంచి భూమిని కొనుగోలు చేయాలంటూ కలెక్టర్ అనుమతి తీసుకోవాలి. అయితే ఇక నుంచి ఎస్సీ, ఎస్టీల నుంచి భూమి కొనుగోలు చేయడానికి కలెక్టర్ అవసరం లేదని నిబంధన మార్చారు. సెక్షన్ 42లో యోగి ప్రభుత్వం మార్పులు చేస్తోంది. ఉత్తరప్రదేశ్ టౌన్‌షిప్ పాలసీ-2023ని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. కొత్త టౌన్‌షిప్ విధానం ప్రకారం, యుపిలో దళితులు, షెడ్యూల్డ్ తెగల భూమిని సేకరించడానికి ఇకపై కలెక్టర్ అనుమతి అవసరం లేదు. ఇదేకాకుండా 12.5 ఎకరాల స్థలంలో టౌన్‌షిప్ ఏర్పాటు చేయడానికి కూడా యోగి ప్రభుత్వం అవకాశం కల్పించింది. టౌన్‌షిప్ ఏర్పాటుకు రిజిస్ట్రీపై 50శాతం తగ్గింపు ఇవ్వాలని నిర్ణయించింది. నిజానికి ఉత్తరప్రదేశ్‌లో హైటెక్ టౌన్‌షిప్ విధానం ముగిసింది. పాత విధానం ప్రకారం ఇంటిగ్రేటెడ్ పాలసీలో 500 ఎకరాలు, హైటెక్‌లో 1500 ఎకరాలు తప్పనిసరి. ఇప్పుడు కొత్త విధానం ప్రకారం ప్రతిపాదిత విధానంలో 2 లక్షల లోపు జనాభా ఉన్న నగరంలో కనీసం 12.5 ఎకరాలు, ఇతర నగరాల్లో 25 ఎకరాల స్థలంలో కాలనీ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వనున్నారు. కాలనీ లోపలికి వెళ్లాలంటే 24 మీటర్లు, 12 మీటర్ల రోడ్డు తప్పనిసరి నిబంధన చేర్చారు. ఉత్తరప్రదేశ్‌లో క్రీడా సముదాయాలు కూడా నిర్మించాలని యోగి ప్రభుత్వం నిర్ణయించింది. 10 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాల్లో అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది.

అలాగే ఆయా నగరాల్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ పాటు ఫిల్మ్ సిటీ, ఐటి సిటీ, మెడిసిటీ, ఎడ్యూకేషన్ సిటీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. నోయిడా రోడ్లను రూపొందించిన విధంగా అన్ని నగరాల రోడ్లను అభివృద్ధి చేయనున్నారు.



# ప్రధాని కార్యాలయ అధికారినంటూ హడావుడి చివరికి కటకటాలపాలైన వైనం

శ్రీనగర్, మార్చి 17: తాను ప్రధానమంత్రి కార్యాలయ అధికారినంటూ గుజరాత్‌కు చెందిన ఓ వ్యక్తి జమ్మూకశ్మీర్ యంత్రాంగాన్ని మాయచేశాడు. అక్కడి ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించాడు. ఫైవ్‌స్టార్ వసతి, బుల్లెట్ ప్రూఫ్ వాహనం, జడ్ ప్లస్ భద్రతతో హల్‌చల్‌చేశాడు. సరిహద్దుల్లోని సున్నిత ప్రాంతాల్లో పర్యటించాడు. చివరికి పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యాడు. జమ్మూకశ్మీర్ పోలీసులు వెల్లడించిర వివరాల ప్రకారం, ఆ వ్యక్తి పేరు కిరణ్ భాయ్ పటేల్. పిఎంఒ అడిషనల్ డైరెక్టర్ అని తనను తాను జమ్మూకశ్మీర్ అధికారులకు పరిచయం చేసుకున్నాడు.

ఈ క్రమంలో గత అక్టోబర్ నుంచి ఈ కేంద్రపాలిత ప్రాంతంలో పర్యటిస్తున్నట్లు సమాచారం. అలాగే నియంత్రణ రేఖకు సమీపంలోని ఉరిలోని కమాన్ పోస్టు నుంచి శ్రీనగర్‌లోని లాల్ చౌక్‌కు వెళ్లాడు.

# జోడో యాత్రలో వ్యాఖ్యలపై రాహుల్‌కి ఢిల్లీ పోలీసుల నోటీసులు

**న్యూఢిల్లీ, మార్చి 17:** భారత్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శ్రీనగర్‌లో మహిళల సమస్యల గురించి చేసిన వ్యాఖ్యలపై ఢిల్లీ పోలీసులు ఆయనకు నోటీసులు జారీచేశారు. శ్రీనగర్‌లో రాహుల్ ' మహిళలు ఇప్పటికీ లైంగిక వేధింపులకు గురవుతున్నారు' అని వ్యాఖ్యానించారు. బాధితుల వివరాలు ఇస్తే తాము చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. రాహుల్ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో వచ్చిన పోస్టుల ఆధారంగా పోలీసులు రాహుల్‌కు పలు ప్రశ్నలతో కూడిన నోటీసు పంపించారు. లైంగిక వేధింపుల గురించి ఆయనను సంప్రదించిన మహిళల గురించిన వివరాలు ఇవ్వాలని కోరారు. శ్రీనగర్‌లో భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, ' మహిళలపై ఇప్పటికీ లైంగిక వేధింపులు జరుగుతున్నాయని విన్నాను' అన్నారు. సదరు బాధితుల వివరాలను తెలియచేయాలని, తద్వారా వారికి భద్రత కల్పించవచ్చని పోలీసులు పేర్కొన్నారు. చట్ట ప్రకారం నోటీసుకు తగిన సమయంలో స్పందిస్తామని కాంగ్రెస్ తెలిపింది. ప్రధాని మోడీ, అదానీల సంబంధాలపై రాహుల్ గాంధీ ప్రశ్నలతో ఈ ప్రభుత్వం తన పోలీసుల వెనుక దాక్కుంది. భారత్ జోడో యాత్ర పూర్తయిన 45 రోజుల తర్వాత ఢిల్లీ పోలీసుల నోటీసుల ద్వారా మహిళల వివరాలను కోరుతోంది. రాహుల్‌ను కలిసిన మహిళలు ఎవరు? వారు ఎదుర్కొన్న హింస ఏమిటని అడుగుతోంది. మేము నోటీసులకు చట్ట ప్రకారం తగిన సమయంలో స్పందిస్తాము. ప్రభుత్వం భయాందోళనలో ఉన్నట్లు ఈ నోటీసు ద్వారా అర్థం అవుతోంది.

# క్షీణించిన విదేశీ కరెన్సీ

**ముంబయి, మార్చి 17:** భారత విదేశీ కరెన్సీ ఖజానా క్షీణిస్తోంది.ఈనెల పదవ తేదీతో ముగిసిన వారంలో రెండు బిలియన్ డాలర్లకుపైగా క్షీణించాయి. 560 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు భారతీయ రిజర్వుబ్యాంకుప్రకటించింది. అంతకుముందు వారంలో 562.40 బిలియన్ డాలర్లుంటే ఈ వారంలో కేవలం 560 బిలియన్ డాలర్లు మాత్రమేఉన్నట్లు రిజర్వుబ్యాంకు ప్రకటించింది. డాలరుతో రూపాయి మారకం విలువలు రోజు రోజుకూ మారుతుండటంతో డాలర్‌కొనుగోళ్లకుగాను మార్కెట్ ప్రమేయంతో రిజర్వుబ్యాంకు జోక్యంచేసుకుంది.

లాభనష్టాల ఆధారంగా కూడా విదేశీ కరెన్సీ నిల్వలు ఉంటాయని ఆర్‌బిఐ అంచనావేసింది. గతవారంలో డాలరుతో రూపాయి మారకం 0.1శాతం క్షీణించింది.

# భారీ వర్షంతో రైతులకు అపార నష్టం



**జగ్గయ్యపేట, మార్చి 17, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో కురిసిన భారీ వర్షం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలు జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలులలోని గ్రామాల్లో కురిసిన వర్షాలతో ఆరుగాలం శ్రమించిన రైతులు కోలుకోలేని రీతిలో దెబ్బతిన్నారు. కల్లాల్లో ఆరబోసివున్న మిర్చి, మొక్కజొన్న తడిసి ముద్దకావటంతో చేతికి వచ్చిన పంట ఫలితానికి రాకపోవటంతో హతాశులయ్యారు. మిర్చి ధర ఆకాశానికి తాకుతున్న వేళ భారీ వర్షం రైతుల కంట కన్నీరుకు కారణమైంది. తడిసిన ధాన్యం, మిర్చి, మొక్కజొన్నలను కల్లాల్లో చూస్తూ రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ప్రభుత్వమే ఆదుకోవాలని రైతన్నలు అర్థిస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు

## దళిత ఆదివాసీలకు రాష్ట్ర బడ్జెట్‌లో మొండిచెయ్యి

**విజయవాడ, మార్చి 17, ప్రభాతవార్త :** దళిత బహుజన శ్రామిక యూనియన్ దళిత ఆర్థిక అధికార ఆందోళన వారి సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం 279వేల 279కోట్ల అంచనాలతో విడుదల చేసిన వార్షిక బడ్జెట్‌లో, మొత్తం డెవలప్‌మెంట్ స్కీమ్స్‌కి వినియోగించాల్సిన బడ్జెట్ 1,59,721, ఇందులో ఎస్సీలకు 16.4% జనాబా నిష్పత్తి ప్రకారం 26194 కోట్లు కేటాయించాల్సి ఉండగా, ఎస్టీలకు 5.3% జనాబా నిష్పత్తి ప్రకారం కోట్లు కేటాయించాల్సి ఉండగా 6929 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నది. జనాబా నిష్పత్తి ప్రకారం కేటాయింపులు ఇవ్వకపోవడం వల్ల దళిత ఆదివాసీలు 7775 కోట్లు నష్టపోయారు. ఈ దళితులకు మిగిలింది మొండిచెయ్యేనన్నారు. ఎస్సీల సంక్షేమం కోసం కేటాయించిన నిధుల్లో కూడా అత్యధికంగా సాధారణ పథకాలకు 11వేల 67కోట్లు కేటాయించి దళితులకు నేరుగా ఉపయోగపడని లక్షేతము కాని పథకాలకు మాత్రం 8938 కోట్లు కేటాయించారు. ఎస్టీల సంక్షేమం కోసం కేటాయించిన బెడ్జెట్‌లో ఎస్టీలకు నేరుగా ప్రత్యక్ష ప్రయోజనం చేకూరాలని పథకాలకు 3859 కోట్లు కేటాయించడం వలన దళిత ఆదివాసీల్లో ఆర్థిక అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. గత 5 సంవత్సరాల బడ్జెట్ ఇదే వాస్తవాన్ని తేటతెల్లంచేస్తోంది.

ఇలా చేయడం వలన దళిత ఆదివాసీలు 14926 కోట్లు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీఎస్టీ ఉపప్లాన్ హామీ పెన్షన్ పెట్టి కామన్ సమగ్ర శిక్ష అభియాన్ వంటి సాధారణ పథకాలతో పాటు నవరత్నాలకు ఎస్సీ, ఎస్టీ కాంపొనెంట్ నిధులను మళ్లించారని తప్పు ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక పథకాలు గాని కొత్త పథకాలు గాని బడ్జెట్లో ప్రవేశపెట్టకపోవడం విచారకరం. ప్రయివేటు కాలేజీల్లో పిజి చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెనకు నిధులు కేటాయించకపోవడంతో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల్లో ఫలించిన వైఎస్సార్సీ వ్యూహం

### రెండు స్థానాలు అధికారపార్టీ ఖాతాలోకే

**అనంతపురం, మార్చి 17 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో ఇటీవల జరిగిన రెండు ఉపాధ్యాయ ఎంఎల్సి స్థానం ఎన్నికల్లో వైసిపి వ్యూహం ఫలించినట్లు కనిపిస్తోంది. ఎన్నికలు జరిగిన రెండు స్థానాలను వైసిపి మద్దతు ఇచ్చిన అభ్యర్థులే విజయం సాధించడం విశేషం. తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నికల్లో వైసిపి మద్దతు పలికిన నెల్లూరు జిల్లాకు చెందిన పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయం సాధించారు. కృష్ణ, చైతన్య విద్యాసంస్థల అధినేతగా ఆయనకు పేరుంది. నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థలతో సంబంధాలు వున్నాయి. అందులో భాగంగా వైసిపి మద్దతుతో పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పోటీ చేసి పిడిఎఫ్ అభ్యర్థి బాబురెడ్డిపై గెలుపొందారు. అదేవిధంగా పశ్చిమరాయలసీమ శాసనమండలి స్థానంలో వైసిపి మద్దతుతో పోటీ చేసిన ప్రైవేటు స్కూల్స్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రామచంద్రారెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసులురెడ్డిపై 165 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఏ అభ్యర్థికి సరైన మెజార్టీ రాకపోవడంతో ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టారు. చివరికి తక్కువ ఓట్లతో వైసిపి అభ్యర్థి బయటపడ్డాడు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన ఒంటేరు శ్రీనివాసులురెడ్డి తుదివరకు గట్టిపోటీ ఇచ్చారు. ఆయనకు వచ్చిన ఓట్లను చూస్తే పోరాడి ఓడినట్లు అయింది. పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన కత్తి నరసింహారెడ్డి మూడవస్థానంలో నిలిచారు. ఇదిలా వుండగా ఎన్నికలు జరిగిన రెండు ఉపాధ్యాయ ఎంఎల్సి స్థానాల్లో వైసిపి గెలవడం విశేషం. అయితే ప్రైవేటు స్కూళ్లు, ప్రైవేటు కళాశాలల టీచర్లు, అధ్యాపకులు ప్రధానంగా ఓట్లు వేయడం ద్వారానే వైసిపి మద్దతుదారులు గెలిచారనే అభిప్రాయం వుంది. వైసిపి ప్రభుత్వంపై ప్రభుత్వ టీచర్లలో వ్యతిరేకత వుండడాన్ని దృష్టిలో వుంచుకుని వైసిపి ప్రభుత్వం ప్రైవేటు స్కూల్ టీచర్లకు ఓటు హక్కు కల్పించి వారు కూడా ఎన్నికల్లో పాల్గొనేలా చేయడంలో వైసిపి సక్సెస్ అయింది. అందుకే ఫలితాలు వచ్చాయన్న అభిప్రాయం వుంది. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే టీచర్లు, ప్రధానోపాధ్యాయులు, వివిధ ఉద్యోగ సంఘాల గొడుగుల కింద వుండడం ఆయా ఉద్యోగ సంఘాలు వేర్వేరుగా పోటీ చేయడం తదితర కారణాల వల్ల ఓట్లలో చీలికి వచ్చి పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, హెడ్‌మాస్టర్ల అసోసియేషన్, తదితర సంఘాల తరుపున పోటీచేసిన అభ్యర్థులు ఓడిపోయారనే అభిప్రాయం వుంది.

**ఫలించని రూపాయి డాక్టర్ ప్రయత్నం :**

పశ్చిమరాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగిన డాక్టర్ చామల అనిల్‌వెంకటప్రసాద్‌రెడ్డి అలియాస్ రూపాయి డాక్టర్‌కు ఎన్నికల్లో దాదాపు 3210 ఓట్లు వచ్చాయి. లండన్‌లో వైద్యవృత్తి విడిచిపెట్టి సామాజిక సేవ చేయాలని ఇండియాకు వచ్చి ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నికల బరిలో దిగారు. ఎన్నికల్లో గెలుపు కోసం గట్టి ప్రయత్నమే చేశాడు కానీ చివరికి ఫలితం దక్కలేదు. తొలి విడత ఓట్ల లెక్కింపులోనే వైసిపి మద్దతుదారుడు ఎంవి రామచంద్రారెడ్డికి 8,846 ఓట్లు రాగా ఇండిపెండెంట్ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసులురెడ్డికి 6,853 ఓట్లు వచ్చాయి. రూపాయి డాక్టర్‌కు 3,212 ఓట్లు రాగా, పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి 4,162 ఓట్లు వచ్చాయి. హెడ్‌మాస్టర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జివి నారాయణరెడ్డికి 1345 ఓట్లు వచ్చాయి. డాక్టర్ ఎస్.మాధవరావుకు 354, దాసరి రామశేషయ్యకు 187 ఓట్లు వచ్చాయి. ఇదిలా వుండగా రాష్ట్రంలో మూడు పట్టభద్రుల ఎంఎల్సి స్థానాలు, రెండు ఉపాధ్యాయ ఎంఎల్సి స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పట్టభద్రుల స్థానాల్లో టిడిపి హవా కొనసాగుతుండడంతో ప్రభుత్వంపై వ్యతిరేక ఓట్ల రూపంలో కనిపిస్తోందని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ ఎన్నికలు ఫలితాలు ప్రభుత్వానికి ఒక ముందస్తు హెచ్చరికలా వున్నాయని అభిప్రాయం వుంది. ఈ గుణపాఠం నుండి తేరుకుని వైసిపి ప్రభుత్వం దిద్దుకోకపోతే రాబోయే రోజుల్లో గడ్డుపరిస్థితులు తప్పవని పరిశీలకులు భావిస్తున్నారు.

## ఎంవిఐపై కొబ్బరి బొండాలు అమ్మే వ్యక్తి దాడి

### వాగ్వాదంతోనే తలెత్తిన ఘర్షణ - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

**కాకినాడ బ్యూరో,మార్చి 17,ప్రభాతవార్త** కాకినాడకు చెందిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.చిన్నారావు విధుల్లో భాగంగా స్థానిక దేవాదాయ శాఖ డీసీ కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం కొబ్బరి బొండాలు అమ్ముతున్న టాటా ఏస్ వాహనం వద్ద ఆగి సదరు వాహనానికి సంబంధించిన పత్రాలను చూపించమని వాహన యజమానిని అడిగారు. వాహన యజమాని పెంటా వెంకట దుర్గాప్రసాద్,ఎంవిఐ చిన్నారావుల మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో కోపోద్రిక్తుడైన వెంకట దుర్గాప్రసాద్ తన దగ్గర ఉన్న కొబ్బరి బొండాలు చెక్కే కత్తితో చిన్నారావుపై దాడి చేశాడు. నగరంలో ఒక్కసారిగా కలకలం రేపిన ఈ ఘటనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఎంవిఐ కారు డ్రైవర్ చేతివేళ్ళు తెగిపడ్డాయి. అడ్డుకునేందుకు వెళ్ళేవారిని తన వద్దకు ఎవ్వరూ రావద్దంటూ కత్తితో బెదిరిస్తూ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చిన్నారావును విచక్షణారహితంగా కత్తితో పలు చోట్ల నరకడంతో తీవ్రగాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వెంకటదుర్గాప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. తీవ్రగాయాలపాలైన ఎంవిఐ చిన్నారావును చికిత్స నిమిత్తం కాకినాడలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కాకినాడ జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు, డి.ఎస్.పి. మురళీకృష్ణారెడ్డి, అడ్మిన్ ఎస్పీ శ్రీనివాస్‌లు కాకినాడ జిజిహెచ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శుక్రారం ఉదయం గం: 8:15ల ప్రాంతంలో వ్యాన్‌పై కొబ్బరి బొండాలు అమ్ముతున్న పెంటా దుర్గాప్రసాద్ అనే వ్యక్తి వద్దకు తనిఖీలో భాగంగా వ్యాన్ రికార్డు, వ్యాన్ ఫిట్నెస్ సర్టిఫికెట్,ఇన్సూరెన్స్ వివరాల గురించి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.చిన్నారావు అడుగగా ఇద్దరి మధ్య ఘర్షణ జరిగిందని,ఈ సమయంలో ఒకరినొకరు తిట్టుకొనగా ఆవేశానికి లోనైన కొబ్బరి బొండాలు అమ్మే వ్యక్తి దుర్గాప్రసాద్ కొబ్బరి బొండాలు చెక్కే కత్తితో చిన్నారావును నరకడం జరిగిందన్నారు. ఘటన జరిగిన కొద్ది నిమిషాలలోనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దుర్గాప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని తీవ్రంగా గాయపడిన చిన్నారావును కాకినాడ జిజిహెచ్‌కు చికిత్స నిమిత్తం తరలించడం జరిగిందని, ఘటనకు సంబంధించి కేసు ధర్యాప్తు చేస్తున్నామని ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు తెలిపారు.

**ఘటన చాలా విషాదకరం :**

**అడిషనల్ ట్రాన్స్‌ఫోర్ట్ కమీషనర్ ఎస్ఎవి.ప్రసాదరావు**

ఉమ్మడి తూర్పు జిల్లాలో సుమారు నాలుగు వందల మంది ట్రాన్స్‌ఫోర్ట్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, ఇలాంటి ఘటనలు జరగడం చాలా విషాదకరమని అడిషనల్ ట్రాన్స్‌ఫోర్ట్ కమీషనర్ ఎస్ఎవి.ప్రసాదరావు అన్నారు. రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పినిపే విశ్వరూప్ ఆదేశాల మేరకు ప్రసాదరావు కాకినాడ చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చిన్నారావుపై దాడి చేయడం చాలా దారుణమన్నారు. ఈ దారుణ ఘటనకు సంబంధించి నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు.

## ఆసక్తికరంగా శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయం

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయం ఆసక్తికరంగా జరుగుతునా న్నయి. పలు అంశాలపై ఆసక్తికర విషయాలని మంత్రులు ,అధికార, విపక్షాల సభ్యుల ప్రశ్నలకు ఒపిగ్గా బదులిస్తున్నారు. శాసనసభలోను మంత్రులు పలు విషయాలను వెల్లడిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో విపక్ష సభ్యులు గందరగోళం సృష్టిస్తున్నా, మంత్రులు సమాధానాలు ఉద్వేగంగా చెబుతున్నారు, టీడీపీ సభ్యులు తమకు అడ్డుతగులుతున్నామంత్రులు వాస్తవాలు చెబుతుంటే తట్టుకోలే సభను తప్పుదారి పట్టించేలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రజలందరికి నాణ్యమైన, ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నట్లు వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ తెలిపారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని 1142 పీహెచ్‌సీలలో 1125 పీహెచ్‌సీలను రూ.670 కోట్లుతో ఆధునీకరించామన్నారు. టీడీపీ హయంలో అయిదు పీహెచ్‌సీలనే కొత్తగా ఏర్పాటు చేసారన్నారు. మా ప్రభుత్వం 88 కొత్త పీహెచ్‌సీలు ఏర్పాటు చేస్తోంది. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెట్టామన్నారు. ప్రతి పీహెచ్‌సీలో కచ్చితంగా 14 మంది వైద్య సిబ్బంది ఉండేలా నియామకాలు చేపట్టామన్నారు. 175 రకాల మందులను ఉచితంగా ఇస్తున్నామన్నారు. దీంతో ఓపీల సంఖ్య పెరిగిందన్నారు. పీహెచ్‌సీలోనే స్క్రీనింగ్ లేబోరేటరీ సదుపాయాలు తీసుకొచ్చామన్నారు. ప్రతి రెండు వేల జనభాకు వైఎస్సార్ విలేజీ హెల్త్ క్లినికస్ తీసుకొచ్చామన్నారు. గంజాయి సాగు నుంచి గిరిజనులకు విముక్తి ఆంధ్ర- ఒడిశా సరిహద్దుల్లో మా ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ పరివర్తన్‌తో అమాయక గిరిజనులను గంజాయి సాగు ఉచ్చు నుంచి కాపాడుతున్నామన్నారు. శాటిలైట్ ఫోటోల సాయంతో ఏజెన్సీ ప్రాంతాల్లోని 8,554 ఎకరాల్లోని గంజాయి, పంటను ధ్వంసం చేసామన్నారు. మాపై విమక్శిస్తున్న ప్రతి పక్షాల శాటిలైట చిత్రాలు చూసైనా వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 10 ఏజెన్సీ మండలాల్లోని గంజాయి సాగులకుండా చేసామన్నారు. ఆరు మండలాల్లోని గిరిజనులు స్వచ్ఛందంగా సాగును వదిలేసారు. వీరందరికి స్వయం ఉపాధితో పాటు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామన్నారు. టీడీపీ హయంలో 200 ఎకరాల్లో మాత్రమే గంజాయిని ధ్వంసం చేసారు

.హోంశాఖ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ దిశ యాప్‌తో ఆపదలో ఉన్న మహిళలను క్షణాల్లోనే రక్షిస్తా_మన్నారు. రహదారులపై మంత్రి దాడిశెట్టిరాజా, సాంఘిక సంక్షేమంపై మంత్రి మెరుగు నాగార్జున, వ్యవసాయశాఖపై మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి మాట్లాడారు.

# కౌంటింగ్ కేంద్రం వద్ద హై టెన్షన్

### - ఓట్లు తారు మారు చేస్తున్నారని వైఎస్సార్సీ అభ్యర్థి ఆరోపణ
### - ఓటమి భయంతోనేనన్న టిడిపి నేత



విలేకర్లతో మాట్లాడుతున్న వెన్నపూస రవీంద్రారెడ్డి

**అనంతపురం సిటీ, మార్చి 17 ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ హోరా హోరీగా కొనసాగుతోంది. గురువారం సాయంత్రం ప్రారంభించిన పట్టభద్రుల ఓట్ల లెక్కింపు శుక్రవారం కూడా కొనసాగింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డిపై స్వల్ప మెజార్టీతో కొనసాగుతున్నారు. 8 రౌండ్లు ముగిసే సమయానికి 14,049 ఓట్ల ఆధిక్యంతో వైసీపీ అభ్యర్థి ముందజంలో ఉన్నారు. అయితే 8వ రౌండ్‌లో 19వ టేబుల్‌లో వైసీపీకి చెందిన ఆరు ఓట్లను టిడిపి నేతల కట్టలలో కలిపేయడంతో వైసీపీ అభ్యర్థి అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఎన్నికల అధికారి పొరపాటు అయిందని చెప్పడంతో వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి ఎన్నికల సంఘానికి కౌంటింగ్ ప్రక్రియపై ఫిర్యాదు చేశారు. స్వల్ప ఓట్ల తేడాతోనే హోరాహోరీగా కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుండటంతో ఇరు పక్షాలు ప్రతి ఓటును ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఒకానొక దశలో పరిస్థితి ఉద్రిక్తం తలెత్తుతుందని భావించిన పోలీసులు ప్రత్యేక సిబ్బందిని బందోబస్తుగా ఏర్పాటు చేస్తున్నారు.

**పోలింగ్ కేంద్రమా.. టీడీపీ కార్యాలయమా..? :**

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వెన్నపూస రవీంద్రారెడ్డి**

జెఎన్‌టియు ప్రాంగణంలో జరుగుతున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌లో టీడీపీ నేతలు పెద్ద ఎత్తున కౌంటింగ్ కేంద్రంలో మోహరించారని, ఇది కౌంటింగ్ కేంద్రమా.. టీడీపీ కార్యాలయమా అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి మీడియా ఎదుట ఆగ్రహం వ్యక్తం చేశారు. 8వ రౌండ్‌లో 19వ టుబుల్‌లో వైఎస్ఆర్‌సిపికి పోలైన ఓట్లను టీడీపీ ఓట్లలో కలిపి వేయడంతో వైసీపీ అభ్యర్థి రవీంద్రారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రంలో సత్యసాయి జిల్లా, కడప జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షులు పార్థసారధి, శ్రీనివాస్‌రెడ్డితోపాటు పలువురు టిడిపి ముఖ్య నేతలు అక్రమంగా తిష్టవేసి కౌంటింగ్ సిబ్బందిపై ఒత్తిడి తీసుకొచ్చి భయాందోళనకు గురి చేస్తున్నారని విమర్శించారు. 19వ టేబుల్‌లో 6 ఓట్లను టీడీపీలో కలిపారని, ఇదే స్థాయిలోనే ఉదయం నుంచి అనేక టేబుళ్లలో జరిగిందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కౌంటింగ్ ప్రక్రియను నిలిపివేసి రీ కౌంటింగ్ జరపాలని రాష్ట్ర ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. టిడిపి నేతలు కౌంటింగ్ కేంద్రంలో సెల్‌ఫోన్లను పెట్టుకుంటున్నా అధికారులు పట్టించుకోక పోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రతి కౌంటింగ్ వద్ద ఇండిపెండెంట్ పాసులు, ఇతరాత్ర పాసులు ధరించి టిడిపి ముఖ్య నేతలు కూర్చుని దౌర్జన్యం చేస్తూ ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. కౌంటింగ్ కేంద్రంలో జరుగుతున్న టీడీఈప నేతల దౌర్జన్యాలను ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. తమ ఓట్లను టీడీపీ నేతల ఓట్లలో కలిపిన విషయాన్ని ఎన్నికల అధికారులు కూడా అంగీకరించారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఓటమి భయంతోనే ఆరోపణలు చేస్తున్నారన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ ఇప్పటి వరకు తానే ముందంజలో ఉన్నానని ఆయన గుర్తు చేశారు.

ఓటమి భయంతోనే ఆరోపణలు : టిడిపి కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి కౌంటింగ్ ప్రక్రియలో టిడిపి నేతలు దౌర్జన్యాలు చేస్తున్నారని వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డి చేసిన ఆరోపణలను కడప పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి ఖండించారు. రాష్ట్రంలో జరిగిన మూడు పట్టభద్రుల ఎన్నికల్లో రెండు చోట్ల టిడిపి అభ్యర్థులు విజయవం సాధించబోతున్నారని,

పశ్చిమ రాయలసీమ స్థానంలో కూడా టీడీపీ విజయం సాధిస్తుందన్న భయంతోనే వైసీపీ అభ్యర్థి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రెండో ప్రాధాన్యత ఓట్లు టీడీపీకి అత్యధికంగా పడ్డాయని, రెండో ప్రాధాన్యత ఓట్లతో టిడిపి అభ్యర్థి విజయవం సాధించబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజల్లో ప్రభుత్వంపై మొదలైన వ్యతిరేకత

### - రాష్ట్రంలో సైకో పాలన నడుస్తోంది
### - ఎమ్మెల్సీల గెలుపుతోనే వైఎస్సార్సీకి రోజులు దగ్గరపడ్డాయి
### - టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



**మదనపల్లె మార్చి 17, ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలతో విసిగి వేసారి పోతున్న రాష్ట్ర ప్రజలు ప్రభుత్వంపై పూర్తి స్థాయిలో వ్యతిరేకత చూపుతున్నారని రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సైకోలా వ్యవహరిస్తున్నారని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుతోనే వైకాపా పార్టీకి రోజులు దగ్గర పడ్డాయని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం తంబళ్లపల్లె నియోజకవర్గం ములకల చెరువు మండల కేంద్రంలో తంబళ్లపల్లె నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెదేపా ఇన్‌ఛార్జి జి.శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో పాల్గొన్న లోకేష్ తెదేపా శ్రేణులనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం నింపేందుకు కుప్పం నియోజకవర్గంలో పాదయాత్ర మొదలు పెట్టి అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తూ 4వేల కి.మీ యువ గళం పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీఎం పీఠం కోసం ప్రజలకు ఎన్నో అబద్ధపు వాగ్దానాలు చేసిన జగన్ సీఎం అయ్యాక వాటిని పక్కన పెట్టి ప్రజలను మోసం చేశారన్నారు. ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం రాష్ట్రంలో తాలిబన్ల పరిపాలన కొనసాగిస్తున్నట్లుందని తెలిపారు. సీఎం అయిన వారం రోజుల్లోనే ప్రభుత్వ ఉద్యోగుల సీపీఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా వాటి గురించి పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం నిషేధం అమలు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చి రాష్ట్రంలో ఎక్కడ చూసినా కల్తీ మద్యాన్ని అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఉన్న కార్పొరేషన్లు పూర్తిగా తొలగించి వారికి అన్యాయం చేయడం జరిగిందన్నారు. 45 సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేదలకు పింఛను సరఫరా చేస్తానని హామీ ఇచ్చి ఇంత వరకు పట్టించుకోలేదన్నారు. ఉన్న పాఠశాలలను కూడా మూసివేస్తూ విదేశీ విద్య కూడా రద్దు చేసిన ఘనత జగన్‌కు దక్కిందన్నారు. ఎన్నికల ముందు రైతులు పండించిన పంటలను ప్రభుత్వం గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చి వాటిని కొనుగోలు చేసే పనులు పక్కన పెట్టి రైతుల బోర్లకు మీటర్లు బిగించే పనులు చేస్తూ రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నట్లు తెలిఏపారు. రాయలసీమ బిడ్డనని చెప్పుకునే జగన్ హంద్రీనివా, గాలేరు కాలువ పనులను ఇంత వరకు పూర్తి చేయలేక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వివరించారు. ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తానని, అందుకు సంబంధించి ప్రతి సంవత్సరం ఉద్యోగాల క్యాలెండర్ను విడుదల చేస్తానని రాష్ట్రంలోని నిరుద్యోగులను నమ్మించి నాలుగు సంవత్సరాలు అయినా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఉన్న పరిశ్రమలను పక్క రాష్ట్రాలకు తరిమికొడుతూ రాష్ట్రంలో మరింత నిరుద్యోగిత పెంచుతూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వంపై ప్రశ్నించిన వారిపై పోలీసుల ద్వారా కేసులు పెట్టడం, గూండాల ద్వారా దాడులు చేయడం, భూ కబ్జాలు, ఇసుక దందాలు పెట్రేగిపోతున్నాయన్నారు. ప్రజల ధనాన్ని దోచుకుంటూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో కురబలకోట, అంగళ్లు ప్రాంతంలో పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములు వందల ఎకరాలు, వేల కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారన్నారు. తంబళ్లపల్లె మల్లయ్యకొండ దేవాలయంలో ఉన్న మూల విగ్రహాన్ని ఏం చేశారు. అది ఎక్కడుందని ప్రశ్నించారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో శాసన సభ్యులు గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాల్సింది పోయి నియోజకవర్గంలో ఉన్న సంపదను దోచుకుంటున్నట్లు తెలిపారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో జరుగుతున్న అన్యాయాలపై తిరుగుబాటు చేసిన తంబళ్లపల్లె మండల వైకాపా జడ్పీటీసీ భర్త కొండ్రెడ్డిని జిల్లా బహిష్కరణకు గురి చేశారన్నారు. అన్ని హంగులున్న మదనపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటించాల్సి ఉండగా పెద్దిరెడ్డి కుటుంబం స్వలాభం కోసం మారుమూలున ఉన్న రాయచోటిని జిల్లా కేంద్రంలోకి మళ్లించారన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లా కేంద్రంగా చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే హంద్రీనివా పనులు పూర్తి చేస్తామని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని మదనపల్లి టమోటా మార్కెట్టును దత్తత తీసుకొని మార్కెట్ అభివృద్ధి కృషి చేస్తామన్నారు. అరాచక పాలన సాగిస్తున్న వైకాపా గద్దె దించాలని ప్రజలను కోరారు. అనంతరం ములకల చెరువు నుంచి అనంతపురం జిల్లా అయిన చీకటి మానుపల్లి మీదుగా యువగళం పాదయాత్ర కొనసాగించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జి శంకర్ యాదవ్, టీడీపీ నాయకులు గంటా నరహరి, కొల్లు రవీంద్ర, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు గుత్తికొండ త్యాగరాజు, రాష్ట్ర తెలుగు మహిళా నాయకురాలు పర్వీన్ తాజ్, జడ్పీటీసీ కువైట్ శంకర్, మండల అధ్యక్షులు సిద్దప్ప, ఉపాధ్యక్షులు వెంకట స్వామి, కేవీ రమణ, మౌలా, భజంత్రీ రామానుజులు కేశవులు, చిన్న కృష్ణ, కట్ట హరి, నరసింహారెడ్డి, సుబ్బి నాయుడు, విజయ్‌కుమార్, రెడ్డప్ప, శ్రీనివాసులు, సోము, గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి నారా చంద్రబాబు వరుస లేఖలు



**మంగళగిరి, మార్చి 17, ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పరిణామాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు వరుసగా రెండు లేఖలు రాశారు. ఎన్నికల కౌంటింగ్‌లో అక్రమాలపై ఎస్ఈసీకి చంద్రబాబు మొదటి లేఖ రాశారు. అలాగే అనంతపురం కౌంటింగ్ సెంటర్‌కు ఇతర ప్రాంతాల వ్యక్తుల తరలింపు, కౌంటింగ్‌లో ప్రతి రౌండులో ఏజెంట్ సంతకం తీసుకునే అంశాలను రెండో లేఖలో పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో అధికార వైసీపీ అక్రమాలు, ఉల్లంఘనలకు పాల్పడుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి రాసిన లేఖలో చంద్రబాబు ఆరోపించారు. వైసీపీ మూకలు అక్రమ పద్ధతుల ద్వారా పట్టబధ్రుల ఎమ్మెల్సీ కౌంటింగ్ ప్రక్రియను ప్రభావితం చేసే ప్రయత న్నం చేస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు.

**--కౌంటింగ్ సెంటర్‌లోనికి గూండాలు ప్రవేశించడమా?**

అనంతపురంలో పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్‌ల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలకు ప్రయత్నించారని పేర్కొన్నారు. గురువారం రాత్రి 10.30గంటల ప్రాంతంలో వైసీపీ గూండాలు ఎలాంటి పాసులు లేకుండా అక్రమంగా కౌంటింగ్ సెంటర్‌లోనికి వెళ్ళి అలజడి సృష్టించారని లేఖలో చంద్రబాబు ఆరోపించారు. టిడిపి కౌంటింగ్ ఏజెంట్లపై దాడిచేసి కౌంటింగ్ స్టేషన్‌లో గందరగోళం సృష్టించారంటూ చంద్రబాబు ఆందోళన వ్యక్తంచేశారు. ఎలాంటి పాసులు లేకుండా అక్రమంగా కౌంటింగ్ సెంటర్‌లోనికి ప్రవేశించిన రౌడీలను పోలీసులు అరెస్టు చేయకపోవడం దారుణమని లేఖలో తెలిపారు. వైసీపీ గూండాలకు రక్షణగా నిలిచిన పోలీసులు, టిడిపికి చెందిన కౌంటింగ్ ఏజెంట్ ధనుంజయరెడ్డిని మాత్రం అరెస్టు చేశారంటూ లేఖలో చంద్రబాబు ఆక్షేపించారు. ఓటమి ఖాయమనే వైసీపీ గూండాలతో దాడులు...ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి నుంచి బయటపడడానికి, వైసీపీ నేతలు కౌంటింగ్ స్టేషన్‌పై గూండాలను పంపించి దాడికి పాల్పడ్డారని తెలుస్తుందని చంద్రబాబు ఆరోపించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌లో ఓటమి ఖాయమని తేలిపోవడంతో..ఆ భయం కారణంగానే అక్రమాలకు వైసీపీ నేతలు సిద్ధమయ్యారనే విషయం స్పష్టమవుతుందన్నారు. ఎన్నికల్లో గెలుపొందేందుకు వైసీపీ గూండాలకు ఇలాంటి అక్రమాలు అలవాటుగా మారాయని దుయ్యబట్టారు. ఒత్తిడులకు లొంగుతున్న ఎన్నికల సిబ్బంది, అధికార వైసీపీ ఒత్తిడి కారణంగా ఎన్నికల సిబ్బంది చట్టప్రకారం విధులు నిర్వర్తించలేకపోతున్నారని చంద్రబాబు అనుమానం వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో మూడు పట్టభద్రుల నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాల్లో తక్షణమే భద్రతను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల పరిశీలకులు కౌంటింగ్ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనేలా చూడాలని కోరారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చరిత్ర సృష్టించిన చంద్రశేఖర్‌రెడ్డి

### - పిడిఎఫ్ అభ్యర్థిపై 1043 ఓట్ల తేడాతో విజయం సాధించిన వైనం
### - ఉపాధ్యాయులు సమస్య పరిష్కారానికి కృషిచేస్తా - ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వెల్లడి



**నెల్లూరు, మార్చి17 ప్రభాతవార్త:** తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా పార్టీ బలపరిచిన అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయం సాదించి చరిత్రను తిరగరాశాడు. జిల్లా ఏర్పడిన నాడినుండి ఆనవాయితీగా వస్తున్న పిడిఎఫ్ అభ్యర్థుల విజయ పరంపరకు అడ్డుకట్ట వేసి 1043 ఓట్ల ఆధిక్యంతో ఆయన విజయం సొంతం చేసుకున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం చిత్తూరులోని ఆర్‌విఎస్ లా కళాశాల ప్రాంగణంలో ఉదయం 8 గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ ప్రక్రియ శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలవరకు సాగింది. అనంతరం విజేతలను ఉన్నతాధికారులు అధికారికంగా ప్రకటించి డిక్లరేషన్‌ను అందజేశారు. కాగా ఓట్ల లెక్కింపులో మొత్తం నాలుగు రౌండ్లు జరుగగా పిడిఎఫ్ అభ ్యర్థి బాబురెడ్డి అధికార వైకాపా అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి గట్టి పోటీని ఇచ్చారు. నాలుగురౌండ్లు పూర్తి అయ్యే సరికి 1726 ఓట్లను సాధించి తమ ప్రత్యర్థి బాబురెడ్డిపై 431ఓట్ల మెజారిటీని సాధించారు. ఏ అభ్యర్థికి 50శాతం కంటే ఎకు్కవ ఓట్లు రాకపోవటంతో రెండ ప్రాధాన్యత ఓట్లను లెక్కించాల్సిన పరిస్థితి నెలకొంది. మొత్తం 24291 ఓట్లకుగాను చంద్రశేఖర్‌రెడ్డి 11714ఓట్లు సాధించగా బాబురెడ్డి 10671 ఓట్లు సాదించి గట్టి పోటీ ఇచ్చారు. కాగా 1043 ఓట్ల ఆదిక్యంతో వైకాపా అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయకేతనం ఎగురవేశారు. శుక్రవారం డిక్లకేషర్ అందుకునక్న అనంతరం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు.



మీడియాతో మాట్లాడుతున్న బిజెపి నాయకురాలు డికె అరుణ తదితరులు

### టిఎస్‌పిఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై

# సిబిఐతో విచారణ జరిపించాలి

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్ (మలక్‌పేట), మార్చి 17, ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై సిబిఐ విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ పేర్కొన్నారు. చంచల్‌గూడ జైల్‌లో రిమాండ్‌లో ఉన్న బిజెవైఎం నాయకులను ఆమె పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆటలాడుకుంటున్నదని ఆరోపించారు. సిఎం కెసిఆర్, వారి కుటుంబ సభ్యులు చేస్తున్న ననలకు ప్రపంచంలోనే ఎవరూ సాటి రారని ఎద్దేవా చేసారు. పేపర్ లీకేజీ వ్యవహారంపై బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేస్తే నిరసనను తట్టుకోలేని రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ నియంతృత్వ పోకడలతో జైలులో పెట్టించిందని ఆరోపించారు. ప్రశ్నా పత్రాల లీకేజీలో రాష్ట్ర ప్రభుత్వ హస్తం ఉందని, దీనికి సిఎం కెసిఆర్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. నోటిఫికేషన్లు, నిరుద్యోగులకు కంటి తుడుపు చర్యగా మారుతున్నాయే తప్ప రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి చిత్త శుద్ధి లేదని విమర్శించారు. గ్రూప్ 1లో పలు అవకతవకలు జరిగియానలి, పోలీసు ఉద్యోగాలలో కూడా ఏమి జరిగింది అనేది అనుమానం కలిగిస్తుందన్నారు. ఇటువంటి సంఘటనలతో రాష్ట్ర ప్రభుత్వాన్ని అనుమానించే పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతిని ఎండగట్టడానికి నిరుద్యోగ యువత నడుం బిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, జంగం స్వేతమధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### ప్రగతిభవన్ ముట్టడికి ఎఐఎస్‌ఎఫ్ ప్రయత్నం

### అడ్డుకొని అరెస్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** టీఎస్‌పీఎస్‌సీ పరీక్షా ప్రతాల లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అఃల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్‌ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్‌ను వెంటనే భర్తరఫ్ చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సంఘం నాయకులు ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించారు. ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించిన ఏఐఎస్‌ఎఫ్ నేతలను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచేత విచారణ జరిపించాలని.. బాధ్యులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించిన ఏఐఎస్‌ఎఫ్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

# గురుకుల విద్యార్థి మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** సూర్యపేట జిల్లా చివ్వెల మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబాపూలే బిసిగురుకుల పాఠశాలలో స్నానపు గదులు లేక నీళ్ల సంపు వద్ద స్నానం చేస్తున్న ఐదవ తరగతి విద్యార్థులైన పవన్, యశ్వంత్, సుశాంత్‌లపై ప్రక్కనే ఉన్న ప్రహారిగోడ కూలడంతో పవన్ అనేవిద్యార్థి అక్కడి క్కడే మృతి చెందగా ,యశ్వంత్ ,సుశాంత్‌లు తీవ్రంగా గాయపడటంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. ఈవిషయం తెలుసుకున్న బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఇతర బిసి సంఘాల ప్రతినిధులతో కలిసి శుక్రవారం నిమ్స్‌కు చేరుకుని చికిత్సపొందుతున్న వారిని పరామర్శించారు. అనంతరం నిమ్స్ ఆసుపత్రి ఇంచార్జ్ డైరెక్టర్ బీరప్పను కలసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆతర్వాత ఆసుపత్రి వద్ద విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ పేద విద్యార్థుల ప్రాణాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి లెక్కలేదని చాలీచాలని ఇరుకు గదుల, పాతభవనాలు, శిథిలా వ్యవస్థలో ఉండే భవనాలను ప్రభుత్వం అద్దెకు తీసుకుని బిసిగురుకులాలను నడిపిస్తుందన్నారు. దీంతో ఈగురుకులాలలో కనీస మౌళిక వసతులైన స్నానపు గదులు, మరుగుదొడ్లు, డైనింగ్ రూమ్స్, సరిపడాలేక రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు.

# రాష్ట్రంలో భారీగా రోడ్ల విస్తరణ

### 24,245 కి.మీ.రోడ్ల రహదార్ల విస్తరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 17:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో రోడ్ల విస్తరణ భారీగా చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత 24,245 కిలోమీటర్ల నిడివిగల రహదార్లకు విస్తరించారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జూన్ 2014లో అధికారం చేపట్టిన వెంటనే జరిపిన ఒక సమీక్ష సమావేశంలో ఈ విభాగాన్ని పటిష్టపరిచేందుకు ఒక బ్లూప్రింట్‌ను సిద్ధం చేసి రోడ్ల అభివృద్ధికి ప్రణాళికను రూపొందించారు. మండల్ హెడ్ క్వార్టర్స్ నుంచి జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు డబుల్ లేన్ కనెక్టివిటీని విస్తరించారు. కొన్ని ప్రధాన జిల్లా రహదారులు,రాష్ట్ర రహదారుల రెండు లేన్లకు విస్తరించడం ద్వారా సామర్థ్యం పెరిగింది. వంతెనల నిర్మాణం,రింగ్ రోడ్లు,ప్రధాన పట్టణాలపై బైపాస్ లైన్లు విస్తరించారు. 2014 జూన్ మాసం నాటికి తెలంగాణ రాష్ట్రం రోడ్ నెట్‌వర్క్ స్థితి జాతీయ సగటు కంటే తక్కువగా ఉంది. మొత్తం రహదారి 24,245 కిలోమీటర్ల పొడవులో 28శాతం మాత్రమే అనగా 6761 కిలోమీటర్ల నిడివి ఉండేది. రోడ్ల నాణ్యత ప్రమాణాలకనుగుణంగా లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంచి రహదారులు ఆర్థిక పురోగతికి కీలకం అనే వాస్తవాన్ని పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారులతో పాటు రాష్ట్ర రహదారులలో మెరుగైన రహదారి కనెక్టివిటీపై దృష్టి సారించింది. 2014లో 2.25 కిలోమీటర్లు/100 చదరపు కి.మీ. ఉన్న జాతీయ రహదారి సాంద్రత ఇప్పుడు 2023లో 4.45కి.మీ./100 చదరపు కి.మీ.కి పెరిగింది. గత ఎనిమిదన్నర సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో రోడ్ నెట్‌వర్క్ స్థితి 02-06-2014 నాటికి 6093 కిలోమీటర్లుగా ఉన్న డబుల్ లేన్ ఇప్పుడు 12,060 కిలోమీటర్లకు పెరిగింది. అదేవిధంగా నాలుగు లేన్ అంతకంటే ఎక్కువ 2014లో 669 కిలోమీటర్లు మాత్రమే ఉండగా ఇప్పుడు 1154 కిలోమీటర్లకు పెరిగింది. రోడ్లు,రహదారుల విభాగంలో 'బ్రిడ్జ్ కమ్ చెక్ డ్యామ్' నిర్మాణ పనులలో భాగంగా కొత్త ప్రణాళికతో సాధ్యమైన చోట,అవసరమైన చోట నీటిని నిల్వ చేయడం కోసం,భూగర్భ జలాలు పెంచడం కోసం చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టారు. చెక్‌డ్యామ్ నిర్మాణంతో పోల్చినప్పుడు బ్రిడ్జ్ కమ్ చెక్ డ్యామ్ నిర్మాణ వ్యయం 45.50శాతంకి తగ్గించబడింది. 184 బ్రిడ్జ్ కమ్ చెక్ డ్యామ్ నిర్మాణాలలో 141 పూర్తయ్యాయి.
రాష్ట్రంలో రహదారి నెట్‌వర్క్‌ను పెంచడంలో ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించాయి. గత ఎనిమిదిన్నర సంవత్సరాలలో 8179 కిలోమీటర్ల నిడివిగల రెండు లేన్ రోడ్లు నిర్మించారు. 321 కిలోమీటర్ల 4 లేన్ రోడ్లు, 483 వంతెనలు పూర్తి చేశారు. ఈ విభాగాన్ని పటిష్టం చేసేందుకు ఇటీవలనే పునర్వ్యవస్థీకరించి 410 కొత్తగా ఇంజనీర్లు పోస్టులు మంజూరు చేశారు. దీనితో రోడ్లు భవనాల విభాగంలో ఇంజనీర్లు,సిబ్బంది సంఖ్య 3371కు పెరిగింది.

# గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో హోరా హోరీ

### - వైఎస్సార్సీ, టిడిపి మధ్య నువ్వా.. నేనా - 8 రౌండ్లకు

### ఆధిక్యతలో వైఎస్సార్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి

**అనంతపురం, మార్చి 17 ప్రభాతవార్త బ్యూరో** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు ఫలితాలు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి మధ్య నువ్వా.. నేనా అన్న రీతిలో ఓట్లు వస్తున్నాయి. మొదటి నుంచి ప్రతి రౌండ్‌లోనూ వైసీపీ అభ్యర్థి ఆధిక్యత కనబరుస్తూ వస్తున్నారు. అదే సమయంలో టిడిపి అభ్యర్థి కూడా నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడినట్లు వెనకనే వస్తున్నారు. ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యే సమయానికి వీరిద్దరిలో ఎవరైనా గెలిచే అవకాశం ఉంది. రెండో ప్రాధాన్యత ఓట్లు వస్తే టిడిపి అభ్యర్థి పరిస్థితి మెరుగయ్యే అవకాశం ఉందని టిడిపి వర్గాలు చెబుతున్నారు. శుక్రవారం రాత్రి 8:00 సమయానికి వచ్చిన తొలివిడత ఓట్ల లెక్కింపులో భాగంగా 8వ రౌండ్ పూర్తి అయ్యే సమయానికి వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డికి 74,678 ఓట్లు రాగా, టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి 73,229 ఓట్లు వచ్చాయి. పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుకు 15,254 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి నగరూరు రాఘవేంద్రకు 5,933 ఓట్లు వచ్చాయి. ఇండిపెండెంట్ అభ్యర్థి కమ్మూరు నాగరాజుకు 1282 ఓట్లు వచ్చాయి. బి.పవన్‌కుమార్‌కు 597 ఓట్లు, కురుబ మల్లికార్జునకు 196, బోరంపల్లి ఆంజినేయులు 135 ఓట్లు, ఆవుల అయ్యా స్వామికి 144 ఓట్లు, మునీర్‌కు 201, అమృత్‌కుమార్‌కు 347, హరివెంకటరమణకు 599, గోపాల మద్దిలేటికి 202, జయకాంత్‌కు 226, టిపి.రామన్నకు 171, మైసూరా రెడ్డికి 173, షేక్ గైబువల్లికి 544, వెన్నపూస రామకృష్ణరెడ్డికి 391, వెన్నపూస భరత్‌రెడ్డికి 130 ఓట్లు వచ్చాయి. ఈ విధంగా పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులకు 300 లోపే ఓట్లు పోలయ్యాయి. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి స్థానానికి జరుగుతున్న ఓట్ల లెక్కింపు చాలా ఆలస్యమవుతోంది. 49 మంది అభ్యర్థులు బరిలో ఉండటంతో ఎక్కువసైజులో ఉన్న బ్యాలెట్ పేపర్‌ను ఓట్లు ఎంచడం ఎన్నికల అధికారులకు కత్తిమీద సాములా ఉంది. గురువారం ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. శుక్రవారం రాత్రి 8 గంటల వరకు తొలివిడత ఓట్ల లెక్కింపులో 8 రౌండ్లు పూర్తి అయ్యాయి. ఒక్కో రౌండు ఓట్ల లెక్కింపు దాదాపు 3 గంటలు పడుతోంది. శనివారం తెల్లవారు జాము 4 గంటల సమయానికి తొలి విడత ఓట్ల లెక్కింపులో 11 రౌండ్లు పూర్తి అవుతాయి. అప్పటికి తొలి విడత ఓట్ల లెక్కింపు ప్రకారం ఎవరు గెలిచే అవకాశం లేనందున ఎలిమినేషన్ పద్ధతిలో రెండో విడత ఓట్ల లెక్కింపు జరుగుతుంది. శనివారం మధ్యాహ్నం సమయానికి పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫలితం అధికారికంగా వచ్చే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా పిడిఎఫ్ అభ్యర్థులకు తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే.

# ప్రకృతి వైపరీత్యాలు బాధాకరం

### పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం: మంత్రి నిరంజన్‌రెడ్డి

**మర్పల్లి మార్చి 17, ప్రభాతవార్త :** ప్రకృతి వైపరీత్యాలు బాధాకంరం ఈ సమయంలో రైతులు ధైర్యంగా ఉండాలని రైతులకు భరోసా ధైర్యాన్ని రల్పించడానికి ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడిలు అన్నారు శుక్రవారం నాడు వికారాబాద్ జిల్లా మర్పల్లి మంలంలో గురువారం కురిసిన బారీ వడగళ్ల వర్షానికి నష్టపోయిన పంటలను రాష్ట్ర రైతు బీమ ఆద్యక్షులు పల్ల రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వివిద శాఖల ఆధికారులు నాయకులతో కలసి మర్పల్లి కొత్లాపూర్ సిరిపూరం గ్రామాల్లో పంటనష్టపోయిన రైతుల



నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి తదితరులు

పంట పొలాలను పరిశీలించారు పంట వివరాలను పెట్టుబడి రైతులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులు అధైర్యపడరాదని తాము వెన్నంటి వుంటామన్నారు పంట నష్టాన్ని అధికారులు అంచన వేసి కలెక్టర్‌కు పంపుతారని ఏమేరకు నష్టం జరిగిందో అంచనాలు వేసి రైతులను ఆదుకుంటమన్నారు మర్పల్లి మొమిన్‌పేట్ మండలాల్లో 13 గ్రామాల్లో ఈవిపత్తు జరిగిందన్నారు 2వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు తెలిసిందన్నారు. రైతుల సక్షేమం కోసం రైతు బీమ రైతు బందు వంటి పథకాలను అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రికి దక్కుతుందని అన్నారు రాష్ట్రంలో 72లక్షల 50 ఎకరాల్లో యాసంగి పంటలు సాగుచేస్తున్నారని మరో12లక్షల ఎకరాల్లో కురగాయలు పండ్ల సాగు జరుగుతుదన్నారు అకాల వర్షాల బారిన పడకుండా మార్చి నెలాకరు లోపు యాసంగి పంటలు చేతికి అందే విదంగారైతులు సాగుచేసుకోవాలనీ తెలిపారు. సమగ్ర వ్యవసాయ విధానాన్ని అమలు చేయాలనీ రైతుకు వ్యక్తి గత భీమా,ఉపాధిరంగాన్ని వ్యవసాయ రంగానికి అనుసందానం చేయాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్ని సార్లు కోరినా స్పందించడం లేదనీ ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమీషనర్ రఘు నందన్‌రావు, ఉద్యానవన సంచా లకులు హనుమంత రావు,కలెక్టర్ నారాయణరెడ్డి, డిఆర్‌డిఓ విజయ కుమారి, వ్యవపాయశాఖ అధికారి గోపాల్,ఎడి వినోద్‌కుమార్, తహశీల్దార్ జడ్పీటీసి మధుకర్, ఎంపిపి లతరమేశ్, వైస్‌ఎంపిపి మోహన్‌రెడ్డి, రైతుబందు అధ్యక్షులు నాయబ్‌గౌడ్ నాయకులు శ్రీనివాస్, మధుకర్, గఫార్ సోయల్, అశోక్ తదతరులు పాల్గొన్నారు.

# పరీక్ష పత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### సిఎం కెసిఆర్‌కు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్సీ పరీక్ష పత్రాల లీకేజీ వ్యవహారంపై అంశంపై సిఎం కెసిఆర్‌కు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారంనాడు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. నీళ్లు, నిదులు, నియామకాలు నినాదంతో తెలంగాణ యువతను ఆకర్షించి మీరు అధికారంలోకి వచ్చారని, గడిచిన తొమ్మిది సంవత్సరాలలో ఉద్యోగాల భర్తీ విషయంలో పదేపదే మోసం చేస్తూనే ఉన్నారన్నారు. రాష్ట్రంలో 1.92లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, యేడాది క్రితమే బిస్వాల్ కమిటీ నివేదిక స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ఆ ఖాళీలను భర్తీ చేయాలన్న ఆలోచన చేయలేదన్నారు. సునిల్ నాయక్, భాషాలాంటి వందలాది మంది యువత నిరాశ నిస్పృహలకు లోనై ఆత్మహత్యలు చేసుకున్న సందర్భంలోకూడా మీ ప్రభుత్వంలో చలనం లేదన్నారు. మీ వైఖరిని నిరిసిస్తూ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ జంగ్ సైరన్‌ల పేరుతో పోరాటాలు చేస్తే వాటిని కూడా పోలీసులను అడ్డుపెట్టి అణచి వేసే ప్రయత్నం చేశారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు రూ.3106 భృతి ఇస్తానని, హామీ ఇచ్చి ఓట్లు వేయించుకుని మోసం చేశారు. తాజాగా మరో తొమ్మిదినెలల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లు, షెడ్యూల్ ప్రకటించారు. కనీసం ఈ కొన్ని ఉద్యోగాలనైనా సక్రమంగా పారదర్శకంగా భర్తీ చేస్తారని ఆశించాం. కానీ మీ అసమర్థతత కారణంగా పేపర్ లీకులు,పరీక్షలు రద్దు చేసే దుస్థితి ఏర్పడింది అన్నారు. తప్పు చేసింది మీరైతే శిక్ష మాత్రం నిరుద్యోగు యువతకు ఎందుకు వేయాలి, పేపర్ల లీకేజీ స్కాం వెనుక ప్రభుత్వంలోని పెద్ద తలకాయల పాత్ర ఉందనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు మీరు పరీక్షలు రద్దుచేసి చేతులు దులుపు కుంటామంటే కుదరదు. ఈ పరిస్థితికి కారణమైన వారిపై చర్యలు తీసుకోకుండా కంటి తుడుపు వ్యవహారం చేస్తామంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఉండన్నారు. కేసులో నిందితులుగా ఉన్న వారికి మీ పార్టీతో పాటు బిజెపితో రాజకీయ సంబంధాలు ఉన్నట్లు విచారణ అధికారులు చెబుతున్నారు. పరీక్షలు రద్దు చేసి కీలకమైన ఈ అంశాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారనే భావన కలుగుతుంది. తక్షణం టిఎస్పీపిఎస్సీ బోర్డుపై చర్యలు తీసుకోవాలన్నారు. ఐటి శాఖ బాధ్యత వహిస్తున్న మంత్రి కెటిఆర్‌ను భర్తరఫ్ చేయండి. టిఎస్పీపిఎస్సీ అన్ని వ్యవహారాలపైన సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. 30లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటామంటే చూస్తూ ఊరుకోమన్నారు. మీ స్పందనను భట్టి కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందన్నారు.

# సిఎం కెసిఆర్ సంకల్పం నెరవేరాలని కాంక్షిస్తూ కోలేటి ప్రత్యేక హోమం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 17:** ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పం నెరవేరాలని కోరుకుంటూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ ఛైర్మన్ కోలేటి దామోదర్ ప్రత్యేక హోమాన్ని నిర్వహించారు. రామగుండం గోదావరిఖనిలోని ఆయన స్వగృహంలో రెండు రోజుల పాటు వేదపండితుల ఆధ్వర్యంలో హోమాన్ని నిర్వహించారు.
దేశానికి సేవలందించాలన్న సంకల్పంతో స్థాపించిన బిఆర్ఎస్ పార్టీ దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందాలని హోమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.
సిఎం కెసిఆర్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు సంపూర్ణ ఆయురారోగ్యాలు చేకూరాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. రాజకీయంగా ఎదురవుతున్న ఇబ్బందులు తొలిగిపోయి మనశ్శాంతి కలగాలని కోరుకున్నట్లు ఆయన వెల్లడించారు.

# సత్యసాయి జిల్లాలో నారా వారసుని యువగళం పాదయాత్ర

**కదిరి, మార్చి 17 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర శుక్రవారం సత్యసాయి జిల్లాలోకి అడుగు పెట్టింది. ఇందులో భాగంగా నారా లోకేష్‌కు అనంతపురం, సత్యసాయి జిల్లాలకు చెందిన టిడిపి అధినాయకులు అపూర్వ స్వాగతం పలికారు. మొలకల చెరువు నుంచి లోకేష్ అన్నమయ్య జిల్లాలో పాదయాత్ర ముగించుకుని సత్యసాయి జిల్లాలోకి అడుగు పెడుతూనే సత్యసాయి, అనంతపురం జిల్లాలకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు అత్తారు చాంద్‌బాషా, కందికుంట వెంకట ప్రసాద్, మాజీ మంత్రులు అమర్‌నాథ్‌రెడ్డి, పరిటాల సునీత, కొల్లు రవీంద్ర, కంబలపల్లి ఇన్‌చార్జ్ శంకర్, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, పరిటాల శ్రీరామ్, రాష్ట్ర మహిళా నాయకురాళ్లు సవితమ్మ, హిందూపురం టిడిపి ఇన్‌ఆచర్జ్ అంబికా లక్ష్మీనారాయణలు పలు నియోజకవర్గాల నుంచి వచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. లోకేష్ పాదయాత్ర చేస్తున్న సమయంలో పూల వర్షంతోపాటు తెలుగు యువత నాయకులు బాణా సంచాలు కాల్చుతూ లోకేష్ వెంట నడుచుకుంటూ వెళ్లారు. ఎక్కడ చూసినా యువగళం పాదయాత్ర పైనే చర్చ జరిగింది. మరీ ముఖ్యంగా యువగళం పాదయాత్ర టీడీపీ శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపినట్లు పలువురు టిడిపి అధినాయకులు పేర్కొంటున్నారు.
టిడిపి నాయకులు, అభిమానుల మధ్య లోకేష్ తనకల్లు మండలం చీకటి మానెంపల్లిలో ఏర్పాటు చేసిన విడిది కేంద్రానికి వెళ్లారు. శనివారం నుంచి యువగళం పాదయాత్ర యదావిధిగా కొనసాగుతుందని ఇన్‌చార్జ్ అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు.



కేంద్ర మంత్రి వీరేంద్రసింగ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపిలు ఆర్.కృష్ణయ్య, మస్తాన్‌రావు తదితరులు

# బిసి విద్యార్థుల పథకాలకు 60 శాతం గ్రాంటు ఇవ్వండి

### కేంద్రసామాజిక న్యాయశాఖ మంత్రి వీరేంద్రసింగ్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు బిసివిద్యార్థుల కోసం అమలు చేసే ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్, హాస్టళ్ల నిర్వహణ, గురుకుల పాఠశాలల నిర్వాహణ వంటి పథకాలకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం గ్రాంటు ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, బీధ మస్తాన్‌రావు కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి వీరేంద్రసింగ్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో మార్యదపూర్వకంగా కలిసి పలుఅంశాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం బిసిల విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ ,సామాజిక అభివృద్ధికి ఎలాంటి పథకాలు అమలు చేయడం లేదని పైగా రాష్ట్రాలు అమలు చేస్తున్న స్కీములకు గ్రాంటు ఇవ్వడం లేదన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు గ్రాంటు ఇవ్వాలని కోరామన్నారు. అలాగే జాతీయ బిసి కార్పొరేషన్ ద్వారా రెండు రాష్ట్రాలు నిర్వహిస్తున్న బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని కోరరినట్లు తెలిపారు. ఈసందర్భంగా కేంద్రమంత్రి మంత్రి స్పందిస్తూ హాస్టళ్లు, గురుకుల పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం స్థలాలు కేటాయిస్తూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపితే వెంటనే గ్రాంట్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈప్రతినిధి బృందంలో ఏపీ బిసిసంక్షేమసంఘం అధ్యక్షులు వెంగళరావు, రాంచందర్‌రావు తదితరులు ఉన్నారు.

# బిజెపి రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్‌చుగ్‌తో గూడూరు నారాయణరెడ్డి భేటీ

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్‌ను ఆ పార్టీకి చెందిన సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పోచంపల్లి పట్టు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో గూడూరు ఫౌండేషన్ ద్వారా చేసపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, చేనేతలకు అసుయంత్రాలు, రజకులకు ఎలక్ట్రికక్ ఇస్త్రీ పెట్టెలను, నాయి బ్రాహ్మణులకు అత్యాధునిక వృత్తి యంత్రాలను, 800 మంది పేద విద్యాధికులైన నిరుద్యోగ యవకులకు ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఉచిత కోచింగ్, వసతి కల్పించడం ద్వారా దాదాపు 280 మంది ప్రిలిమినరీ, ఈవెంట్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులై మెయిన్స్ పరీక్ష కోసం అర్హత సాధించారని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏఎన్ఎమ్, ఆశా వర్కర్లు, పారిశుధ్య మహిళా కార్మికులను గౌరవిస్తూ పట్టుచీరలతో సత్కరించినట్లు వారికి చెప్పడం జరిగింది.

# దుర్ఘటనలపై ప్రభుత్వం స్పందన నిర్లక్ష్యంతో ఉంది

### ● బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**బేగంపేట, మార్చి 17, ప్రభాతవార్త :** స్వప్నలోక్ అగ్నిప్రమాద ఘటన చాలాబాధాకరం అని దుర్ఘటనలు జరిగిన సమయంలో ప్రభుత్వం స్పందించే తీరు నిర్లక్ష్యంగా ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. గురువారం స్వప్నలోక్ కాంప్లెక్సు ప్రాంతాన్ని స్థానిక కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్, మహంకాళీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్‌తో కల్సి బండి సంజయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంఘటనపై పూర్తిగా విచారణచేసి మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. గతంలో జరిగిన ఘటనలతో ఏమి చర్యలు తీసుకుందో కమిటీలు, సమీక్షల పేరుతో ప్రభుత్వం కాలక్షేపం చేస్తుందే తప్ప చేసిందేమిలేదన్నారు.
అధికార యంత్రాంగం వైఫల్యం స్పష్టంగా ఇలాంటి ఘటనలు బహిర్గతం చేస్తున్నాయన్నారు. దుర్ఘటనలో ఎవరైనా చనిపోతే సంతాపం ప్రకటించడం లేదా నష్టపరిహారం ఇవ్వడం ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇటీవల కాలంలో సికిందరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరిగిన అగ్నిప్రమాదాల్లో 30 మందికిపైగా అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని అన్నారు.
ప్రభుత్వం సరియైన జాగ్రత్తలు పాటించకపోవడం అగ్నిప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం, నిబంధనలు సరిగా పాటించని వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు పాటిస్తున్న మెతక వైఖరి కారణంగా అమాయకులు బలవుతున్నారని ఆయన ఆరోపించారు.ఫైర్ సేఫ్టీ నియమాలు పాటించని వారిపై చర్యలు తీసుకునేలా ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బండి వెంట బిజెపి నేతలు ఉన్నారు.



స్వప్నలోక్ అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన బిజెపి రాష్ట్ర చీఫ్ బండి సంజయ్

# తొలి వన్డేలో భారత్ ఘనవిజయం

## ఐదు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఓటమి



ముంబయి: భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య ప్రారంభం అయిన తొలి వన్డే మ్యాచ్‌లో భారత్ సులువుగా ఆసీస్‌జట్టుపై నెగ్గింది. ఐదు వికెట్ల తేడాతో 61 బంతులు మిగిలి ఉండగానే

### కెఎల్ రాహుల్ 75 పరుగులు, రవీంద్ర జడేజా 45 పరుగులు

టీమిండియా లక్ష్యం ఛేదించింది. మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 45 పరుగులుచేయగా కెఎల్‌రాహుల్ 75 పరుగులుచేసాడు. నాలుగు వికెట్లనష్టానికి 39 పరుగులుచేసిన తరుణంలో కెప్టెన్ హార్దిక్ పాండ్యా క్రీజులో ఉన్న కెఎల్‌రాహుల్‌తో జతకలిసి మ్యాచ్‌ను నిలకడగా ఆడారు. దీనితో 44 పరుగులవద్దనే మార్కస్ స్టొయినిస్ ఇద్దరినీ విడదీసాడు. అటు బౌలింగ్‌పరంగా చెలరేగిన భారత బౌలర్లు బ్యాటింగ్‌లో కూడా అదరగొట్టారు. ఆసీస్‌ను బౌలింగ్‌పరంగా తక్కువ స్కోరుకే పరిమితంచేసారు. షమీ సిరాజ్‌లు కీలక వికెట్లు తీసి ఆసీస్‌ను దెబ్బకొట్టారు. మొదట బ్యాటింగ్ చేసిన ఆసీస్ జట్టు 188 పరుగులకే ఆలౌట్ అయింది. మహ్మద్‌షమీ 17 పరుగులిచ్చి మూడు వికెట్లు తీస్తే 29 పరుగులిచ్చి సిరాజ్ మరో మూడు వికెట్లు తీసాడు. జడేజా రెండు హార్దిక్‌పాండ్య, కుల్దీప్‌యాదవ్ చెరో వికెట్‌తీసారు.

తొలుత బ్యాటింగ్‌కు అనుకూలించిందని భావించినపిచ్ మ్యాచ్ కొనసాగే కొద్దీ బౌలింగ్‌కు అనుకూలంగా మారింది. బౌలింగ్ ప్రారంభించిన భారత్‌కు రెండో ఓవర్‌లోనే వికెట్ పడింది. ఆసీస్ కెప్టెన్ స్టీవ్‌స్మిత్ 22పరుగులతోకలిసి మిచెల్ మార్ష్ 81 పరుగులు చేసి దూకుడుగా ఆడాడు. ఇద్దరూ కలిసి రెండో వికెట్‌కు 72 పరుగులు జోడించారు. స్మిత్ ఔట్ అయినా లబుషేన్15, జోష్ ఇంగ్లిస్ 27 పరుగులతోకలిసి మార్ష్ ఇన్నింగ్స్‌నడిపించాడు. అయితే 128/2 స్కోరుతో ఉన్న ఆసిస్ భారత బౌలర్ల దెబ్బకు 60 పరుగులకే చివరి ఎనిమిది వికెట్లు నష్టపోయింది.

సిరాజ్, షమీ తమరెండో స్పెల్‌లో నిలకడగా వికెట్లుతీసి ఆసీస్‌పై వత్తిడిపెంచారు. ఆసీస్‌జట్టు ఓపెనర్ ట్రావిస్ హెడ్‌ఆరంభంలోనే సిరాజ్ బౌలింగ్‌లో ఐదు పరుగులకే ఔట్ అయ్యాడు. తర్వాత వచ్చిన స్టీవ్‌స్మిత్ 22, మార్కస్ లబుషేన్15కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. మార్ష్‌మాత్రం 81 పరుగులతో దూకుడుగా ఆడాడు. కాగా గాయం కారణంగా ఈ మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్ ఆడలేదు.



## వాంఖడేలో కోహ్లీ 'నాటు' డ్యాన్స్

ముంబయి: ప్రపంచ వ్యాప్తంగా పాపులర్ అయిన డాన్స్ స్టెప్పులను మైదానంలో క్రికెటర్లు వేయడం కొత్తేమీకాదు. టీమిండియా మాజీ కెప్టెన్ స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీసైతం మైదానంలో భాంగ్రా డాన్స్‌చేసాడు. ఇంటర్నేషనల్‌మ్యాచ్ అయినా ఐపిఎల్ మ్యాచ్ అయినా సమయం సందర్భం వస్తే మైదానంలో కాలు కదిపి స్టెప్‌లు వేసేస్తాడు. ముంబయిలోని వాంఖడే స్టేడియంలో ఆసీస్‌తో జరుగుతున్న తొలి వన్డేలో మ్యాచ్‌లోనూ కోహ్లీ కాలు కదిపాడు. ఆస్కార్ అవార్డుగెలిచిన ట్రిపుల్ ఆర్‌సినిమా నాటునాటు పాటలోని ఐకానిక్ మూవ్‌మెంట్‌ను కోహ్లీ మైదానంలో చూపించాడు. ఇక మ్యాచ్ పరంగాచూస్తే మొదటిమ్యాచ్‌లో టాస్‌గెలిచిన టీమిండియా కెప్టెన్ హార్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. రాత్రికి మంచుకురుస్తుందని అందుకే ఫీల్డింగ్ ఎంచుకున్నట్లు పాండ్యా చెప్పాడు. లక్ష్యఛేదన జట్టుకు సవాల్ అని అన్నాడు. భారత బౌలర్లు చెలరేగడంతో ఆసీస్ 188 పరుగులకే ఆలౌట్ అయింది.




## సత్యానాదెళ్ల జట్టుతో జతకట్టిన ఢిల్లీకేపిటల్స్

న్యూఢిల్లీ: ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్‌ను విస్తరించేందుకు భారీ స్థాయిలో లీగ్‌లు జరుగుతున్నాయి. ఐపిఎల్, బిగ్‌బాష్ లీగ్, అబూదాబి టి20 లీగ్, దక్షిణాఫ్రికా లీగ్ ఇలా అనేక లీగ్‌లు వెలుగులోకి వచ్చాయి. ఇక అమెరికాలోనూ క్రికెట్ ఫీవర్ పెరుగుతోంది. కొత్తగా టి20 ఫ్రాంచైజీ లీగ్‌క్రికెట్ సిద్ధం అవుతోంది. మేజర్‌లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ)పేరిట ఈ ఏడాదిజులైలో ప్రారంభించాలని కసరత్తులుజరుగుతున్నాయి. ఈ క్రమంలో ఢిల్లీ కేపిటల్స్ ఫ్రాంచైజీ మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యనాదెళ్లతో జట్టుకడుతున్నట్లుప్రకటించింది. సత్యనాదెళ్లకు భాగస్వామ్యం ఉన్న సియాటెల్ ఫ్రాంచైజీతో ఢిల్లీక్యాపిటల్స్‌కలిసి పనిచేస్తోంది. సియాటెల్ ఆర్కాస్‌పేరుతో ఎమ్మెల్సీలో ఆడుతోంది. ఢిల్లీ కేపిటల్స్ సహయజమాని జిఎంఆర్‌గ్రూప్ త్వరలోనే సియాటెల్ ఆర్కాస్‌తో జట్టుకట్టనుంది. ప్రపంచస్థాయి క్రికెట్‌జట్టును తయారు చేసేందుకు అవసరమైన సహాకారం అందించనుందని ఎమ్మెల్సీ ప్రకటించింది. మేజర్‌లీగ్ క్రికెట్ టోర్నీలో ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్, కోల్‌కత్తానైట్‌రైడర్స్ ఫ్రాంచైజీలకు కూడా భాగస్వామ్యాలున్నాయి. ఢిల్లీకేపిటల్స్‌కు ఐపిఎల్‌లోమంచి అనుభవం ఉందని, ఆరుసార్లు ప్లేఆఫ్స్‌కు వచ్చిందని, 2021 సీజన్‌లో పాయింట్లపట్టికలో అగ్రస్థానంలో నిలిచిందని పసిఫిక్ నార్త్‌వెస్ట్‌ప్రాంతంలోక్రికెట్ విస్తరించేందుకు ఉత్సాహంగా ఉన్నట్లు ఆర్కాస్ ఇన్వెస్టర్‌ప్రకటించారు. స్థానిక కమ్యూనిటీని ప్రతిబింబించేలా ఆర్కాస్‌పేరుపెట్టామని ఇన్వెస్టర్‌గ్రూప్‌వెల్లడించింది. ఈ గ్రూప్‌లో సత్యనాదెళ్లతోపాటు మద్రోనా వెంచర్స్ ఎండి సోమా సోమసెగర్, ఐసెర్టిస్ సిఇఒ సమీర్‌బోడాస్, గ్రేట్ పాయింట్ వెంచర్స్ భాగస్వామి అశోక్‌కృష్ణమూర్తి, మైక్రోసాఫ్ట్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సంజయ్ పారథసారథిలున్నారు. ఆర్కాస్‌తో జట్టుకట్టడంపై ఢిల్లీ కేపిటల్స్ సహయజమాని గ్రంధి కిరణ్‌కుమార్ ఆనందం వ్యక్తంచేసారు. సీయాటెల్ ఆర్కాస్‌తోకలిసి పనిచేయడంవల్ల మెరుగైన ఫలితాలు సాధిస్తామన్న నమ్మకం ఉన్నదన్నారు.

## ఈ ఐపిఎల్‌నుంచే ఇంపాక్ట్‌ప్లేయర్!

### వైడ్, నోబాల్స్‌కు సైతం రివ్యూ ఓకే

### మారుతున్న ఐపిఎల్ నిబంధనలు




న్యూఢిల్లీ: క్రికెట్‌ఫ్యాన్స్‌ను అలరించేందుకు త్వరలోప్రారంభం కానున్న ఐపిఎల్ 2023కొత్తరూల్స్‌తో వస్తోంది. పదిజట్లు నువ్వానేనా అని తలపడుతున్న ఈ లీగ్‌లో సీజన్‌సీజన్‌కు కొత్త నిబంధనలు అమలవుతున్నాయి. ఈసారికూడా కొత్తరూల్స్‌తో బిసిసిఐ ఐపిఎల్‌ను అమలుకు తెస్తోంది. కరోనాకారణంగా గతమూడుసీజన్ల బయోబబుల్‌వేదికగా పరిమితమైన వేదికల్లోనే జరిగాయి. దుబాయ్ వేదికగా ఐపిఎల్ 2020, 21 సీజన్లు జరిగితే 2022 మాత్రం ముంబయిలోని నాలుగు వేదికలుగా నిర్వహించారు. ప్లే ఆఫ్స్ కోల్‌కత్తా, ఫైనల్ మ్యాచ్‌అహ్మదాబాద్ వేదికగాజరిగింది. కానీ ఈసారి పాతపద్ధతిలో హోమ్ అండ్ అవే ఫార్మాట్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. ప్రతిజట్టు సొంతమైదానంలో ఏడు మ్యాచ్‌లు, అవే వేదికల్లో మరో ఏడు మ్యాచ్‌లు ఆడతాయి. ప్రతిజట్టుకు మూడు రివ్యూలు కేటాయించారు. వైడ్, నోబాల్‌కు కూడా రివ్యూతీసుకోవచ్చు. ఇప్పటికే ఈ రూల్ మహిళా ప్రీమియర్‌లీగ్‌లో అమలవుతోంది. గతంలో వైడ్,నోబాల్స్‌కు అంపైర్ల నిర్ణయాలే మ్యాచ్‌ఫలితాలను శాసించేవి. తీవ్ర విమర్శలు కూడా వచ్చాయి. అందువల్లనే వీటికిసైతం ఇపుడు రివ్యూకు ఛాన్స్‌ఇచ్చారు. ఇకఈసారి ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌ను ప్రవేశపెడుతున్నారు.

ఈ రూల్‌ప్రకారం తుదిజట్టులో లేని ఓ ఆటగాడిని మ్యాచ్‌ప్రారంభం అయ్యాక బరిలోకి దించుకోవచ్చు. ఆతడు బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌కూడా చేయవచ్చు. మ్యాచ్ పరిస్థితులను బట్టి ఈనిర్ణయం తీసుకోవచ్చు. అయితే మ్యాచ్‌కు ముందే ఈ ప్లేయర్‌పేరును అంపైర్లకు వెల్లడించాలి. అంతేకాకుండా ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లోనే ఉపయోగించాలి. ఇంపాక్ట్‌ప్లేయర్ వస్తే జట్టునుంచి బయటకు వెళ్లిన ప్లేయర్ మళ్లీ ఆడటానికి వీలుండదు. ఈ రూల్‌తో ఆట రసవత్తరంగా మారుతోంది. ఇక టీమిండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్‌కింగ్స్ సారథి మహేంద్రసింగ్ ధోనికి ఇదే చివరిసీజన్‌కానుంది. సొంత అభిమానులమధ్య వీడ్కోలు పలుకుతానని గతసీజన్‌లోనే ధోనీ వెల్లడించాడు చెన్నైలో చేపాక్ వేదికగా జరిగే చివరి మ్యాచ్‌తో ధోనీ ఆటకు వీడ్కోలు చెప్పనున్నాడని అంచనా. ఈసీజన్ మ్యాచ్‌లన్నీ ఉచితంగా వీక్షించవచ్చు. రిలయన్స్ సంస్థ వయోకామ్ జియో సినిమా యాప్‌ద్వారా జియో యూజర్లకు ఉచితప్రసారాలు ఇస్తోంది. ఇప్పటికే మహిళా ఐపిఎల్‌మ్యాచ్‌లను సరికొత్త టెక్నాలజీతో ఇస్తోంది ఇక ఐపిఎల్‌కు మరిన్ని సేవలు అందిస్తోంది.



## వన్డేలకు పనికిరాని ఎస్కై, ఇషాన్‌కిషన్

### వైఫల్యంపై నెటిజన్ల మండిపాటు

ముంబయి: వన్డే ఫార్మాట్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్‌యాదవ్ ఇంకా తడబడుతున్నాడు. టి20 నెంబర్‌వన్ బ్యాటర్ అయిన సూర్య వన్డేల్లో మాత్రం రాణించలేకపోతున్నాడు. ఆసీస్‌తో జరిగిన తొలివన్డేలోనూ సూర్య దారుణంగా విఫలం అయ్యాడు. తొలి బంతికే గోల్డెన్‌డక్‌గా వెనుదిరిగాడు. వెన్నుగాయంతో శ్రేయస్ అయ్యర్‌దూరం అయిన నేపథ్యంలో తుదిజట్టులో చోటుదక్కించుకున్న సూర్య ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోలేకపోయాడు. మిచెల్‌స్టార్క్ బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు. మరో ప్లేయర్ ఇషాన్‌కిషన్‌కూడా గోల్డెన్‌ఛాన్స్ మిస్‌చేసాడు. బావమరిది పెళ్లికోసం రెగ్యులర్‌కెప్టెన్ రోహిత్‌శర్మ మ్యాచ్‌కు దూరం కాగా ఆతనిస్థానంలో వచ్చిన ఇషాన్ దారుణంగా విఫలం అయ్యాడు. మార్కస్ స్టొయినిస్‌వేసిన రెండో ఓవర్‌లోనే ఎల్బీగా వెనుదిరిగాడు. తర్వాతక్రీజులోకి వచ్చిన కోహ్లీ నాలుగుపరుగులతో నిరాశపరిచాడు. మిచెల్‌స్టార్క్ బౌలింగ్‌లో విరాట్‌కోహ్లీ ఎల్బీగా వెనుదిరిగితే ఆ మరుసటి బంతికే యాదవ్‌కూడా ఔట్ అయ్యాడు. 16 పరుగులకే భారత్‌మూడు వికెట్లునష్టపోయింది. క్రీజులోకి వచ్చిన రాహుల్‌తో శుభ్‌మన్‌గిల్ ఇన్నింగ్స్ చక్కబెట్టేప్రయత్నంచేసాడు. ఇక సూర్య, ఇషాన్‌కిషన్‌లపై అభిమానులు ఆగ్రహంతో ఉన్నారు. కిషన్ ఇక బెంచ్‌కే పరిమితం కావాలని,సూర్యకుమార్ వన్డేలకు పనికిరాడని ఘాటుగా విమర్శలు వెల్లువెత్తించారు.

## ముంబయి వన్డేకు సూపర్‌స్టార్ రజనీకాంత్

ముంబయి: ఆస్ట్రేలియా భారత్‌లమధ్య జరుగుతున్న తొలి వన్డేకు సూపర్‌స్టార్ రజనీకాంత్ హాజరయ్యాడు. ఎంసిఎ అధ్యక్షుడు అమోల్ కాలేతో కలిసి రజనీకాంత్ ఈమ్యాచ్‌చూస్తూ కనిపించాడు. ఇద్దరూ కలిసి ఉన్న ఫోటోను ఎంసిఎ షేర్‌చేసింది. తలైవా ఇన్‌ది హౌస్ అని ట్యాగ్‌చేసింది. సూపర్‌స్టార్ రజనీకాంత్‌తో ముంబయి క్రికెట్ అసోసియేసన్ అధ్యక్షుడు అమోల్‌కాలే మాట్లాడుతూ వాంఖడే స్టేడియంలో భారత్ ఆసీస్ తొలి వన్డే చూస్తున్నారు అని క్యాప్షన్‌కూడా జోడించింది. ఈ ఫోటోచూసిన ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు.

## ఎయిరిండియాలో మళ్లీ విఆర్ఎస్

ముంబై, మార్చి 17: టాటాల నేతృత్వంలోని ఎయిరిండియా మరోసారి స్వచ్ఛంద విరమణ పథకాన్ని (విఆర్ఎస్) ప్రకటించింది. టాటాల చేతికి వచ్చిన తర్వాత ఇది వరకే విఆర్ఎస్‌ను ప్రకటించిన ఆ సంస్థ తాజాగా నాన్-ఫ్లయింగ్ స్టాఫ్‌కు ఈ పథకాన్ని ఎంచుకునే అవకాశం కల్పించింది. ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకుని 40 యేళ్లు దాటిన పర్మినెంట్ జనరల్ కేడర్‌కు చెందిన ఉద్యోగులతో పాటు క్లరికల్, నైపుణ్యం లేని కేటగిరీలకు చెందిన ఉద్యోగులకూ ఈ పథకాన్ని వర్తించేస్తున్నట్లు ఎయిరిండియా తన ఇంటర్నల్ మెమోలో తెలియచేసింది. మార్చి 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. వీరికి ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని ఒకేసారి చెల్లిస్తారు. మార్చి 31లోపు విఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకునే వారికి ఎక్స్‌గ్రేషియా మొత్తంపై రూ.లక్ష అదనంగా చెల్లిస్తామని తెలిపింది. తాజాగా స్వచ్ఛంద విరమణ పథకానికి దాదాపు 2,100 ఉద్యోగులు అర్హులుగా



ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. గతేడాది ప్రభుత్వం నుంచి ఎయిరిండియాను కొనుగోలు చేసిన టాటా గ్రూప్, ఆ సంస్థను లాభాల్లోకి తీసుకొచ్చేందుకు చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా పాతతరానికి చెందిన ఉద్యోగులకు విఆర్ఎస్ ఇచ్చి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గతేడాది జూన్‌లో తొలి విడత విఆర్ఎస్ పథకాన్ని ప్రకటించింది. ఫ్లయింగ్, నాన్ ఫ్లయింగ్ సిబ్బందికి ఈ పథకాన్ని వర్తింపచేసింది. మొత్తం 4,200 మంది ఈ పథకానికి అర్హులు కాగా, అందులో 1500 మంది విఆర్ఎస్‌ను ఎంచుకున్నా రు. ఇతరులకు విఆర్ఎస్ వర్తించచేయాలన్న ఉద్యోగుల కోరిక మేరకు రెండో విడత ఈ పథకాన్ని ప్రకటిస్తున్నట్లు ఎయిరిండియా చీఫ్ హెచ్‌ఆర్ సురేశ్ దత్ త్రిపాఠి తెలిపారు. మరోవైపు భారీ సంఖ్యలో ఇటీవల విమానాలకు ఆర్డర్ పెట్టిన ఎయిరిండియా ఈ యేడాది దాదాపు 5వేల మందిని నియమించుకోనున్నట్లు ఇటీవలే ప్రకటించింది.

## ఐసిఐసిఐ సిఇఒ వార్షిక వేతనం రూ.7.98 కోట్లు

ముంబై, మార్చి 17: ఐసిఐసిఐ బ్యాంకు ఎండి, సిఇఒ సందీప్ భక్షి దేశంలో అత్యధికంగా వేతనాలు పొందే బ్యాంకర్లలో ఒకరు. ఐసిఐసిఐ బ్యాంకును సంక్షోభాల నుంచి బయటకు తీసిన ఘనత ఆయనది. ఆయనకు ముందున్న చందా కొచ్చర్ ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఆరోపణలతో రాజీనామా చేయడం విదితమే. 2018లో బ్యాంకు పగ్గాలు చేపట్టిన సందీప్ భక్షి, ఐదేళ్లలోనే మళ్లీ వృద్ధి పథంలోకి తీసుకొచ్చారు. 2022 ఆర్థిక సంవత్సరంలో సందీప్ భక్షి వార్షిక వేతనం రూ.7.98 కోట్లు. అంటే నెలకు దాదాపు రూ.65 లక్షలు. అయితే సందీప్‌లోని మరో కోణం అందరినీ ఆకట్టుకుంది. కరోనా మహమ్మారి కారణంగా ఆర్థిక సంక్షోభం తలెత్తిన సమయంలో ఆయన 2021 వార్షిక జీతాన్ని ఆయన వదులుకున్నారు. ఆర్భాటాలకు దూరంగా ఉండే ఆయన చాలా లోప్రొఫైల్ మెయింటైన్ చేస్తారు. సందీప్ భక్షి బాధ్యతలు స్వీకరించినప్పుడు బిఎస్ఇలో ఐసిఐసిఐ బ్యాంకు షేరు విలువ రూ.313.35. అది ఇప్పుడగు రూ.825 వద్ద ఉంది. దీంతో ఇన్వెస్టర్లు బ్యాంకు మేనేజ్‌మెంట్‌పై విశ్వాసం చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన హయాంలో ఐసిఐసిఐ బ్యాంకు మార్కెట్ కేపిటలైజేషన్ సుమారు రూ.5.74 లక్షల కోట్లకు పెరిగింది. కంపెనీ పబ్లిక్‌గా ట్రేడ్ చేసిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ విలువను మార్కెట్ క్యాప్‌గా వర్ణిస్తారు. సందీప్‌కు దాదాపు నాలుగు దశాబ్దాల కార్పొరేట్ అనుభవం ఉంది. చండీగఢ్ పంజాబ్ ఇంజినీరింగ్ కాలేజీలో మెకానికల్ ఇంజినీరింగ్ చదివిన ఆయన జంషెడ్‌పూర్‌లోని ప్రతిష్టాత్మక జేవియర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. 1986లో ఐసిఐసిఐలో చేరిన సందీప్ భక్షి 2018లో ఆ బ్యాంకుకు ఎండి, సిఇఒగా నియమితులయ్యారు. అంతకుముందు ఆయన బ్యాంకు హోల్‌టైమ్ డైరెక్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా ఉన్నారు. ఎనిమిదేళ్లపాటు ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒగా పని చేశారు.




## సెన్సెక్స్, నిఫ్టీలకు లాభాలు

ముంబై, మార్చి 17: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ లాభాల్లో ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం పూర్తిగా నష్టాల్లోకి మళ్లాయి. తర్వాత కొనుగోళ్ల మద్దతుతో తిరిగి పుంజుకొని భారీ లాభాలతో ముగిసాయా. బ్యాంకింగ్ రంగంలో వస్తున్న సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కోవడానికి అమెరికాలో బడా బ్యాంకులు చేస్తున్న యోచనలు అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూలతలు నింపాయి. మరోవైపు గత కొన్ని రోజుల భారీ నష్టాల నేపథ్యంలో కీలక కౌంటర్లలో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 355.06 పాయింట్లు లాభపడి 58,989.90 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 114.45 పాయింట్లు పెరిగి 17,100.05 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్, అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, టాటా స్టీల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్ టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, మారుతి సుజుకీ, ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఈస్ట్‌కోస్ట్ రైల్వే నుంచి జిఆర్ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ రూ.587.59 కోట్లు విలువ చేసే ప్రాజెక్టును సొంతం చేసుకుంది. అయినప్పటికీ, కంపెనీ షేరు శుక్రవారం 0.25శాతం క్షీణించి రూ.1,027 వద్ద నిలిచింది.



# వాణిజ్యం

## ఇంకా ఏదో చేయాలనే రాజీనామా: టిసిఎస్ మాజీ సిఇఒ

ముంబై, మార్చి 17: ఇంకా ఏదో చేయాలనే ఆలోచనలు తన మదిలో గత కొంత కాలంగా మెదులుతున్నాయని తాజాగా రాజీనామా చేసిన టిసిఎస్ సిఇఒ రాజేశ్ గోపీనాథన్ తెలిపారు. ఇదే విషయాన్ని టాటా సన్స్ చైర్మన్, తన మెంటార్ ఎన్.చంద్రశేఖరన్‌తో చర్చించినట్లు వెల్లడించారు. అయితే కంపెనీని ఇంకా కొంత కాలం నడపడాన్నే ఇప్పటి వరకు ప్రాధాన్యంగా పెట్టుకున్నానని తెలిపారు. ఎప్పటికప్పుడు లక్ష్యాలను నిర్దేశించుకోవడం, వాటిని చేరుకోవడం కంటే సవాళ్లతో కూడుకున్న పని మరొకటి ఉండదని గోపీనాథన్ అన్నారు. గత పదేళ్లుగా తాను అదే పనిచేస్తున్నానని తెలిపారు. అది తనకు ఆనందాన్నిచ్చిందన్నారు. చేసే పనిపై ఎప్పుడైతే తన మనసు పూర్తిగా కేంద్రీకృతం కాలేదో, అప్పుడే ఆ బాధ్యతల నుంచి వైదొలగాలని నిశ్చయించుకున్నానని గోపీనాథన్ తెలిపారు. ఆ నిర్ణయమే తాను రాజీనామా చేయడానికి దారితీసిందన్నారు. తాను ఇప్పటి వరకు అలంకరించిన పదవి చాలా బాధ్యతతో కూడుకున్నదని పేర్కొన్నారు. అత్యంత నమ్మకంతో తాను ఆ బాధ్యల్ని నిర్వర్తించానన్నారు. ఇక్కడ కూర్చొని భవిష్యత్తు ప్రణాళికల్ని రచించడం సరికాదని తాను భావించానన్నారు. గత 22 యేళ్లుగా ఆలోచన లేకుండా టిసిఎస్ కోసం పని చేశానని తెలిపారు. తనలో కంపెనీ ఓ భాగమైపోయిందంటూ టిసిఎస్‌తో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. తర్వాత ఏం చేయాలో తాను ఇంకా నిర్ణయించుకోలేదని గోపీనాథన్ తెలిపారు. అయితే కొత్తగా ఎన్నికైన సిఇఒ కృతివాసన్‌కు బాధ్యతల్ని సాఫీగా బదలీ చేయడమే తన తక్షణ కర్తవ్యమని తెలిపారు. కావాల్సినప్పుడు తాను కంపెనీకి కచ్చితంగా అందుబాటులో ఉంటానన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలో అస్థిర పరిస్థితులు నెలకొన్న సమయంలో వైదొలగుతుండడంపై స్పందిస్తూ, గత పదేళ్లలో తనకు ఇదే అత్యంత స్థిరమైన కాలంగా కనిపిస్తోందన్నారు.




## ఎస్‌విబిలో భారత్ స్టార్టప్‌ల బిలియన్ డాలర్ల డిపాజిట్లు!

ముంబై, మార్చి 17: ఇటీవల దివాలా తీసిన అమెరికన్ బ్యాంకు సిలికాన్ వ్యాలీ బ్యాంకులో భారత అంకుర సంస్థలకు ఒక బిలియన్ డాలర్ల వరకు డిపాజిట్లు ఉన్నాయని కేంద్ర ఐటి శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖరన్ తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక బ్యాంకులు ఆయా సంస్థలకు రుణాలిచ్చేందుకు ముందుకు రావాలని సూచించినట్లు పేర్కొన్నారు. ట్విట్టర్ స్పేసెస్‌లో చాట్ చేస్తూ ఆయన ఈ విషయాలు వెల్లడించారు. ఆయా అంకుర సంస్థల్నీ భారత బ్యాంకింగ్ వ్యవస్థకు ఎలా మారతాయన్నదే ఇప్పుడు అందరి ముందున్న ప్రశ్న అని రాజీవ్ అన్నారు. అనేక సవాళ్ల మధ్య అమెరికా బ్యాంకింగ్ వ్యవస్థ అస్థిర పరిస్థితుల్లో కొనసాగుతోందన్నారు. ఈ తరుణంలో మార్పు చాలా కీలకమన్నారు. ఎస్‌విబిలో ఉన్న డిపాజిట్ల ఆధారంగా భారత బ్యాంకులు ఆయా స్టార్టప్‌లకు రుణాలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే విషయాన్ని తాను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఎస్‌విబి మూసివేత తర్వాత రాజీవ్ ఇప్పటి వరకు స్టార్టప్ రంగంలోని దాదాపు 460 మందని కలిశారు. వారి నుంచి సేకరించిన సూచనలను సీతారామన్‌కు తెలియచేశారు. డిపాజిటర్లు పెద్ద ఎత్తున నిధులను ఉపసంహరించుకోవడంతో ఎస్‌విబి దివాలా తీసిన విషయం విదితమే. ఇది ప్రధానంగా టెక్నాలజీ, అంకుర సంస్థలకు రుణాలిచ్చేంది. దీంతో ఈ బ్యాంకుపై ఆధారపడిన స్టార్టప్‌ల మనుగడం ప్రశ్నార్థకంగా మారింది.




## ఐడిబిఐ ప్రైవేటీకరణ బిడ్ల పరిశీలన: దీపమ్ కార్యదర్శి

న్యూఢిల్లీ, మార్చి 17: ప్రభుత్వ రంగానికి చెందిన ఐడిబిఐ బ్యాంకు ప్రైవేటీ కరణకు సంబంధించిన ప్రక్రియ సరైన ట్రాక్‌లో ఉందని ప్రభుత్వం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం ఆసక్తి వ్యక్తీకరణ (ఇఒఐ) తర్వాత దశలో ఉందని, అనంతరం జరగాల్సిన ప్రక్రియ కొనసాగుతోందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) కార్యదర్శ తుహిన్ కాంత పాండె అన్నారు. ఇటీవల ఐడిబిఐ బ్యాంకు ప్రైవేటీకరణను వాయిదా వేసే అవకాశం ఉందని వస్తున్న కథనాలపై స్పందించిన దీపమ్ అలాంటిదేమీ లేదని స్పష్టత ఇచ్చింది. ఐడిబిఐలో ప్రభుత్వానికి, ఎల్ఐసిలకు సంయు క్తంగా 94.71 శాతం వాటా ఉంది. అందులో 60.72 శాతం వాటాను విక్రయించడం కోసం అక్టోబర్‌లో ఆసక్తి వ్యక్తీకరణలను ఆహ్వానించింది. ఈ యేడాది జనవరిలో దేశీయ, విదేశీ సంస్థలు ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లలను దీపమ్ స్వీకరించింది. ఆ ప్రాథమిక బిడ్ల ప్రక్రియ జనవరి 7వ తేదీతో ముగిసింది. ప్రస్తుతానికి ప్రభుత్వం, ఆర్‌బిఐ బిడ్లను పరిశీలిస్తున్నాయి. దీని తర్వాత బిడ్డర్‌లు రెండవ దశ బిడ్డింగ్ ప్రక్రియకు వెళ్లేందుకు ప్రభుత్వం, ఆర్‌బిఐ నుంచి క్లియరెన్స్ రావాల్సి ఉంది. ఇఒఐలు సమర్పించిన పెట్టుబడిదారులు అవసరమైన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించారు. అనంతరం సెప్టెంబరు కల్లా ఆర్థిక బిడ్లు అందే అవకాశం ఉందని తుహిన్ కాంత పాండె తెలిపారు. వచ్చే 2023-24 ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో లావాదేవీ పూర్తవుతుందని పేర్కొన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14